# సమగ్ర శిక్షా అభియాన్

## వృత్యంతర శిక్షణా కార్యక్రమము 2018-19

## సెకండరీ ఉపాధ్యాయ శిక్షణా మార్గదర్శి

# సాంఘికశాస్త్రం

**రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణా మండలి,**

**హైదరాబాద్, తెలంగాణ.**

SCERT TELANGANA

SCERT TELANGANA

# ముందుమాట

నూతన పాఠ్య పుస్తకాలు రూపొందించికొని అమలు చేయడం. ఆరు సంవత్సరాలు అయ్యింది. పాఠ్యపుస్తకాలలో కాలానుగుణంగా వచ్చే మార్పులను, ఉపాధ్యాయుల అభిప్రాయాలను కూడా పరిగణలోనికి తీసుకొని ఎప్పటికప్పుడు మార్పులు చేసుకోవడం జరుగుతోంది.

జాతీయ స్థాయిలో జాతీయ విద్యా పరిశోధనా శిక్షణా మండలి (NCERT) వారు 1–8 తరగతులకు తరగతి వారీగా అభ్యసన ఫలితాలు (learning outcomes) నిర్దేశించడం జరిగింది. జాతీయ విద్యా పరిశోధన శిక్షణా సంస్థ (NCERT) అదేశాల మేరకు మన రాష్ట్రంలో కూడా మన పాఠ్య ప్రణాళిక (syllabus)కు అనుగుణంగా మనం కూడా సాంఘికశాస్త్రంలో 6 నుండి 10 తరగతులకు అభ్యసన ఫలితాలు (learning outcomes) రూపొందించుకోవడం జరిగింది. పాఠశాల విద్యలో పారదర్శకత, జవాబుదారీతనం కొరకు 6 నుండి 8 తరగతుల వరకు పోస్టర్స్, బ్రోచర్స్ రూపొందించి అన్ని పాఠశాలలకు పంపిణీ చేయడం జరిగింది. పోస్టర్స్‌ను తరగతి గదిలో ప్రదర్శించడం జరిగింది. బ్రోచర్స్ తల్లిదండ్రులకు పంపిణీ చేయడం జరిగింది.

పాఠశాలల్లో పిల్లల ప్రతిభను అంచనా చేయడానికి జాతీయ విద్యా పరిశోధనా శిక్షణా మండలి (NCERT) జాతీయ సాధనా సర్వే (NAS), ఇతర స్వచ్ఛంద సంస్థలు, రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణా సంస్థ (SCERT) పరీక్షలు నిర్వహిస్తూ ఉంటారు. వారు నిర్వహించే పరీక్షలు అభ్యసన ఫలితాల ఆధారంగా తయారు చేస్తున్నారు. దీనిలో ఈ పరీక్షలలో పిల్లలు అనుకున్న స్థాయిలో ప్రతిభ కనబరచడంలేదు. దీని గురించి మన అందరం ఆలోచించాల్సిన అవసరం ఉంది.

అందుకే రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణా సంస్థ (SCERT) అభ్యసన ఫలితాలపై ఉపాధ్యాయులకు మరింత అవగాహన కలిగించడానికి వృత్యంతర శిక్షణా ఏర్పాటు చేయడమైంది. ఈ శిక్షణలో అభ్యసన ఫలితాల ఆధారంగా exemplar (సోదహరణలు)/ తయారు చేయడం జరిగింది. ఈ exemplar తరగతిగదిలో బోధనాభ్యసన ప్రక్రియ బాగా నిర్వహించడానికి దోహదపడుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇంకా మీరు మీ అనుభవాన్ని ఉపయోగించి మంచి ఫలితాలను రాబట్టవచ్చు. అలాగే చరిత్ర, భూగోళశాస్త్రం, అర్థశాస్త్రంలోని కొన్ని కీలక భావనలపై విషయనిపుణులచే విస్తృత ఉపన్యాసం ఇప్పించడం వల్ల విషయపరంగా సందేహాలను నివృత్తి చేసుకోవచ్చు. కాబట్టి ఈ శిక్షణ ద్వారా సాంఘికశాస్త్ర ఉపాధ్యాయులు పిల్లల్లో ఆశించే అభ్యసన ఫలితాలు మరింత మెరుగుపడతాయని ఆశిస్తూ ....

**– సంచాలకులు**

SCERT TELANGANA

# రూపకల్పనలో పాల్గొన్నవారు

1. గడ్డమీది రథంగ పాణి రెడ్డి, S.A
   జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, జానంపేట, మూసాపేట (మం), మహబూబ్‌నగర్ (జిల్లా)

2. డా॥ రాచర్ల గణపతి, S.A.
   జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఊరగొండ, వరంగల్ రూరల్ జిల్లా.

3. ఉండేటి అనంద్‌కుమార్, S.A
   ఎస్.వి.ఆర్. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బి.గంగారం, సత్తుపల్లి (మం), ఖమ్మం జిల్లా.

4. జి. వెంకటేశ్వర్లు, S.A, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చంపాపేట, రంగారెడ్డి జిల్లా.

5. పి. సునిత ఖన్నా, S.A, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, నారాయణ్‌ఖేడ్, సంగారెడ్డి జిల్లా.

6. టి. ప్రభాకర్‌రెడ్డి, S.A, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, షాబాద్, రంగారెడ్డి జిల్లా.

7. డా॥ జింగిటి యల్లయ్య, PGT, తెలంగాణ మోడల్‌స్కూల్, వల్లాల, నల్గొండ జిల్లా.

8. వి. శీతల్, TGT, తెలంగాణా మోడల్‌స్కూల్, పాలమాకుల, రంగారెడ్డి జిల్లా.

9. వేల్పూర్ శ్రీనివాసులు, S.A, జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల, బాల్కొండ, నిజామాబాద్ జిల్లా.

10. బి. అశోక్ రెడ్డి, SCERT, హైద్రాబాదు

11. వి. లతా మాధవి, SCERT, హైద్రాబాదు

12. జి. ఉష, SCERT, హైద్రాబాదు

13. మల్యాల పాపయ్య, Lecturer, SCERT, హైద్రాబాదు

**సమన్వయం**

శ్రీమతి పి. రేవతి రెడ్డి
ఉపన్యాసకులు, SCERT, హైద్రాబాదు

శ్రీమతి ఎం. దీపిక
ఉపన్యాసకులు, SCERT, హైద్రాబాదు

**సలహాదారులు**

శ్రీమతి బి. శేషు కుమారి, సంచాలకులు, SCERT, హైద్రాబాదు

**ప్రధాన సలహాదారులు**

శ్రీ టి. విజయ కుమార్, సంచాలకులు, పాఠశాల విద్య, హైద్రాబాదు

SCERT TELANGANA

# విషయ సూచిక



| క్ర.సం. | విషయం | పేజి నెం. |
|---|---|---|
| 1 | సాంఘికశాస్త్రం – అభ్యసన ఫలితాలు | 4 |
| 2 | జాతీయ సాధన పరీక్ష – ఫలితాలు – విశ్లేషణ | 10 |
| 3 | Exemplar (బోధనాభ్యసన ప్రక్రియ వ్యూహాలు) – అభ్యసన ఫలితాలు | 13 |
| | (ఎ) సహజ వనరులను న్యాయబద్ధంగా వినియోగించడం | 13 |
| | (బి) పటాలలో చారిత్రక ప్రదేశాలను గుర్తించడం | 18 |
| | (సి) 1857 తిరుగుబాటు – పర్యవసానాలు | 22 |
| | (డి) గ్రామీణ, పట్టణ స్థానిక ప్రభుత్వ విధి విధానాలను, ప్రత్యేకించి విద్య, వైద్యరంగాల గురించి వివరించడం | 25 |
| | (ఇ) సమాజంలోని సాంఘిక దురాచారాలను గురించి, వాటి కారకాలు, ప్రభావం, నిర్మూలనకు తీసుకోవాల్సిన పరిష్కారాలను విశ్లేషిస్తాడు. | 29 |
| | (ఎఫ్) ఉత్పత్తికి సంబంధించిన ఉత్పత్తి కారకాల గురించి వివరణ. వ్యవసాయ మరియు వ్యవసాయేతర ఉత్పత్తి మధ్య భేదాలు. | 35 |
| | (జి) పునరుజ్జీవన కాలంలో సంస్కృతిలో వచ్చిన మార్పులు | 41 |
| | (హెచ్) వనరుల ఆధారంగా ప్రాచీన, మధ్యయుగ మరియు ఆధునిక యుగాల మధ్య భేదాలు | 46 |
| | (ఐ) Identify the different social evils prevailing in the society, its reasons, effects, prohibition acts and solutions for its removal | 49 |
| 4 | సాంఘికశాస్త్ర తరగతి గదిలో జరగాల్సిన కార్యక్రమాలు | 54 |
| 5 | తప్పనిసరి బోధనాంశంగా తెలుగు అమలు | 55 |
| 6 | బాలలపై లైంగిక వేధింపులు – ప్రశ్నోత్తరాల ద్వారా అవగాహనాకల్పన | 59 |



SCERT TELANGANA

# 1 సాంఘికశాస్త్రం - అభ్యసన ఫలితాలు

బడి ఈడు పిల్లలందరూ బడికి వెళ్ళాలి వారంతా బడిలో కొనసాగాలి. ఉచిత నిర్బంధ విద్యా హక్కు చట్టం 2009 ప్రకారం బడిలోని పిల్లలందరూ నాణ్యమైన విద్యను పొందే హక్కును కలిగి ఉన్నారు. ఆర్.టి.ఇ.2009 చట్టం సెక్షన్ 29, 30 లలో నాణ్యమైన విద్య గురించి, తరగతి గది వాతావరణం గురించి, బోధనాభ్యసన ప్రక్రియల గురించి, మూల్యాంకనం గురించి స్పష్టంగా పేర్కొన్నారు. వీటిని దృష్టిలో పెట్టుకొనే రాష్ట్రంలో 2011 నుండి విద్యా సంస్కరణలు అమలు జరుగుతున్నవి. చదువు అంటే జ్ఞాపకం చేయడం, బట్టీపట్టడం, సమాచారం పొందడం మాత్రమే కాదని గుర్తించాము. సమాచారం, జ్ఞానం ఒకటి కావని అర్థం చేసుకొన్నాం. జ్ఞానం అనేది పిల్లల మదిలో జరిగే ప్రక్రియ అనగా ఆలోచనలు, తమ అనుభవాలలో నుండి ఉత్పత్తి అయ్యే భావన, అవగాహన, విశ్లేషణ, అన్వయించడం... మొదలగునవి ఎన్.సి.ఎఫ్ 2005 కూడా పేర్కొన్నది దీన్ని బట్టి చదువంటే ఆలోచింపచేయడం, విచక్షణను పెంపొందించడం, సమస్యా పరిష్కారం, దైనందిన జీవితానికి అన్వయించడం... మొదలగునవిగా భావించి విద్యాసంస్కరణలకు శ్రీకారం చుట్టారు.

ఇందుకు అనుగుణంగా రాష్ట్రంలో నాణ్యత ప్రమాణాలను నిర్ధారించుకొని ఆయా సబ్జెక్టు స్వభావాల కనుగుణంగా, తరగతివారీగా విద్యాప్రమాణాలను సాధించాల్సిన సామర్థ్యాల పేరుతో రూపొందించుకొన్నాం. వీటి ఆధారంగా పాఠ్యపుస్తకాల రూపకల్పనతో పాటు పరీక్షల విధానాలలో కూడా సంస్కరణలు చోటు చేసుకున్నవి నిరంతర సమగ్ర మూల్యాంకనాన్ని రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో అమలు పరుస్తున్నారు. ఈ మధ్య కాలంలో భారత ప్రభుత్వం కూడా తరగతివారీగా, సబ్జెక్టువారీగా అభ్యసన ఫలితాలను (learning outcomes) రూపొందించింది. వీటిని మన విద్యా ప్రమాణాలతో పోల్చి చూడడం జరిగింది. వాటిలోని అంశాలను పరిగణనలోకి తీసుకొని అభ్యసనా (learning outcomes) ఫలితాలను స్థిరీకరించారు. వీటినే మనం సాధించాల్సిన సామర్థ్యాలు లేదా విద్యాప్రమాణాలని కూడా అంటాం. ఇవి పాఠ్యపుస్తకంలో కూడా చేర్చడం జరిగింది.

ఏమి బోధించాలో పాఠ్యపుస్తకంలో ఉంటుంది. ఎలా బోధించాలో ఉపాధ్యాయులు శిక్షణ పొందారు. ఎందుకు బోధించాలన్నది మన లక్ష్యం. వీటిని తెలిపేదే అభ్యసనా ఫలితాలు లేదా సాధించాల్సిన సామర్థ్యాలు. వీటిని మన లక్ష్యాలుగా భావించి ప్రతి పాఠానికి అన్వయించాల్సి ఉంటుంది. విద్యా సంవత్సరాంతానికి వీటిని సాధించడమే మన కర్తవ్యం. ఇందుకు అనుగుణంగా ఉపాధ్యాయులు పాఠ్యప్రణాళికలు, వార్షిక ప్రణాళికలు రాసి బోధనాభ్యసన ప్రక్రియలు నిర్వహించాలి.



SCERT TELANGANA

## అభ్యసన ఫలితాలు - నేపథ్యం

- ఉచిత నిర్బంధ విద్యాహక్కు చట్టం - 2009 (ఆర్.టి.ఇ.-2009) తరగతి వారీగా అభ్యసన ఫలితాలను అభివృద్ధిపరచాలని నిర్దేశించింది.
- జాతీయ విద్యాప్రణాళిక చట్రం-2005 (ఎన్.సి.ఎఫ్.-2005) అభ్యసనం అనేది నిరంతరం కొనసాగాలని పునరుద్ఘాటించారు.
- జాతీయసాధన సర్వే (ఎన్.ఎ.ఎస్.) ఫలితాలు మెజారిటి విద్యార్థులు తరగతి స్థాయిలలో లేరని చూపిస్తున్నాయి.

భారతదేశ విద్యా చరిత్రలో జాతీయ విద్యావిధానం మొట్టమొదటిసారిగా 1986లో పిల్లలు కనీస అభ్యసన స్థాయిలను పొందాలని నిర్దేశించినది. 1992లో ప్రాథమిక స్థాయిలో తరగతి వారిగా సాధించాల్సిన కనీస సామర్థ్యాలను కనీస అభ్యసన స్థాయిలు (Minmum Learning Levels- MLL) పేరిట రూపొందించడం జరిగినది. 2013లో అభ్యసన సూచికలు (LINDICS - Learning Indicators) రూపొందించి, అభ్యసన ఫలితాలను మరియు బోధనాభ్యసన వ్యూహాలను నిర్దేశించడం జరిగింది.

## అభ్యసన ఫలితాలు - ఎందుకు?

పాఠశాల విద్యా వ్యవస్థలో సమాచారాన్ని నేరుగా అందించడం కంటే పిల్లలు తమంతటతాముగా అభ్యసన ప్రక్రియలో పాల్గొని జ్ఞానాన్ని నిర్మించుకునేలా ప్రణాళికను రూపొందించి అమలుచేయడం గుణాత్మక విద్యాసాధనకు దోహదం చేస్తుంది. గుణాత్మక విద్యా సాధనకు పిల్లలు విద్యా సంవత్సరం పూర్తయ్యేనాటికి ఆ సబ్జెక్టులో సాధించాల్సిన సామర్థ్యాలను అభ్యసన ఫలితాలుగా నిర్వచించుకోవడం జరిగింది. విద్యాహక్కు చట్టం సూచించినట్లుగా తరగతి వారీగా సబ్జక్ట్ వారీగా అభ్యసన ఫలితాలను రూపొందించుకోవడం జరిగింది. జాతీయ విద్యాప్రణాళిక చట్రం ప్రకారం విద్యార్థులు బట్టీ విధానానికి స్వస్తి పలికి, పాఠ్య పుస్తక పరిధిని దాటి అభ్యసనం జరిగి నిజజీవితంలో అభ్యసనాంశాలు వినియోగించుకునేలా బోధనాభ్యసన ప్రక్రియలు ఉండాలి. ఆ ప్రక్రియలు అభ్యసన ఫలితాలను సాధించేలా ఉండాలి.

అభ్యసన ఫలితాలకు సంబంధించి బ్రోచర్స్ రూపొందించి తల్లిదండ్రులకు అందజేయడం జరిగింది. పాఠశాలలకు పోస్టర్స్ ముద్రించి ఇవ్వడం జరిగింది. తరగతి గదులలో వీటిని ప్రదర్శించారు. వీటి ద్వారా భాగస్వాములందరికీ అభ్యసన ఫలితాలగూర్చి తెలియజేసే ప్రయత్నం జరిగింది. వీటిని ఎవరెవరికి ఎందుకు అందజేశారో తెలుసుకుందాం.

## అభ్యసన ఫలితాలు - ఎవరి కోసం - ఎందుకు?

మన రాష్ట్రంలో అభ్యసన ఫలితాలుగల పోస్టర్స్ రూపొందించి తరగతి వారిగా ప్రదర్శించడం జరిగింది. విద్యావ్యవస్థలోని భాగస్వాములందరూ పిల్లలు సాధించాల్సిన అభ్యసన ఫలితాలను గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా విధాన నిర్ణేతల (Policy Makers)కు పిల్లల అభివృద్ధిని జాతీయ స్థాయి సామర్థ్యాలతో పోల్చడానికి ఉపయోగపడతాయి.

1) విద్యావ్యవస్థ యొక్క తుది ఫలితం కంటే వ్యవస్థ యొక్క ఔన్నత్యాన్ని తెలుసుకోవడానికి ఉపయోగపడతాయి.

SCERT TELANGANA

2) ఉపాధ్యాయ విద్యకు వివిధ అభ్యసన ఫలితాల సాధనకు ఉపయోగపడే బోధనాభ్యసన వ్యూహాలపై శిక్షణ ఇవ్వడానికి దోహదపడతాయి.

3) అభ్యసన ఫలితాల సాధనకు కావలసిన బోధనాభ్యసన సామాగ్రిని అభివృద్ధి పరచడానికి ఉపయోగపడతాయి.

4) ఉపాధ్యాయులకు :

- విద్యార్థుల యొక్క వ్యక్తిగత అభివృద్ధి అభ్యసన ఫలితాల ఆధారంగా సమీక్షించుటకు.
- తరగతి బోధనలో విద్యార్థులకు సరైన బోధనావ్యూహాలను రూపొందించడానికి.
- పిల్లల్లోగల అభ్యసన లోపాలను సరిదిద్దడానికి, అవసరమైన సవరణాత్మక బోధనలు చేయడానికి.

5) తల్లిదండ్రులకు :

- పిల్లల అభ్యసనానికి ఉపాధ్యాయులను, పాఠశాలలను బాధ్యులుగా చూడడం.
- పిల్లలకు అవసరమైన సహాయసహకారాలను ఇంటి వద్ద అందించడానికి.

6) పిల్లలకు :

- తాము చదువుతున్న తరగతి పూర్తయ్యేనాటికి వారు ఏమి నేర్చుకోవాలో తెలుసుకోవడానికి.
- స్వీయ అభ్యసనానికి వ్యూహాలను రూపొందించుకోవడానికి.

## ప్రాథమికోన్నత స్థాయిలో అభ్యసన ఫలితాలు

ప్రాథమికోన్నత స్థాయిలో సాంఘికశాస్త్ర బోధన ప్రాథమిక లక్ష్యం విద్యార్థులు తమ చుట్టూ ఉన్న. సామాజిక ఆవరణాన్ని వివిధ కోణాల్లోంచి విశ్లేషణాత్మకంగా అవగాహన చేసుకునేలా చేయడమే. వివిధ సమాజాలు, ప్రాంతాలు, సంస్కృతులకు చెందిన ప్రజలు, వారి కార్యకలాపాలలోని వైవిధ్యం గురించి అభ్యాసకులు గమనిస్తారు. అర్థం చేసుకుంటారు. కరుణ, సహానుభూతి, నమ్మకం, శాంతి, సహకారం, సామాజిక న్యాయం, పర్యావరణ పరిరక్షణ వంటి ముఖ్యమైన మానవ విలువలను పెంపొందించడంలో సాంఘికశాస్త్రాల పాత్ర అత్యంత ముఖ్యమైనది.

అభ్యాసకులు తమ గురించి, తమ కుటుంబం గురించి, తమ సాంఘిక ఆవరణం గురించి, ఇది వివిధ భౌగోళిక, చారిత్రక, సాంఘిక, ఆర్థిక, రాజకీయ అంశాలతో జరిపే చర్య-ప్రతిచర్యల గురించి గ్రహించాలి. పరిణామక్రమంలో పరస్పర ఆధారితాలైన ఈ అంశాలన్నీ ఏవిధంగా మారుతూ వచ్చాయో తెలుసుకోవాలి. ఇది వివిధ సామాజిక అంశాల పట్ల అవసరమైన పరిచయం, తగినంత స్పృహను, అవగాహనను పెంపొందించడానికి వారికి ఎంతగానో తోడ్పడుతుంది. అభ్యాసకుల పరిణామ ప్రక్రియాపద్ధతిలోని క్రియాశీలత అవసరం. తద్వారా అతడు/ ఆమె తగినంత అవగాహనను అభివృద్ధి చేసుకుంటాడు. పరస్పరం అంతర్గతంగా అల్లుకుపోయిన శాఖలను స్వతంత్రంగా అర్థం చేసుకోటానికి అవసరమైన నైపుణ్యాలు.



SCERT TELANGANA

## ఆశించిన అభ్యసన ఫలితాలు తరగతి వారీగా

### 6వ తరగతి

- గ్లోబ్ సహాయంతో పగలు, రాత్రి ఏర్పడే విధానాన్ని ప్రదర్శించి వివరిస్తారు.
- పపంచ పటంపై ఖండాలను మరియు మహాసముద్రాలను గుర్తించగలరు.
- గ్లోబ్ మరియు ప్రపంచ పటంలో అక్షాంశాలు, రేఖాంశాలు, ధృవప్రాంతాలు, భూమధ్యరేఖ మొదలగునవి గుర్తించగలరు.
- భారతదేశ అవుట్‌లైన్ పటంలో రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు మరియు సరిహద్దు దేశాలను గుర్తిస్తారు.
- వివిధ రకాలైన పురావస్తు వనరులు (రాత ప్రతులు, శాసనాలు, మిగతా సంబంధ రచనలు, పురావస్తు సంబంధ పదార్థాలు మొదలగునవి) ఉపయోగించి ఆయా కాలాలలో చరిత్ర పునర్నిర్మాణంలో వాటి పాత్రను వివరించగలరు.
- ప్రాచీన కాలంలో జరిగిన అభివృద్ధిని వివరించగలరు.

  ఉదా: వేట, వ్యవసాయం, పట్టణాలు మొదలగునవి.
- సంస్కృతి, ఖగోళశాస్త్రం, వైద్యం, గణితశాస్త్రం, తర్కశాస్త్ర విజ్ఞానంలో భారతీయులు పోషించిన ప్రధానమైన పాత్రను తెలుపుతారు.
- పురాతన కాలంలో గల వివిధ మతాల ప్రాథమిక సిద్ధాంతాలను విలువలను మరియు ఆలోచన సరళిని (విధానాన్ని) విశ్లేషిస్తారు.
- తమ చుట్టూ ఉన్న వివిధ రకాల మానవ వైవిధ్యాలు మరియు వివక్షతలను విశ్లేషిస్తారు.
- వివిధ రూపాలలో సమానత్వం మరియు అసమానత్వం మధ్య తేడాలను గుర్తించి వాటిని సరియైన పద్ధతిలో సరిచేస్తారు.
- స్కేలు, చిహ్నాలు ఆధారంగా ఒక ప్రదేశాన్ని చేరుకుంటారు. వాస్తవ దూరాన్ని దిక్కులను గుర్తిస్తారు.
- గిరిజనుల యొక్క గోండు పంచ్, పట్లా గురించి వివరిస్తారు.
- భారతదేశ పటంలో మహాజన పదాలను, ముఖ్యమైన ఆధునిక పట్టణాలను గుర్తిస్తారు.
- మౌర్య చక్రవర్తి అయిన అశోకుని ఔన్నత్యాన్ని వర్ణిస్తారు. గుప్తరాజుల ప్రత్యేకతలను వివరిస్తారు.
- వివిధ మతాలలోని మౌలిక లక్షణాలను పోల్చుతారు, వివరిస్తారు.

## 7వ తరగతి

- వరదల వంటి ప్రకృతి వైపరీత్యాల సమయంలో తీసుకోవల్సిన నివారణ చర్యల గురించి వివరిస్తారు.
- వైపరీత్యాలు ఏర్పడటానికి గల కారణాలను వివరిస్తారు.
- కాకతీయులు, మొఘలులు, విజయనగర రాజుల సైనిక వ్యూహాలు, పరిపాలన గురించి వివరిస్తారు.
- వివిధ దేవాలయాలు, సమాధులు మరియు మసీదుల నిర్మాణానికి అవలంభించిన వివిధ అభివృద్ధి రీతులు మరియు సాంకేతికతను గురించి వివరిస్తారు.
- వివిధ మత ఉద్యమాల ఆవిర్భావానికి దారితీసిన కారణాలు విశ్లేషిస్తారు.
- తమ స్వంత నియోజక వర్గం యొక్క ప్రదేశమును రాష్ట్ర పటంలో గుర్తిసారు.
- పటాలను వర్గీకరించి, వాటి ఉపయోగాలను వివరిస్తారు.
- ఎత్తైన ప్రాంతంలో పల్లపు ప్రాంతాలలో నివసించే ప్రజల జీవన విధానంలోని వ్యత్యాసాలను పట్టికగా తయారుచేస్తారు.
- జల చక్రాన్ని వివరిస్తారు.
- చేపలు పట్టేవారి జీవన స్థితిగతులపై ప్రతిస్పందిస్తారు.
- ఐరోపాలో ప్రవహించే నదుల వివరాలు సేకరించి పట్టిక రూపొందిస్తారు.
- ఆఫ్రికాలోని ఎడారులను ఆఫ్రికా పటంలో గుర్తించి, వాటి గురించి వివరిస్తారు.
- బాలకార్మిక వ్యవస్థపై కరపత్రాన్ని తయారు చేస్తారు.
- పారిశ్రామికీకరణ వల్ల ఉత్పత్తి రంగంలో వచ్చిన మార్పులను విశ్లేషిస్తారు.
- 1857 తిరుగుబాటుకు గల కారణాలను వివరిస్తారు.
- రాష్ట్ర శాసనసభలో చట్టాల తయారీ విధానాన్ని వివరిస్తారు.
- ఇటుక బట్టీలలో పనిచేసే కార్మికుల స్థితిగతులను వివరిస్తారు.
- దేవాలయాల విధ్వంసంపై ప్రతిస్పందిస్తారు.



SCERT TELANGANA

## 8వ తరగతి

- తెలంగాణ పటంలో బొగ్గు గనులు, ఇతర ఖనిజాలు, అడవుల విస్తరణను గుర్తిస్తారు.
- కులం, బాల్య వివాహాలు, సాంఘిక సంస్కరణలు మరియు మహిళల సమస్యలపై విశ్లేషిస్తారు.
- జాతీయోద్యమం జరిగిన ప్రాంతాలను భారతదేశ పటంలో గుర్తిస్తారు.
- భారతదేశంలో న్యాయ వ్యవస్థ పనితీరును మరియు పోలీసు ఫిర్యాదుకు సంబంధించిన తొలి సమాచార నివేదిక (ఎఫ్.ఐ.ఆర్)ను వివరిస్తారు.
- భారతదేశంలో లోక్‌సభ సభ్యుల ఎన్నిక, మరియు రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతుల ఎన్నికల ప్రక్రియను గురించి వివరిస్తారు. పటాల ఉపయోగాలను వివరిస్తారు. భూగోళం వేడెక్కడానికి గల కారణాలను విశ్లేషిస్తారు.
- సాంకేతిక రంగంలో వచ్చిన మార్పులు వ్యవసాయ రంగంలో ఎలాంటి ప్రభావాన్ని చూపుతుందో విశ్లేషిస్తారు.
- ప్రజల ఆరోగ్యం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యకలాపాల గురించి కరపత్రం తయారుచేస్తారు.
- శాశ్వత శిస్తు నిర్ణయ పద్దతికి, రైత్వారీ పద్ధతికి మధ్యగల తేడాలను వివరిస్తారు.
- భారత జాతీయోద్యమంలోని అతివాద – మితవాద దశలను పోల్చుతారు.
- జలియన్ వాలా బాగ్ మారణకాండ గురించి వివరిస్తారు.
- మహాత్మాగాంధీ జాతీయోద్యమంలోనికి రాకముందు చేపట్టిన ఉద్యమాల గురించి, సహాయ నిరాకరణ, క్విట్ ఇండియా ఉద్యమం గురించి వివరిస్తారు.
- నిజాం కాలం నాటి ఫ్యూడల్ విధానం, రజాకార్ల అకృత్యాల గురించి వివరిస్తారు.
- భారత రాజ్యాంగ ప్రవేశికలోని హామీలను, ఆశయాలను గురించి తెల్పుతారు.
- తమ ప్రాంతంలో గల కళలు, కళారూపాలతో కూడిన పట్టికను తయారుచేస్తారు.
- 'సమాజంపై సినిమా ప్రభావం' అనే అంశంపై వ్యాఖ్యానిస్తారు.
- ప్రపంచ పటంలో క్రికెట్ ఆడే దేశాలను గుర్తిస్తారు.

---

# 2 జాతీయ సాధనా సర్వే (NAS) - ఫలితాలు - విశ్లేషణ

## సాంఘికశాస్త్రం

జాతీయ సాధనా సర్వేను ప్రతి సంవత్సరం జాతీయ విద్యా పరిశోధన శిక్షణ మండలి (NCERT) వారు అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో 3,5,8 తరగతులకు నిర్వహిస్తున్నారు. అలాగే రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థ 10వ తరగతి విద్యార్థులకు ప్రతిభా పాటవ పరీక్ష నిర్వహిస్తున్నారు. ఈ జాతీయ సాధనా సర్వే ఫలితాలు ప్రతి సంవత్సరం విశ్లేషించి, అభ్యసన ఫలితాల వారీగా, పిల్లల ప్రతిభను రాష్ట్రాల వారీగా విడుదల చేయడం జరిగింది. ఈ ఫలితాలలో తెలంగాణ రాష్ట్ర పరిస్థితిని విశ్లేషిద్దామా!

- రాష్ట్రంలోని 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు నిర్వహించిన NAS పరీక్షలో 40% మంది విద్యార్థులు మాత్రమే సరియైన సమాధానాలిచ్చారు.
- జాతీయ స్థాయి సరాసరి కన్న (44%) 4% తక్కువగా ఉండడం గమనార్హం.
- అతి తక్కువ (lowest) ప్రదర్శనలో సాంఘికశాస్త్రానికి సంబంధించిన రెండు "అభ్యసన ఫలితాలు" ఉండడం (మొత్తం 5లో)

  1. అభ్యసనా ఫలితము (SST G10): భారతదేశ పటంలో చారిత్రక ప్రదేశాలను గుర్తించాలి. 22%
  2. అభ్యసనా ఫలితము (SST 823): ప్రాథమిక హక్కులు - పరిరక్షణ 27%

| 8వ తరగతి (సాంఘికశాస్త్రంలో) | |
|---|---|
| 30 శాతం వరకు సాధించిన వారు | 36.9% |
| 30 నుండి 50 శాతం మధ్య సాధించినవారు | 35.3% |
| 50 నుండి 75 శాతం మధ్య సాధించినవారు | 21.0% |
| 75 శాతం పైబడి సాధించినవారు | 6.8% |

పై పట్టిక (table) ప్రకారం సాంఘికశాస్త్రంలో 50% వరకు 72% మంది, 50% పైబడి 28% మంది మాత్రమే సాధించినారు.



SCERT TELANGANA

**By Gender**

| Gender | State Average | National Average |
|---|---|---|
| Boys | 40 | 44 |
| Girls | 40 | 45 |

**By School Location**

| Location | State Average | National Average |
|---|---|---|
| Rural | 40 | 45 |
| Urban | 40 | 42 |

**By School Management**

| Management | State Average | National Average |
|---|---|---|
| Government | 40 | 45 |
| Government Aided | 39 | 42 |

**By Social Group**

| Social Group | State Average | National Average |
|---|---|---|
| S.C. | 39 | 43 |
| S.T. | 38 | 43 |
| B.C | 41 | 46 |
| O.C (Gen) | 40 | 44 |

- 89% మంది విద్యార్థులు మాత్రమే (8వ తరగతి) తరగతి గదిలో ఉపాధ్యాయులు బోధించే విషయాన్ని అర్థం చేసుకుంటున్నారు.
- 35% 8వ తరగతి విద్యార్థులు 35% పాఠశాలకు రావడానికి రవాణా సౌకర్యం గురించి ఇబ్బంది పడుతున్నారు.
- 96% మంది విద్యార్థులు పాఠశాలకు రావడానికి ఇష్టపడుతున్నారు.

SCERT TELANGANA

- 57% మంది విద్యార్థులు ఇంటివద్ద తల్లిదండ్రులు ఉపయోగించే భాషనే పాఠశాలలో ఉపాధ్యాయులు ఉపయోగిస్తున్నారని చెప్పారు.
- 82% మంది క్రీడల సమయంలో ఆడుకుంటున్నారు.

## ఉపాధ్యాయుల ప్రతిస్పందనలు

- 90% మంది ఉపాధ్యాయులు స్పందించిన ప్రకారం వారు ఉన్నతస్థాయి విద్యనభ్యసించేటప్పుడు చదివిన దానినే తాము బోధిస్తున్నామని చెప్పినారు. అయినప్పటికీ పిల్లల సాధనతీరులో మాత్రం మెరుగుదల కనిపించుటలేదు.
- 72% మంది మాత్రమే "విద్యా లక్ష్యాల పట్ల" పూర్తి అవగాహన కలిగి యున్నారు. 28% మందికి అక్ష్యాల పట్ల అవగాహన లేకుండానే విద్యాబోధన చేస్తున్నారు.
- 86% మంది చెప్పిన దాని ప్రకారం సరిపోయినంతగా instructional material supply అయినట్లు చెప్పినారు. కాని ఆశించిన ఫలితాలు రావడం లేదు.
- 24% మాత్రమే overload ఉన్నట్లుగా చెబుతున్నారు. 76% మందికి ఆ ఇబ్బంది లేనప్పటికీ ఫలితాలు ఆశించినంతగా లేవు.
- 62% మంది తమ వృత్తి పట్ల పూర్తి సంతృప్తితో ఉన్నారు. 38% మంది అసంతృప్తితో ఉన్నారు.
- 26% భవన మరమ్మత్తులు జరగడం లేదని చెప్పారు.

  21% త్రాగు నీటి సౌకర్యం కొరత ఉందని చెప్పారు.

  19% toilet facilities కొరత ఉందని తెలిపారు.

  10% విద్యుత్ సౌకర్యలేమి గురించి తెలిపారు.

## తరగతిగదిలో ఉపాధ్యాయులు పిల్లల్ని ఎలా అంచనా వేస్తున్నారు?

| | |
|---|---|
| మౌఖిక పరీక్ష | 79% |
| రాత పరీక్ష | 69% |
| బహుళైచ్ఛిక ప్రశ్నలు | 67% |
| పరిశీలన | 83% |
| ఇంటిపని | 80% |

పై పట్టిక ప్రకారం ఎక్కువ మంది ఉపాధ్యాయులు పిల్లలను oral test (మౌఖిక పరీక్ష) 79%, పరిశీలన (observation) ద్వారా 83%, ఇంటిపని (home work) 80% ద్వారా అంటే ఉపాధ్యాయుడు పిల్లలను assess చేయడంలో ఎక్కువశాతం తనకు తక్కువ పని చూసుకుంటున్నాడు.



SCERT TELANGANA

# 3 Exemplar (బోధనాభ్యసన ప్రక్రియ వ్యూహాలు) - అభ్యసన ఫలితాలు

## (ఎ) సహజ వనరులను న్యాయబద్ధంగా వినియోగించడం

### I. ఉపోద్ఘాతము:

విద్యార్థులు తమ చుట్టూ ఉన్న సమాజాన్ని అధ్యయనం చేసే ప్రక్రియలో భాగంగా వారికి తెలిసిన అంశాలను తరగతి గదిలో చర్చించడం, విశ్లేషించడం జరుగుతుంది. పరిశ్రమలు స్థాపించడానికి ఎలాంటి మౌళిక వనరులు అవసరమౌతాయో అవగాహన చేసుకొని వాటి లభ్యతకు సంబంధించిన సమాచార నైపుణ్యాలను పెంపొందించుకుంటారు. మౌళిక వనరులను అవసరానికి మించి వినియోగించడం/ వృథా చేయడం వల్ల భవిష్యత్ తరాలపై దాని ప్రభావాన్ని అంచనా వేసి పరిష్కార మార్గాలను సూచిస్తారు. ప్రత్యామ్నాయాలకై అన్వేషిస్తారు. సహజ వనరులు లభించే ప్రాంతాలను గుర్తించి, పరిశ్రమలు అక్కడ కేంద్రీకృతం కావడానికి గల కారణాలు తెలుపుతారు. పారిశ్రామిక ప్రాంతాలను పటంలో గుర్తిస్తారు.

### II. ఆశించిన అభ్యసన ఫలితాలు:

1. సహజ వనరుల అవశ్యకతను వివరిస్తారు.
2. సహజ వనరులు అంతరించి పోవడానికి గల కారణాలు అన్వేషిస్తారు.
3. సహజ వనరులు అంతరించిపోవడం వల్ల ఎదురయ్యే పరిణామాలను ఊహిస్తారు.
4. సహజ వనరులను సంరక్షించడానికి సలహాలనిస్తారు.
5. సహజ వనరులకు ప్రత్యామ్నాయాలను సూచిస్తారు.
6. వివిధ సహజ వనరులు లభించే ప్రాంతాలను మరియు పారిశ్రామిక ప్రాంతాలను పటంలో గుర్తిస్తారు.

### III. విద్యార్థుల పూర్వ జ్ఞానం/ అనుభవాలు:

సహజ వనరులలో తయారైన వివిధ రకాల వినియోగ వస్తువులు/ ఉత్పత్తులు మరియు వాటి ఉపయోగాలు తెలిసి ఉంటాయి. వారి ప్రాంతంలో గల వివిధ పరిశ్రమల గురించి తెలిసికొని ఉంటారు. కొన్ని ముడి పదార్థాలను గురించి కూడా వారికి తెలుసు.

### IV. ఉపాధ్యాయుల బోధనా వ్యూహాల ప్రణాళిక:

1. బడి బయటి అనుభవాలను కృత్యం ద్వారా తరగతి గదికి అన్వయించడం.
   (కృత్యం:- విద్యార్థులను జట్లుగా విభజించి వారికి తెలిసిన వస్తువులు/ఉత్పత్తులు తయారుచేయడానికి వాడిన వనరుల పట్టికను/జాబితాను తయారు చేయమనడం).



SCERT TELANGANA

2. చదువుట – ప్రతిస్పందించుట ద్వారా (విద్యార్థులు చదివిన అంశాలను ఉపాధ్యాయుడు మైండ్ మ్యాపింగ్ ద్వారా రాబట్టడం)

3. పటంలో వివిధ వనరులు లభించే ప్రాంతాలు విద్యార్థులచే గుర్తింపజేయడం.

**V. విద్యార్థుల అభ్యసన అనుభవాలు :**

1) విద్యార్థులు నిత్య జీవితంలో ఖనిజాల ఆధారంగా తయారైన వివిధ వస్తువులను వారి ఇండ్లలో, బడిలో ఉపయోగిస్తుంటారు. ఉదా॥ కిటికి – ఇనుము, ఫ్యాన్–ఇనుము ఉక్కు. ఉపాధ్యాయుడు విద్యార్థుల సంఖ్యను బట్టి 4 లేదా 5 జట్లుగా విభజించివారికి తెలిసిన కొన్ని వస్తువులు అవి తయారుచేయుటకు అవసరమైన ముడిపదార్థాలు లేదా జట్టులో చర్చించి ఖనిజాలను పట్టిక రూపంలో తయారు చేపిస్తాడు. విద్యార్థులు వారు వ్రాసిన పట్టికలను తరగతి గదిలో చదువుతారు. ఉపాధ్యాయుడు విద్యార్థులు రాసిన పట్టికలో తప్పులుంటే సవరిస్తూ నల్లబల్లపై రాస్తాడు. ఒకవేళ విద్యార్థులకు చెప్పలేని పరిస్థితిలో ఉపాధ్యాయుడు పట్టికను పూరించడానికి కొన్ని ప్రశ్నలు వేసి విద్యార్థుల నుండి వచ్చిన జవాబులను పట్టికలో పూరిస్తాడు.

| సంఖ్య | వస్తువులు | అవసరయ్యే ఖనిజాలు/ ముడిపదార్థం |
|---|---|---|
| 1. | సైకిల్ | ఇనుము – ఉక్కు |
| 2. | మోటార్ వాహనాలు | డీజిల్, పెట్రోల్ |
| 3. | కరెంట్ వైర్‌లు | రాగి |

ఉదా॥ 1. Cycle తయారు చేయడానికి ఏమి అవసరమవుతాయి? ఖనిజ ఇనుము ఉక్కు.

2. Bus, Auto నడపటానికి ఏమి కావాలి?

3. తీగలో కనబడే తీగలు ఏ లోహంతో తయారయ్యాయి?

పై పట్టికపై చర్చ జరిగిన అనంతరం విద్యార్థులు నిత్య జీవితంలో ఉపయోగించే వస్తువులు ఏయే ఖనిజాలతో తయారు చేశారో తెలుసుకొని నోటు పుస్తకంలో రాసుకుంటారు.

2) ఉపాధ్యాయుడి సూచనల మేరకు విద్యార్థులు 9వ తరగతి సాంఘికశాస్త్ర పాఠ్యపుస్తకంలోని పేజి నెంబర్ 80–83లోని "ఖనిజాధార పరిశ్రమలు" అనే అంశాన్ని చదువుతారు. కీలక పదాలు, భావనలు, గుర్తిస్తారు. అలాగే పాఠ్యాంశానికి సంబంధించిన 80, 81, 92, 93, 94, 95 పటాలను పరిశీలిస్తారు. విద్యార్థులు చదివిన తరువాత ఉపాధ్యాయుడు ప్రశ్నల ద్వారా విద్యార్థులను చదివిన అంశాలపై మాట్లాడించి చర్చ జరుపుతారు ఉదా:

ఎ) భారతదేశ ద్వీపకల్పంలో ఏ ఖనిజాధార పరిశ్రమలు అధికంగా ఉన్నాయి?

బి) పరిశ్రమలు నడవడానికి ఏ ఇంధన వనరులు అవసరమవుతాయి?

సి) ఖనిజాల లభ్యతకు, పరిశ్రమల స్థాపనకు గల సంబంధం ఏమి?



SCERT TELANGANA

ఉపాధ్యాయుడు సందర్భోచితంగా ఇటువంటి ప్రశ్నలు వేస్తూ చర్చను కొనసాగిస్తారు. విద్యార్థులు వారికి వచ్చిన సందేహాలను ప్రశ్నించడం ద్వారా నివృత్తి చేసుకోవడం జరుగుతుంది.

ఉదా॥ 1. మన దేశంలో ఇంధన ఖనిజాలు, లోహ ఖనిజాలు లభించే ప్రాంతాలలోనే ఖనిజాధార పరిశ్రమలు కేంద్రీకృతమైనాయా? ఉపాధ్యాయుడు పేజి నెం. 93,94,95 పేజీలలో ఉన్న సమాచారం ఆధారంగా ఖనిజాలు లభించే ప్రాంతాలలోనే ఖనిజాధార పరిశ్రమలు స్థాపించడం వల్ల ముడి పదార్థాలు, ఇంధన వనరుల సేకరణకు అయ్యే రవాణా ఖర్చును తగ్గించవచ్చని వివరిస్తారు. అభ్యసనలో భాగంగా ఉపాధ్యాయుడు విద్యార్థులను ఐదు జట్లుగా విభజిస్తారు.


1) ఇనుము – ఉక్కు పరిశ్రమ　　2) అల్యూమినియం పరిశ్రమ

3) రసాయన పరిశ్రమ　　4) ఎరువుల పరిశ్రమ

5) సిమెంట్ పరిశ్రమ

ఏ పరిశ్రమలో ఏ ముడి పదార్థాలు అవసరమవుతాయి? ఉత్పత్తిలో భారతదేశం వాటా? ప్రపంచంలో భారతదేశ స్థానం, అవి ఏఏ రాష్ట్రాల్లో స్థాపించడ్డాయి అనే అంశాలపై తరగతిగదిలో మాట్లాడించాలి. విద్యార్థులు ఒక్కో జట్టు ఒక్కో పరిశ్రమ గురించి వారు గమనించిన అంశాలు చెప్తుండగా ఉపాధ్యయుడు నల్లబల్లపై రాయాలి. ఏదైనా కీలక అంశం విద్యార్థులు గుర్తించకపోతే వాటిని జోడిస్తూ ఉపాధ్యాయుడు మైండ్ మ్యాప్ వెయ్యాలి.

ఉదా:




ఈ విధంగా మిగిలిన ఖనిజాధార పరిశ్రమల గురించి మాట్లాడించి ఉపాధ్యాయుడు మైండ్ మ్యాప్ గీయాలి.

3) విద్యార్థులను మూడు జట్లుగా విభజించి మొదటి జట్టుకు వనరులను సంరక్షించడానికి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి, రెండవ జట్టుకు రసాయన ఎరువులు వాడటం వలన కలుగు పరిణామాల గురించి, మూడవ జట్టుకు రసాయనిక ఎరువులకు ప్రత్యామ్నాయాల గురించి రాయమనడం జరుగుతుంది.

ఉపాధ్యాయుడు విద్యార్థులు రాసిన అంశాలలను మొత్తం తరగతిగదిలో (whole class activity) చదివి ఇతర జట్టులో రాసిన అంశాలు, ఇంకా చేర్చవలసిన అంశాలను తాను కూడా జోడించి నల్లబల్లపై రాస్తాడు. విద్యార్థులు నోటు పుస్తకంలో రాసుకుంటారు.

SCERT TELANGANA

**వనరుల సంరక్షణకు తీసుకోవలసిన చర్యలు**

ఉదా:
- వ్యక్తిగత వాహనాలకు బదులుగా ప్రజా రవాణా వ్యవస్థను వాడాలి.
- అడవులను పెంచాలి, ప్లాస్టిక్ నివారణ.
- సౌర విద్యుత్తును వినియోగించాలి.
- లోహాలను రీసైక్లింగ్ చేసి ఉపయోగించాలి.

**రసాయనిక ఎరువులకు ప్రత్యామ్నాయాలు**

- జీలుగు పెంపకం
- పంట మార్పిడి విధానం
- జీవ సంబంధ ఎరువులు

**రసాయనిక ఎరువులు వాడటం వలన పరిణామాలు**

- భూసారం తగ్గడం
- ఆరోగ్య సమస్యలు
- రైతులపై ఆర్థిక భారం

4) ముందుగా విద్యార్థులు 80,81,92, 93, 94 పేజీలలో పాఠంను పరిశీలిస్తారు. విద్యార్థులను రెండు గ్రూపులుగా విభజించడం జరుగుతుంది. తరువాత 1st Roundలో 1st గ్రూపువారు ఖనిజం పేరు చెప్తారు. 2nd గ్రూపు అది లభించే ప్రాంతాన్ని భారతదేశ పటంలో గుర్తిస్తారు.

2nd Roundలో 2nd గ్రూపు పరిశ్రమ పేరు చెప్తారు. 1st గ్రూపు దాన్ని భారతదేశ పటంలో గుర్తిస్తారు. ఉపాధ్యాయుడు ఈ కృత్యాన్ని పర్యవేక్షిస్తూ మార్కులు కేటాయించడం, తప్పులను సరిచేయడం చేస్తారు. ఈ విధంగా భారతదేశ పటంలో ఖనిజాలు లభించే ప్రాంతాలు, ఖనిజాధార పరిశ్రమలు స్థాపించిన ప్రాంతాలను విద్యార్థులు గుర్తించడానికి, చురుకుగా పోటీతత్వంతో పాల్గొనేందుకు ఈ కృత్యం ఉపయోగపడుతుంది.

**VI. కృత్యాల నిర్వహణ – ప్రశ్నలు అడగడం :**

| | పరిశ్రమలు | రాష్ట్రాలు |
|---|---|---|
| 1 | రసాయనిక ఎరువుల పరిశ్రమ | గుజరాత్, తమిళనాడు, ఉత్తర ప్రదేశ్, పంజాబ్ |
| 2 | సిమెంట్ పరిశ్రమ | తమిళనాడు, తెలంగాణ |
| 3. | ఆటోమొబైల్ పరిశ్రమ | ఢిల్లీ, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్ |

1. సిమెంట్ పరిశ్రమలు ఆయా రాష్ట్రాలలో ఎందుకున్నాయి?
2. రసాయనిక ఎరువుల పరిశ్రమ పర్యావరణానికి ఏ విధంగా హాని చేస్తుంది?



SCERT TELANGANA

### VII. మూల్యాంకనం :

1. సహజ వనరులు అంతరించడానికి గల కారణాలు విశ్లేషించండి.
2. సరళీకృత ఆర్థిక విధానాలు ఆటోమొబైల్ పరిశ్రమకు ఏ విధంగా దోహదం చేశాయి.
3. సహజ వనరుల సంరక్షణకు ప్రత్యామ్నాయాలను సూచించండి.
4. సహజ వనరుల దుర్వినియోగం/ వృథాను అరికట్టుటకు ఒక కరపత్రం తయారు చేయండి.

### బహుళైచ్ఛిక ప్రశ్నలు

1. క్రిందివానిలో పునరుద్ధరింపడని అలోహ ఖనిజ వనరు ఏది?

   ఎ) రాగి  బి) అల్యూమినియం  సి) జిప్సమ్  డి) ముడి ఇనుము

2. కంప్యూటర్ పరిశ్రమలో వినియోగించే సిలికాన్‌ను దీని నుండి సేకరిస్తారు.

   ఎ) క్వార్ట్జ్  బి) జిప్సమ్  సి) ఫాస్ఫేట్  డి) యురేనియం

---

SCERT TELANGANA

## (బి) పటాలలో చారిత్రక ప్రదేశాలను గుర్తించడం.

6వ తరగతి "మొదటి సామ్రాజ్యాలు" పాఠ్యాంశంలో చారిత్రక ఆధారాలు, చక్రవర్తులు, పాలనా విధానాలు, అశోక ధర్మం, సామ్రాజ్య విస్తరణ, ప్రధాన నగరాలు వంటి అంశాలపై విషయ పరిజ్ఞానాన్ని సాధించడం "పటాలలో నాటి చారిత్రక ప్రదేశాలు" పట్టణాలు గుర్తించడం వాటి ప్రాధాన్యతను తెలుసుకోవడం విశ్లేషించడం.

### I. ఉపోద్ఘాతం:

మొదటి సామ్రాజ్యంలోని కీలక భావనలు, సాంకేతిక పదజాలం, వివిధ నైపుణ్యాలను సాధించడానికి వారికున్న పూర్వ జ్ఞానాన్ని పరిశీలించాలి. రాజుల వంశానుక్రమానికి సమాచారాన్ని 'ఫ్లోచార్టు' ద్వారా చూపడం, వారి ముఖ్య పట్టణాలను పటంలో గుర్తించడం, రాజులు అవలంభించిన విధానాలలో వారికి నచ్చిన అంశాలు, అవి ఎందుకు నచ్చాయో విశ్లేషించి ఎవరైతే వెనకబడి ఉంటారో ఆ విద్యార్థులను గుర్తించి వారి కోసం ఎటువంటి వ్యూహాలు అవలంభించాలో, ఏయే కృత్యాలు చేయాలో ప్రణాళిక చేసుకోవాలి.

### II. ఆశించిన అభ్యసన ఫలితాలు:

- మౌర్య సామ్రాజ్యం గురించి తెలుసుకోవడానికి తోడ్పడిన ఆధారాలేవో తెలుసుకొంటారు.
- పాలించిన చక్రవర్తులు, వారి విధానాలు, అశోకుని విశిష్టత, అశోక ధర్మం గురించి విశ్లేషించగలుగుతారు.
- నాటి చారిత్రక ప్రదేశాలను పటాలలో గుర్తించగలుగుతారు.
- నేటికిని అశోక ధర్మం ఆచరణీయమని, దాన్ని అన్ని కాలాలలో పాటించడం అనివార్యమని విద్యార్థులు అవగాహన పొందుతారు.

### III. పూర్వ జ్ఞాన పరిశీలన/ అనుభవాలు:

గత పాఠ్యాంశంలో పొందిన విషయ పరిజ్ఞానాన్ని ప్రశ్నలు వేయడం. సమాధానాలు రాబట్టడం. ఉదా: ప్రాచీన కాలంలో భారతదేశాన్ని పాలించిన రాజవంశాలు, ఏర్పడిన రాజ్యాలు, పాలనా విధానాలు రాజ్యాలను పటంలో గుర్తించడం వంటి వాటిని పరిశీలింపజేయడం ద్వారా తమ పూర్వ జ్ఞానాన్ని గుర్తుకు తెచ్చుకొని చెప్పేవిధంగా ప్రోత్సహిస్తూ చర్చలో భాగస్వాముల్ని చేస్తూ బహుళ సమాధానాలు రాబట్టడం జరగాలి.

### IV. ఉపాధ్యాయుల బోధనా వ్యూహాలు:

ఉపాధ్యాయులు తాము ఆశించిన అభ్యసన ఫలితాలను విద్యార్థులలో రాబట్టుటకు ఈ క్రింది వ్యూహాలను అనుసరించాలి:

ఎ) ప్రొజెక్టర్‌లో 'సామ్రాట్ అశోక' సినిమాలోని ముఖ్యాంశాలను 30 ని॥లలో చూపించాలి. (విద్యార్థులను కొన్ని గ్రూపులుగా విభజించి ఒక గ్రూపు సమాధానం చెప్పిన తరువాత మరొక గ్రూపు సమాధానాలు చెప్పేవిధంగా ప్రోత్సహిస్తాను).



SCERT TELANGANA

బి) చదవడం-ప్రతిస్పందించడం

విద్యార్థులు చదివిన అంశాలను, వాటిలోని కీలక భావనలు వచ్చే విధంగా మైండ్ మ్యాపింగ్ చేసేలా ప్రోత్సాహించాలి.

సి) పటాలను ఉపయోగించి మౌర్య సామ్రాజ్యానికి సంబంధించిన పట్టణాలను గుర్తిస్తారు. (మౌర్య సామ్రాజ్యానికి సంబంధించిన పట్టణాలను, పాఠంలో చర్చించిన నగరాలను, వీడియోలో చూపిన ప్రాంతాలను అవుట్‌లైన్ పటంలో గుర్తిస్తారు.)

**V. విద్యార్థుల అభ్యసన అనుభవాలు:**

**1) మొదటి సామ్రాజ్యాలు పాఠంలోని విషయాన్ని విద్యార్థులకు అర్థం చేయించడానికి చిత్రాలు చూపించడం, చారిత్రక పటాలను ప్రదర్శించడం, గ్రూపు చర్చలు, మాట్లాడించడం ద్వారా, పాలనా విధానాలను పోల్చడం ద్వారా, ఫ్లో చార్టు చేయడం ద్వారా విద్యార్థులకు వివరించడం జరగాలి.**

i) 'సామ్రాట్ అశోక' సినిమాను చూయించడం

ఈ సినిమాను చూపెట్టే ముందు విద్యార్థులకు కొన్ని ప్రశ్నలు ఇస్తాను.

ఎ) మౌర్య వంశానికి సంబంధించిన రాజుల వరుస క్రమం తయారు చేయండి.

బి) మౌర్య సామ్రాజ్యానికి సంబంధించిన ముఖ్యమైన పట్టణాల జాబితా తయారు చేయండి.

సి) అశోకుని ధర్మంలోని ముఖ్యంశాలు పేర్కొనండి.

డి) అశోకుడు పరివర్తన చెందడానికి కారణాలు వివరించండి.

30 ని॥లలో సినిమాలోని ముఖ్యాంశాలను పిల్లలకు చూపెట్టి పై ప్రశ్నలకు సమాధానాలు రాబడతాను. దీని కోసం తరగతిలో విద్యార్థుల సంఖ్యను బట్టి 5-6 గ్రూపులుగా విభజించి సమాధానాలను రాబడతాను. 'విద్యార్థులు చెప్పే సమాధానాలను బోర్డుపై రాసి, విద్యార్థులు చెప్పకుండా వదిలేసిన ఏవైనా అంశాలను ఉపాధ్యాయులు జోడించి కీలక భావనలను విద్యార్థులు సరిగా అర్థం చేసుకునే విధంగా ప్రోత్సహించాలి. బోర్డుపై అవుట్‌లైన్ పటం గీసి ఆనాటి చారిత్రక ప్రదేశాలను గుర్తింపజేస్తాను.

ii) విద్యార్థులు చెప్పిన ప్రకారం, ఉపాధ్యాయులు బోర్డుపై ఫ్లో చార్టు గీయాలి.

చంద్రగుప్తుడు
↓
బిందుసారుడు
↓
అశోకుడు
↓
దశరథ



SCERT TELANGANA

iii) **అశోకుని ధర్మంలోని ముఖ్యాంశాలను విద్యార్థులతో చర్చిస్తూ బోర్డుపై వ్రాయాలి.**

1. జంతుబలిని నిషేధించాలి.
2. మనుషులకు, జంతువులకు వైద్య సదుపాయం.
3. రోడ్ల నిర్మాణం
4. రోడ్లకు ఇరువైపుల మొక్కలు నాటడం.


iv) **అశోకుని పరివర్తనకు కారణమైన అంశాలు విద్యార్థులను ప్రోత్సహిస్తూ బోర్డుపై రాయాలి.**

1. కళింగ యుద్ధం
2. యుద్ధంలో జరిగిన రక్తపాతం
3. యుద్ధం వల్ల వచ్చే నష్టాలు

దీనితో మౌర్య సామ్రాజ్యాలకు సంబంధించిన కీలక భావనలైన చక్రవర్తులు, సామ్రాజ్య విస్తరణ, ప్రధాన నగరాలు అశోక ధర్మం వంటి అంశాలపై ఒక అవగాహన వస్తుంది.

**2) 'మౌర్య సామ్రాజ్యం యొక్క చారిత్రక ఆధారాలకై విద్యార్థులచే పేజి నెం.93 నుండి 97 వరకు చదివించి. ఇంకా కొన్ని అంశాలను విద్యార్థులచే చర్చింపజేస్తాను. వారు చెబుతుండగా ఉపాధ్యాయుడు బోర్డుపై గీయాలి.**

ఎ) మేధో చిత్రం




బి) అశోకుని ధర్మం, అతడిచ్చిన సందేశం వంటి విషయాలను ఏకపాత్రాభినయం ద్వారా పిల్లలలో ప్రశంస, సున్నితత్వం భావనను పెంపొందించాలి.

1. అశోకుని పాత్ర

సి) వెనకబడిన విద్యార్థులను గుర్తించి వారికి కొన్ని చిన్న చిన్న ప్రశ్నలు వేసి వారిని పాఠ్యాంశంలోకి రప్పించాలి.

ఉదా: 1. మనం ఏ రాజుల కాలం పాఠం చెప్పుకుంటున్నాం?

2. మౌర్యులలో గొప్పరాజు ఎవరు?

3. అశోకుని గుణగణాలను పేర్కొనండి.

SCERT TELANGANA

**3) అశోకుని సామ్రాజ్య విస్తరణను భారతదేశ అవుట్‌లైన్ మ్యాప్‌లో గుర్తించి దానిని రంగులతో నింపి ప్రాదేశిక రాజధానులైన తక్షశిల, ఉజ్జయినీ, సువర్ణగిరి, పాటలీపుత్ర లను గుర్తింపజేయాలి.**

**VI. కృత్యాల నిర్వహణ - ప్రశ్నలు అడగడం :** పిల్లల అవగాహనను మరింత బలోపేతం చేయడానికి కొన్ని కృత్యాల ద్వారా ప్రశ్నలు వేసి సమాధానం రాబడతాను.

1. పేజి నెం. 94 పటం పరిశీలించండి.
   - ఎ) ఈ యొక్క పటంలో అశోకుని సామ్రాజ్య సరిహద్దులు పేర్కొనండి.
   - బి) ప్రస్తుత రాజకీయ పటంలో అశోకుని సామ్రాజ్యం ఏయే రాష్ట్రాలలో కలదో వివరించండి.
2. పేజి నెం. 97లోని అశోకుని ప్రజలకు ఇచ్చిన సందేశంలో మీకు ఎక్కువ నచ్చినది ఏమిటి?
3. పేజి నెం. 96లో 'ఇది నాలో దుఃఖాన్ని నింపింది' ఎందుకు? అనే అంశాన్ని ఏకపాత్రాభినయం చేయించాలి.

**VII. మూల్యాంకనం :**

తరగతిగదిలో పిల్లలను నిరంతరం పరిశీలించడం, పశ్నింపజేయడం, ఆలోచించడం, మాట్లాడింపజేయడంతో పాటుగా రాత అంశాలు పూర్తి చేయడానికి ప్రశ్నలు ఇచ్చి జవాబులు రాయమనడం ద్వారా పిల్లల అభ్యసనాన్ని పరిశీలించవచ్చు. ఇందుకోసం వివిధ సామర్థ్యాలకు చెందిన విభిన్న ప్రశ్నలు ఇవ్వడం జరిగింది.

1. అర్థశాస్త్రంలో ఏయే అంశాలు చర్చించబడినవి?
2. అశోకుని ధర్మంలో నీకు నచ్చిన అంశాలు ఏవి? అవి ఇప్పటికి అనుసరణీయమా?
3. అశోకుడు విశిష్ట పాలకుడని ఎలా చెప్పగలవు?
4. మౌర్యుల పాలనా పద్ధతిని ప్రస్తుత పాలనా పద్ధతులతో పోల్చండి.
5. అ) మౌర్యులలో చివరి గొప్ప పాలకుడు ఎవరు? ( సి )

   ఎ) బిందుసారుడు బి) చంద్రగుప్తుడు
   సి) అశోకుడు డి) సంప్రతి

   ఆ) మౌర్యుల ప్రాదేశిక రాజధాని కానిది ఏది? ( డి )

   ఎ) తక్షశిల బి) ఉజ్జయినీ
   సి) పాటలీపుత్రం డి) సారనాథ్

   ఇ) అశోకుడు నియమించిన 'ధర్మ మహామాత్రులు' విధులలో లేని అంశం ( డి )

   ఎ) ధర్మ ప్రచారం చేయడం బి) వైద్య సదుపాయాలు కల్పించడం
   సి) మతాల మధ్య గొడవలు నిర్మూలించడం డి) జంతుబలుల నివారణ

---



SCERT TELANGANA

## (సి) 1857 తిరుగుబాటు - పర్యవసానాలు నమూనా పాఠ్యాంశం

**యూరోపియన్ దేశాలు భారతదేశం రాక. ఈస్టిండియా కంపెనీలు అవలంభించిన విధానాలు, తిరుగుబాటుకు కారణాలు, తిరుగుబాటు గమనం, ఫలితాలు మొ॥వి.**

**I. ఉపోద్ఘాతం :**

"భారతదేశంలో బ్రిటిష్ సామ్రాజ్య స్థాపన" అనే పాఠ్యాంశాన్ని విద్యార్థులకు అవగాహన కల్పించడానికి. పాఠ్యాంశంలోని కీలక భావనలైన ఈస్టిండియా కంపెనీల దుష్పరిపాలన స్థానిక పాలనల్లో అనవసర జోక్యాలు, 1857 తిరుబాటుకు కారణాలు, ఫలితాలు. తిరుగుబాటుకు సంబంధించిన ప్రదేశాలు పటంలో గుర్తించడం, సాహసవీరుల త్యాగాలను ఫలవంతమైన చర్చ ద్వారా పాఠ్యాంశాన్ని విద్యార్థులకు అవగాహన కల్పిస్తాను.

**II. ఆశించిన అభ్యసన ఫలితాలు**:

- భారతదేశానికి వచ్చిన యూరోపియన్ దేశాల పట్టికను తయారు చేస్తారు.
- దేశంలో బ్రిటీష్ సామ్రాజ్య స్థాపనకు, విస్తరణకు అనుకూలించిన పరిస్థితులను వివరిస్తారు.
- బ్రిటీష్ పాలనా విధానాలు సిపాయిల తిరుగుబాటుకు ఎలా కారణమయ్యాయో విశ్లేషిస్తారు.
- సిపాయిల తిరుగుబాటు ప్రాంతాలను వరుస క్రమంలో పటంలో గుర్తిస్తారు.
- సిపాయిల తిరుగుబాటులో పాల్గొన్న వివిధ వర్గాల ధైర్య సాహసాలను కొనియాడతారు.
- తిరుగుబాటులో పాల్గొన్న వారి చిత్రాలు సేకరించి ఆల్బమ్ తయారు చేస్తారు.
- తిరుగుబాటును సమర్థించిన వారు, సమర్థించని వారిని వర్గీకరించి జాబితా తయారు చేస్తారు.

**III. పూర్వ జ్ఞాన పరిశీలన/ అనుభవాలు :**

విద్యార్థుల పూర్వజ్ఞాన పరిశీలనకై వారిని కొన్ని ప్రశ్నలు అడుగుతారు. ఉదా: మీరు ఎప్పుడైనా మీ ఇంట్లో పెద్దలతో విభేదించారా? ఏ సందర్భంలో విభేదించారు. మీ ఊర్లో ఏవైనా తిరుగుబాటులు జరిగాయా? ఏయే సందర్భాల్లో తిరుగుబాటులు సంభవిస్తాయి? అనేది విద్యార్థులచే చర్చించి, భరించలేని అసంతృప్తి కలిగినపుడు ఒక్కసారిగా ఎదిరించడమే తిరుగుబాటు అనే విషయాన్ని వివరిస్తాను. పిల్లలు ఆలోచించి తమ అనుభవాల ఆధారంగా గుర్తు తెచ్చుకొని చెప్పే విధంగా ప్రోత్సహిస్తూ చర్చలో భాగస్వాములను చేస్తాను.

**IV. ఉపాధ్యాయుల బోధనా వ్యూహాలు:**

ఎ) చదవడం, ప్రతిస్పందింపజేయడం

బి) సినిమా (మంగళ్‌పాండే)ను ప్రదర్శించడం

సి) బ్రిటీష్ పాలకుల కాలక్రమ పట్టిక తయారు చేయించడం

డి) డాక్యుమెంటరీ/ వీడియో పాఠాలు చూపెట్టడం (1857 తిరుగుబాటుకు సంబంధించిన).

ఇ) ప్రపంచ పటం, గ్లోబును వాడి పిల్లలతో సముద్ర మార్గాలను గుర్తింపజేయడం

ఎఫ్) పాత్ర పోషణ (ఝాన్సీ లక్ష్మీబాయి, తాంతియాతోపే, మంగళ్‌పాండే) ద్వారా ఆయా యోధుల పాత్రపై మరింత అవగాహన కల్పించి విద్యార్థులలో జాతీయ భావం పెంపొందింపజేయడం.

జి) 1857 సిపాయిల తిరుగుబాటులో పాల్గొన్న వీరుల వివరాలను గ్రంథాలయ పుస్తకాల నుండి పిల్లల చేత సేకరింపజేయడం.

**V. పిల్లల అభ్యసన అనుభవాలు:**

పేజి నెం.140-144 వరకు పిల్లలచే చదివించి కీలక భావనలు గుర్తింపజేసి పటాలను, చిత్రాలను పరిశీలింపజేయడం. గ్రూపుల్లో చర్చింపజేయడం, మాట్లాడించడం ద్వారా అవగాహన పెంపొందిస్తాను. పిల్లల అవగాహనను తెలుసుకోవడానికి ప్రశ్నలు.

ఎ) ఆంగ్లేయుల పాలనపై ప్రజల్లో అసంతృప్తి ఎందుకు కలిగింది?


బి) 1857 తిరుగుబాటుకు కారణాలను తెలియజేయండి. (విద్యార్థుల ప్రతిస్పందనకు మైండ్‌మ్యాప్ ద్వారా నల్లబల్లపై రాయడం).

ఆర్థిక కారణాలు | 1857 తిరుగుబాటు కారణాలు | మత కారణాలు

సి) తిరుగుబాటు వ్యాప్తిని వివరించండి.

డి) కొంతమంది తిరుగుబాటులో పాల్గొన్న వీరుల వివరాలను చెప్పండి.

- సిపాయిల తిరుగుబాటు గమనాన్ని, వ్యాప్తిని భారతదేశ అవుట్‌లైన్ పటంలో గుర్తించండి.




1) మొదటగా తిరుగుబాటు ఎక్కడ ప్రారంభమైంది.

2) దక్షిణాదిలో తిరుగుబాటు ఎందుకు ఎక్కువగా వ్యాప్తి చెందింది.

SCERT TELANGANA

సిపాయిల తిరుగుబాటును సమర్థించిన వారు వ్యతిరేకించిన వారి జాబితా తయారు చేయండి.

| క్రమ సంఖ్య | సమర్థించినవారు | వ్యతిరేకించినవారు |
|---|---|---|
| 1 | మొఘల్‌లు | నిజాం రాజులు |
| 2 | | |

**ప్రశ్నలు:**

1) తిరుగుబాటును సమర్థించే వారు ఎందుకు సమర్థించారు? వివరించండి?

2) కొంతమంది సిపాయిల తిరుగుబాటును సమర్థించకపోవడానికి కారణాలు చెప్పండి.

**VII. మూల్యాంకన ప్రశ్నలు**

1) మొదట తిరుగుబాటు ఎక్కడ ప్రారంభమైంది ( )

ఎ) హైదరాబాద్ బి) ఢిల్లీ

సి) మీరట్ డి) ముంబాయి

2) తిరుగుబాటును ప్రారంభించిన వీరుడు ( )

ఎ) లక్ష్మీబాయి బి) మంగళ్‌పాండే

సి) నానాసాహెబ్ డి) తుర్రేబాజ్‌ఖాన్

3) తిరుగుబాటు విఫలం కావడానికి కారణాలను వివరించండి.

4) తిరుగుబాటు జరిగిన ప్రదేశాలు ప్రస్తుతం ఏయే రాష్ట్రాలలో ఉన్నాయో భారతదేశ పటంలో గుర్తించండి.

5) విప్లవ వీరుల చిత్రాలను సేకరించి ఆల్బమ్ తయారు చేయండి.

తరగతి గదిలో పిల్లలను నిరంతరం పరిశీలించడంతో పాటుగా రాత అంశాలు పూర్తి చేయడానికి ప్రశ్నలు ఇచ్చి సమాధానాలు రాయమనడం ద్వారా పిల్లల అభ్యసనాన్ని పరిశీలించవచ్చును. ఇందుకోసం పై ప్రశ్నలు వేస్తాను.

---



SCERT TELANGANA

## (డి) గ్రామీణ, పట్టణ స్థానిక ప్రభుత్వ విధి విధానాలను, ప్రత్యేకించి విద్య, వైద్య రంగాల గురించి వివరించడం

### I. ఉపోద్ఘాతము:

విద్యార్థులకు స్థానిక వనరులు, సమస్యలు అంశాలపై అవగాహన చాలా అవసరం. తాము ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకొని వెళ్ళి తద్వారా పరిష్కరించుకోవడం అన్నది తమ జీవితంలో ఒక భాగమవ్వాలి. ఒక క్రియాశీల పౌరుడిగా ఉండి జీవన ప్రమాణాలను పెంపొందించుకోవడం చాలా అవసరం. కనుక ఉపాధ్యాయులు స్థానిక సమస్యలు/ అంశాలను పాఠ్యాంశానికి జతపరచినట్లయితే పిల్లల్లో హేతుబద్ధమైన ఆలోచనలకు ప్రేరేపించిన వారవుతారు. పిల్లలకు ఒక విషయంపై అవగాహన కలిగినపుడు పాఠ్యాంశంలో ఇచ్చిన భావనలను క్షుణ్ణంగా అర్థం చేసుకుంటారు.

### II. ఆశించిన అభ్యసన ఫలితాలు:

1. ప్రజాస్వామ్య వికేంద్రీకరణను వివరిస్తారు.
2. స్థానిక ప్రభుత్వ విధి విధానాలను విశ్లేషిస్తారు.
3. గ్రామాలలో ఉన్న వైద్య, విద్య సదుపాయాలను వివరిస్తారు.
4. గ్రామీణ, పట్టణ ప్రాంతాల స్థానిక ప్రభుత్వాల పోలికలు, భేదాలను పేర్కొంటారు.

### III. విద్యార్థుల పూర్వ జ్ఞానం/ అనుభవాలు:

పిల్లలకు ప్రభుత్వం అందించే కొన్ని సేవల గురించి అవగాహన ఉంటుంది. కొంతమంది అధికారులను గుర్తించగలుగుతారు. తమ చుట్టూ ఉన్న పరిసరాలపై అవగాహన పిల్లలకు ఉంటుంది.

### IV. బోధనా వ్యూహాల ముందస్తు ప్రణాళిక:

ఉపాధ్యాయులు తాము ఆశించిన అభ్యసన ఫలితాలను పిల్లల్లో సాధించుటకు ఈ వ్యూహాలను అనుసరిస్తారు.

1. చదువుట ప్రతిస్పందించుట
2. గ్రూపులో చర్చ
3. తరగతిని గ్రూపులుగా విభజించి ఒక గ్రూపు ప్రశ్నిస్తే వేరే గ్రూపు సమాధానం చెప్పడం.
4. మేధో చిత్రం (మైండ్ మ్యాపింగ్)

### V. విద్యార్థుల అభ్యసన అనుభవాలు:

ఉపాధ్యాయులు విద్యార్థులను 6వ తరగతి పేజి నెం.110లోని పేరాలను పిల్లలను చదవమని ఆదేశిస్తారు. ఉపాధ్యాయుడు ఆ పేరాలు స్థానిక ప్రభుత్వాలు చేపట్టే విధులను గురించి చెబుతాయి అని పిల్లలకు చెప్పడం



SCERT TELANGANA

జరుగుతుంది. ఆ తరువాత పిల్లలను కొన్ని ప్రశ్నలు అడగం జరుగుతుంది అని ముందుగానే ఉపాధ్యాయుడు చెబితే పిల్లలు ఆ పేరాను ఏకాగ్రతతో చదువుతారు. తదుపరి ఉపాధ్యాయుడు పిల్లలను ప్రభుత్వాలు వివిధ స్థాయిలలో అనే అంశంపైన ఫ్లో చార్టు తయారు చేయమని ఆదేశిస్తారు.

కేంద్ర ప్రభుత్వం

రాష్ట్ర ప్రభుత్వం

జిల్లా పరిషత్

మండల పరిషత్ → స్థానిక ప్రభుత్వాలు

గ్రామ పంచాయతీ

తరువాత ఉపాధ్యాయుడు స్థానిక ప్రభుత్వాలు వర్గీకరణ గురించి తెలుపుతారు.

స్థానిక ప్రభుత్వం ↓

గ్రామీణ ↓ జిల్లా పరిషత్ ↓ మండల పరిషత్ ↓ గ్రామ పంచాయతీ ↓

పట్టణ ↓ మున్సిపాలిటీ ↓ నగర పాలక సంస్థ ↓

**బి) 'స్థానిక ప్రభుత్వాల వివిధ స్థాయిలు' అనే అంశంపై చక్కటి అవగాహన పెంచిన తరువాత ఉపాధ్యాయుడు విద్యార్థులందరిని క్రింది పేరాలను చదవమని చెబుతారు.**

i. page 115 - class VI from last para - The village panchayat......Village

ii. Page 121 and 122 - last para The municipality - that department

iii. Page 158......1-10 prints

మరియు ఆ పేరాలు చదివిన తరువాత ఇచ్చే కృత్యం గురించి చెబుతారు. చదివిన అనంతరం తరగతిని మూడు గ్రూపులుగా విభజిస్తారు. ఒక గ్రూపు మరొక గ్రూపును ప్రశ్న అడుగుతుంది అని చెబుతారు. మొదట ఉపాధ్యాయుడు మాదిరి ప్రశ్న అడుగుతారు. ఉదా: గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీ నిర్వహించే సాధారణ విధులను తెలపండి. ఒక గ్రూపు సమాధానం చెప్పకపోతే వేరే గ్రూపు సమాధానం చెబుతుంది. రెండు గ్రూపులు సమాధానం చెప్పని యెడల ఏ గ్రూపు ప్రశ్నిస్తుందో ఆ గ్రూపు సభ్యులు సమాధానం చెబుతారు. (క్విజ్ మాదిరిగా) పిల్లలు అడిగే ప్రశ్నలను ఉపాధ్యాయుడు నల్లబోర్డుపై వ్రాస్తారు మరియు చెప్పిన సమాధానాలు తప్పైతే వాటిని ఉపాధ్యాయుడు సరిదిద్దుతారు.

SCERT TELANGANA

ఒక్కొక్క గ్రూపు 5–6 ప్రశ్నలు అడగవచ్చు. అన్ని ప్రశ్నలు నల్లబల్లపైన వ్రాయడం పూర్తయిన తరువాత ఉపాధ్యాయుడు ఆ ప్రశ్నలకు పిల్లలందరిని సమాధానాలు వ్రాయమని చెబుతారు.

ఈ కృత్యం తరగతిగదిలో నిర్వహించడం వల్ల పిల్లలందరు స్థానిక ప్రభుత్వాల విధులను చదువుతారు. వారందరిలో ప్రశ్నించే నైపుణ్యం పెరుగుతుంది. గ్రూపులుగా విభజించడం వల్ల మొత్తం తరగతి గది పాఠ్యాంశం అభివృద్ధిలో పాల్గొంటుంది. ఒకవేళ పిల్లలు ఏవైనా ముఖ్య అంశాలపై ప్రశ్నించకపోతే ఉపాధ్యాయుడు అన్ని ముఖ్య అంశాలపై ప్రశ్నలను నల్లబల్లపై వ్రాస్తారు.

తదుపరి తమ గ్రామంలో/ పట్టణంలో స్థానిక ప్రభుత్వం పని తీరు గురించి తరగతిగదిలో చర్చ జరుగుతుంది. ప్రత్యేకంగా వివిధ ప్రభుత్వ పథకాల అమలుపై చర్చ జరగాలి. (విద్య, వైద్యం).

**సి) పిల్లలలో ప్రజారోగ్యంపై అవగాహన పెంపొందించుటకు ఉపాధ్యాయుడు ఈ క్రింది పేరాను అందరు పిల్లలను చదవమని చెబుతారు.**

8వ తరగతి, పేజి 101లోని "ఆరోగ్య కేంద్రాలు ............... పేజి 102 వృద్ధి కాకుండా చూడాలి" వరకు.

ఉపాధ్యాయుడు గ్రామంలో ఉన్న 'ఆశ' కార్యకర్తను తరగతి గదికి ఆహ్వానించాలి. పిల్లలు తాము చదివినది 'ఆశ' కార్యకర్తతో చర్చిస్తారు. పుస్తకంలో పేర్కొనబడిన అన్ని సేవలు గ్రామంలో పొందవచ్చునా లేదా గ్రామవాసులు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటిని పరిష్కరించే మార్గాలను, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని సదుపాయాలు, దాని పనితీరు వంటి అంశాలపై చర్చిస్తారు.

చర్చ జరిగేటప్పుడు గ్రామవాసులు ఎదుర్కొంటున్న సమస్యలను, పరిష్కార మార్గాలను నల్లబల్లపైన ఉపాధ్యాయుడు వ్రాస్తాడు. ఆ తరువాత పిల్లలందరు వాటిని వారి నోటు పుస్తకాలలో వ్రాసుకోవాలి.

**VI. కృత్యాల నిర్వహణ – ప్రశ్నలు అడగడం:**

1) జతపరుచుము

| | | | |
|---|---|---|---|
| i. | సర్పంచ్ | a) | మున్సిపాలిటీ |
| ii. | ముఖ్యమంత్రి | b) | గ్రామం |
| iii. | కౌన్సిలర్ | c) | జిల్లా |
| iv. | కలెక్టర్ | డి) | రాష్ట్రం |

A) i-c; ii-d; iii-b; iv-a

B) i-d; ii-a; iii-c; iv-b

C) i-b; ii-d; iii-a; iv-c

D) i-b; ii-c; iii-d; iv-a



SCERT TELANGANA

**2) మీ గ్రామ సర్పంచ్‌ను / వార్డు మెంబర్‌ను కలిసి గ్రామంలో ప్రజారోగ్యము, అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలపై ముఖాముఖి (ఇంటర్వ్యూ) నిర్వహించుట.**

**3) పాఠశాలలో మాదిరి 'గ్రామసభ' నిర్వహించబడుతుంది. గ్రామసభ ఎజెండా గ్రామంలో విద్య, వైద్యం, పచ్చదనం పరిశుభ్రత, విధుల వినియోగం, అధ్యక్షుని అనుమతితో ఇతరములు.**

**VII మూల్యాంకనం:**

ఈ క్రింది ప్రశ్నలకు సమాధానాలు రాబట్టి అభ్యసనను పరిశీలిస్తాను.

1. మీ గ్రామ పంచాయతీ చేస్తున్న పనులను పేర్కొనండి,
2. మీ గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కారానికై మీ సర్పంచ్‌కి లేఖ వ్రాయండి.
3. మీ తల్లిదండ్రులను/ గ్రామ పెద్దలను అడిగి మీ గ్రామ సభలో ఏ అంశాలపైన చర్చ జరిగినదో వ్రాయండి.
4. గ్రామ పంచాయతీ విధి విధానాలను మేధో చిత్రంలో రాయండి.

---

SCERT TELANGANA

## (ఇ) సమాజములోని సాంఘిక దురాచారాలను గుర్తించి వాటి కారకాలు, ప్రభావం, నిర్మూలనకు తీసుకోవలసిన పరిష్కారాలను విశ్లేషిస్తాడు.

"నేటి తరగతిగదిలోని విద్యార్థులే రేపటి సమాజములో పౌరులు" ఈ అంశాన్ని దృష్టిలో పెట్టుకొని, ఒక ఉపాధ్యాయుడిగా విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దే మహత్తరమైన బాధ్యత అతని/ ఆమెపై ఉంటుంది. దీనిని సాధించుటకు ఉపాధ్యాయుడు సమాజంలోని సాంఘిక దురాచారాల పట్ల విద్యార్థులలో అవగాహన కల్పించాలి. ఈ దురాచారాలు సమాజాభివృద్ధికి హానికరము. ఈ అంశాలపైన అవగాహన కల్పించుటయే కాకుండా వీటి కారకాలు, ప్రభావం మరియు పరిష్కరించే మార్గాలపై విద్యార్థులను ఆలోచింపచేయుటలో ఉపాధ్యాయుడు ప్రధాన పాత్ర పోషిస్తాడు. కనుక ఉపాధ్యాయుడు సాంప్రదాయ బోధనా పద్ధతి నుండి వినూత్న బోధనా పద్ధతికి మారవలసిన అవసరం ఉన్నది. విద్యార్థులను సామాజిక అంశాలలో పాల్గొనేటట్లు చేస్తే వారిలో ఉన్నతమైన మరియు విశ్లేషణాత్మకమైన ఆలోచన పెంపొందుతుంది.

ఇక్కడ ఒక ఉదాహరణ (exemplar) ఇవ్వబడినది. ఇది విద్యార్థులలో సాంఘిక దురాచారాల పట్ల అవగాహన పెంచి వివిధ కృత్యముల ద్వారా అభ్యసన ఫలితం సాధించుటకు దోహదపడుతుంది. ఈ ఉదాహరణ (exemplar) విద్యార్థులలో క్రింద పేర్కొనబడిన అభ్యసన ఫలితమే కాక వేరే అభ్యసన ఫలితాలను సాధించుటకు ఉపయోగపడును.

### I. ఉపోద్ఘాతము:

ఉపాధ్యాయుడు విద్యార్థులలో సాంఘిక దురాచారాలపై విశ్లేషణాత్మక ఆలోచనా నైపుణ్యాన్ని చర్చ ద్వారా ప్రేరేపిస్తారు. వారి ప్రతిస్పందనతో పిల్లలకు సాంఘిక దురాచారాలపై ఎంత అవగాహన ఉందో ఉపాధ్యాయులు తెలుసుకుంటారు.

ఉపాధ్యాయుడు నల్లబల్లపై సాంఘిక దురాచారాలు అని వ్రాసి పిల్లలను సమాజంలో ఉన్న వివిధ సాంఘిక దురాచారాలను వ్రాయమని చెబుతారు.

ఉపాధ్యాయుడు పిల్లలను తమకు తెలిసిన సాంఘిక దురాచారాల అనుభవాలను వివరించమని ప్రోత్సహిస్తారు. పిల్లలు తమకు తెలిసిన సంఘటనలను వివరిస్తారు.

ఉపాధ్యాయుడు కొన్ని సాంఘిక దురాచారాలకు సంబంధించిన చిత్రాలను పిల్లలకు చూపిస్తారు. ఉపాధ్యాయుడు దినపత్రికలలో మరియు వారపత్రికలలో వచ్చే అంశాలను సేకరించుటకు విద్యార్థులను ప్రోత్సహిస్తారు.

ఉపాధ్యాయుడు విద్యార్థులను ఏదైనా ఒక సాంఘిక దురాచారంపై సర్వే చేసి సమాచారాన్ని సేకరించి దానిపై తరగతిగదిలో చర్చించడానికి ప్రోత్సహిస్తారు.

### II. ఆశించిన అభ్యసన ఫలితాలు:

1. సమాజంలో సాంఘిక దురాచారాలపై విద్యార్థికి అవగాహన వస్తుంది.



SCERT TELANGANA

2. విద్యార్థి బాల్య వివాహాలకు కారణాలను పేర్కొంటాడు.

3. బాల్య వివాహాల పరిణామాలపై విద్యార్థికి అవగాహన ఏర్పడుతుంది.

4. విద్యార్థుల అవసరమైనప్పుడు 'పిల్లల హెల్ప్‌లైన్'ను ఆశ్రయిస్తారు.

5. ప్రభుత్వం సాంఘిక దురాచారాలను నిర్మూలించుటకు చేసే పాత్రను అభినందిస్తారు.

6. విద్యార్థి భారతదేశంలోని ఏఏ రాష్ట్రాలలో బాల్య వివాహాలు ఎక్కువగా జరుగుచున్నాయో ఆయా రాష్ట్రాలలో అందుకు గల కారణాలను తెలుసుకుంటారు.

7. బాల్య వివాహాల వల్ల అమ్మాయిపైన, అబ్బాయిపైన ఉండే చెడు పరిణామాలపై విద్యార్థికి అవగాహన కలుగుతుంది.

### III. విద్యార్థుల పూర్వ జ్ఞానం/ అనుభవాలు:

ఉపాధ్యాయుడు విద్యార్థులను తమ చుట్టూ ఉన్న పరిసరాలలో జరుగుతున్న సాంఘిక దురాచారాల గురించి వారికి ఉన్న అనుభవాలని చెప్పమంటారు. పిల్లలు తాము చూసిన సంఘటనలను గురించి వివరిస్తారు. ఉపాధ్యాయుడు బాధితుల ఆరోగ్య పరిస్థితిని బాల్య వివాహం వలన వారు ఎదుర్కొంటున్న సమస్యలు, వివాహానికి కారణాలు, బాధితుల ప్రస్తుత పరిస్థితి, వివాహ సమయంలో వారి ఆమోదం మొదలగు విషయాలను గురించి తెలుసుకొనమని చెపుతారు. ఈ దురాచారాలకు సంబంధించిన చట్టాలు వీటిని నిర్మూలించుటకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై ఉపాధ్యాయుడు విద్యార్థుల యొక్క అవగాహనను తెలుసుకుంటాడు.

### IV. ఉపాధ్యాయుడి బోధనా వ్యూహాలు - ముందస్తు/ పూర్వ ప్రణాళిక:

విద్యార్థుల పూర్వ జ్ఞానం ఆధారంగా ఉపాధ్యాయుడు తరగతి గదిలో అనుసరించవలసిన బోధనా వ్యూహాలను నిర్ణయించుకుంటాడు. క్రింది వ్యూహాలు అనుసరించడం వలన విద్యార్థులకు విషయాలు/ భావాలపై పూర్తి అవగాహన కల్పిస్తారు.

i. చర్చ

ii. వివరణ

iii. సమాచార సేకరణ

iv. చదవడం-ప్రతిస్పందన

v. నాటకీకరణ

vi. తరగతి గదిలో బోధించే పాఠ్యాంశం నిజ జీవిత పరిస్థితులతో అనుసంధానం చేయడం.



SCERT TELANGANA

## V. విద్యార్థుల అభ్యసన అనుభవాలు :

ఉపాధ్యాయుడు విద్యార్థులను తమ చుట్టూ ఉండే సాంఘిక దురాచారాలపై ప్రశ్నిస్తారు. విద్యార్థులు తమకు తెలిసిన సమాధానం చెబుతారు.

ఉపాధ్యాయుడు విద్యార్థులను "సాంఘిక దురాచారాలు" అను పదానికి అర్థం చెప్పమని అడుగుతారు. విద్యార్థులు తమకు తెలిసి సమాధానం చెబుతారు.

సమాజానికి హాని కలిగించే దానిని సాంఘిక దురాచారం అంటారు అని ఉపాధ్యాయుడు చెపుతారు. ఉపాధ్యాయుడు విద్యార్థుల చేత ఈ క్రింది సాంఘిక దురాచారాలను గుర్తింపజేస్తారు.

i. వరకట్నం

ii. గృహహింస

iii. ఆడపిల్లల విద్య నియంత్రించుట

iv. బాల్య వివాహాలు

v. మూఢ నమ్మకాలు

vi. వితంతువుల సమస్యలు


ఉపాధ్యాయుడు అప్పుడు పాఠ్యాంశమైన "బాల్య వివాహాలు" అని ప్రకటిస్తారు.

ఉపాధ్యాయుడు బాల్య వివాహం అనగానేమి అని ప్రశ్నిస్తారు. విద్యార్థులు వారికి తెలిసిన సమాధానం చెబుతారు. తరువాత ఉపాధ్యాయుడు వివాహం జరిగిన ఇద్దరి వయస్సు లేదా ఒకరి వయస్సు నిర్ణీత వయస్సు (మగవారికి 21 సం॥లు, ఆడవారికి 18 సం॥లు) కంటే తక్కువగా ఉన్నచో అది బాల్య వివాహంగా పరిగణింపబడుతుంది. అని చెబుతారు. అటువంటి సంఘటన గురించి ఉపాధ్యాయుడు విద్యార్థుల ద్వారా సమాచారాన్ని సేకరిస్తారు. రమా అనే విద్యార్థి తమ చుట్టుప్రక్కల ఉన్న ఒక అమ్మాయికి తన తల్లిదండ్రులు చదివించడం ఇష్టం లేక 13 సంవత్సరాలకే వివాహం చేసినారు అని చెబుతుంది.

మరో విద్యార్థి సుజాత తన బంధువు అయిన ఒక అమ్మాయి తల్లిదండ్రులు చిన్న వయస్సు లోనే మంచి సంబంధం భవిష్యత్తుల్లో రాదని వివాహము చేసినారు అని తెలిపినది. శిరీష అను విద్యార్థి తమ ప్రాంతంలో ఒక అమ్మాయికి తల్లిదండ్రులు ఆ అమ్మాయి భద్రత గురించి కలత చెంది చిన్న వయస్సులోనే వివాహము చేసినారు అని చెప్పింది.

విద్యార్థుల ద్వారా సేకరించిన సమాచారాన్ని నల్లబల్లపై వ్రాసి అందుకు గల కారణాలను విద్యార్థులను చెప్పమనగా టీచర్ మైండ్ మ్యాప్ ద్వారా నల్లబల్లపై వ్రాస్తారు.


SCERT TELANGANA




పేజి నెం. 276లోని పాఠ్యాంశాన్ని చదవమని చెప్తాను. తదుపరి క్రింది ప్రశ్నల ద్వారా పిల్లల అవగాహనను తెలుసుకుంటాను.

1. చిన్న వయస్సులో వివాహం చేసుకోవచ్చా?

2. బాల్య వివాహాల వల్ల ఏర్పడే దుష్పరిణామాలు ఏవి?

విద్యార్థులు ఆ ప్రశ్నకు చిన్న వయస్సులో వివాహం సరికాదని, దాని పరిణామం అమ్మాయి ఆరోగ్యంపైన పడుతుందని సమాధానమిస్తారు.

ఉపాధ్యాయుడు బాల్య వివాహాల పరిణామాలు ఈ క్రింది విధంగా ఉంటాయి అని తెలుపుతారు.

1. చిన్న వయస్సు గర్భం ధరించుట.

2. గర్భాస్రావం పెరుగుదల

3. అమ్మాయిలలో బలహీనత

4. అకాల పుట్టుక (premature births)

5. ప్రసవ సమయంలో కాని లేదా తరువాత తల్లి మరణం – ఇచ్చట మరల విద్యార్థులు తమ అనుభవాలను చర్చించుకుంటారు.

ఒక విద్యార్థి తమ బంధువులలో ఒక అమ్మాయికి బాల్య వివాహం కావడం వలన తనకు పుట్టిన బిడ్డ బలహీనంగా ఉండడంతో తల్లి, బిడ్డ ఇద్దరు ఆస్పత్రిలో చేరవలసి వచ్చింది అని తెలిపినది.

మరొక విద్యార్థిని తమ వీధిలో ఒక అమ్మాయికి గర్భస్రావం అయ్యింది అని చెబుతుంది. తదుపరి ఉపాధ్యాయుడు వివాహానికి సరైన వయస్సుపై విద్యార్థుల అభిప్రాయం తెలపమంటారు. విద్యార్థులు అబ్బాయికి 21 సం॥లు, అమ్మాయికి 18 సం॥లు సరైన వయస్సు అని సమాధానం చెబుతారు. ఉపాధ్యాయుడు విద్యార్థిలను ప్రశంసించి ఆ సమాచారం ఎలా తెలిసినదో ఆధారం తెలపమని అడుగుతారు. విద్యార్థులు టి.వి. మరియు వార్తా పత్రికల ద్వారా వివాహానికి సరైన వయస్సు తెలిసిందని చెబుతారు.

SCERT TELANGANA

ఉపాధ్యాయుడు విద్యార్థులను ఒకవేళ నిర్ణీత వయస్సు కంటే ముందు వివాహం జరిగినచో ఏమవుతుంది అని ప్రశ్నించును.

విద్యార్థులు నిర్ణీత వయస్సు కన్నా ముందు వివాహం జరిగినచో శిక్ష పడుతుంది అని సమాధానం చెబుతారు. ఉపాధ్యాయుడు ఎందుకు శిక్ష పడుతుంది అని అడుగుతారు. విద్యార్థులు అది చట్టానికి వ్యతిరేకమని సమాధానం చెబుతారు.

ఉపాధ్యాయుడు ఆ చట్టాన్ని ఎవరు, ఎందుకు చేసినారని ప్రశ్నిస్తారు. ప్రభుత్వం చట్టాలను అబ్బాయిల, అమ్మాయిల బాగు కొరకు చేస్తుందని సమాధానమిస్తారు.

ఉపాధ్యాయుడు "బాల్య వివాహాల నివారణ చట్టం" తరగతిగదిలో ప్రవేశపెడతారు.

ఈ చట్టం ప్రకారం అమ్మాయికి 18సం॥లు మరియు అబ్బాయికి 21 సం॥లు పూర్తి కాకుండా వారిని వివాహం చేసుకోమని బలవంత పెట్టరాదని తెలుపుతారు.

ఉపాధ్యాయుడు విద్యార్థులను ఎవరైనా ఈ సమస్యను ఎదుర్కొంటే ఏమి చేయాలి అని అడుగుతారు. విద్యార్థి ఆ సమయంలో తల్లిదండ్రులకు/ సర్పంచ్/పెద్దవారికి/ ఉపాధ్యాయులకు/ పోలీసులకు సమాచారం ఇవ్వవచ్చు అని చెబుతారు.

ఉపాధ్యాయుడు విద్యార్థులను ఎలాంటి శిక్ష విధింపబడుతుంది అని అడుగుతారు.

విద్యార్థులు జైలు శిక్ష అని సమాధానమిస్తారు.

ఉపాధ్యాయుడు తదుపరి విద్యార్థులకు 21 సం॥లు కన్నా తక్కువ వయస్సు గల యువకుడు పెళ్ళి చేసుకున్నట్లయితే అతనికి రెండు సం॥ జైలు శిక్ష మరియు ఒక లక్ష రూపాయల వరకు జరిమాన విధించబడుతుంది అని వివరిస్తాడు.

'బాల్య వివాహాల నివారణ 2006 చట్టం' ప్రకారం అట్టి వివాహం చేయు పెద్దలకి కూడా అదే శిక్ష వర్తిస్తుంది.

బాల్య వివాహం రద్దయిన యెడల అమ్మాయికి 18 సం॥ వరకు లేదా పెళ్ళయ్యేంత వరకు భరణం చెల్లించాలి. ఒకవేళ 21 సం॥ల లోపు అబ్బాయి ఐతే అతని తల్లిదండ్రులు ఆ భరణాన్ని చెల్లించవలసి ఉంటుంది.

ప్రభుత్వం బాల్య వివాహాలు రద్దయిన పిల్లలకు రక్షణ కల్పిస్తుంది. వరకట్నం మరియు కానుకలను వివాహం రద్దయిన తరువాత తిరిగి ఇచ్చేయవలసి ఉంటుంది.

ఉపాధ్యాయుడు విద్యార్థులకు హెల్ప్‌లైన్ గురించి తెలియచేస్తారు. ఆ numbersని notice boardలో పెడతారు. అవసరమైనప్పుడు పిల్లలు ఈ హెల్ప్‌లైన్ ద్వారా అతి త్వరగా సహాయం పొందుటకు ఆవాస ప్రాంతంలో కూడా వీటిపై అవగాహన కల్పిస్తారు.




SCERT TELANGANA

**హెల్ప్‌లైన్ కేంద్రాలు**

1) బాలల హెల్ప్‌లైన్ - 1098

2) భూమిక హెల్ప్‌లైన్ - 18004252908

ఉపాధ్యాయుడు చివరిగా బాల్య వివాహాల కారణాలు, ప్రభావం, చట్టాల గురించి విద్యార్థులను ప్రశ్నిస్తారు.




**VI. కృత్యాల నిర్వహణ :**

విద్యార్థులు బాల్య వివాహాలు తగ్గుతున్నాయా, పెరుగుతున్నాయా అని తెలుసుకోవడానకి సమాచారాన్ని సేకరిస్తారు.

**VII. మూల్యాంకనం:**

1. బాల్య వివాహాల నిర్మూలనపై కరపత్రం తయారు చేయండి.

2. బాల్య వివాహాల నిర్మూలనకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏవి?

3. బాల్య వివాహాల పరిణామాలను వ్రాయండి.

4. బాల్య వివాహాల కారణాలు వ్రాయండి.

---



SCERT TELANGANA

# (ఎఫ్) రాంపురం : గ్రామ ఆర్థిక వ్యవస్థ

ఉత్పత్తికి సంబంధించిన ఉత్పత్తి కారకాల గురించి వివరణ, వ్యవసాయ మరియు వ్యవసాయేతర ఉత్పత్తి మధ్య భేదాలు.

**I. ఉపోద్ఘాతము :**

ఉత్పత్తి ప్రక్రియలో పాల్గొనే ఉత్పత్తి కారకాలు. అవి:

1. భూమి, నీరు, అడవులు, ఖనిజ లవణాల వంటి సహజ వనరులు.
2. శ్రామికులు: పని చేసేవాళ్ళు (చదువుకున్న, నైపుణ్యాలు ఉన్న మరియు శారీరక శ్రమ చేసే కార్మికులు)
3. పెట్టుబడి: ఎ) స్థిర లేదా భౌతిక పెట్టుబడి బి) నిర్వాహక పెట్టుబడి.
4. జ్ఞానం, వ్యాపార దక్షత: వ్యవసాయ మరియు వ్యవసాయేతర ఉత్పత్తుల మధ్య భేదాలు.

రాంపురం గ్రామ ఆర్థిక వ్యవస్థలోని వ్యవసాయ, వ్యవసాయేతర కార్యకలాపాలను (ఉత్పత్తి ప్రక్రియలు) గురించి వివరిస్తూ అలాంటి కార్యకలాపాలు విద్యార్థుల స్వంత గ్రామాలలో జరిగే వాటితో పోల్చుతూ వివరించడం జరుగుతుంది. విద్యార్థులు వారి వారి గ్రామాలలో జరిగే వ్యవసాయ మరియు వ్యవసాయేతర ఉత్పత్తి (ప్రక్రియల) గురించి సమాచారాన్ని సేకరించి తరగతి గదిలో ప్రదర్శింపజేయడం జరుగుతుంది. ఉత్పత్తి ప్రక్రియలో ఉత్పత్తి కారకాల యొక్క పాత్రను వివరించడం జరుగుతుంది. విద్యార్థులు తమ తమ గ్రామాలలో జరిగే ఆర్థిక కార్యకలాపాల గురించి తెలుసుకుంటారు.

**II. అభ్యసన ఫలితాలు:**

- ఉత్పత్తి కారకాల యొక్క ప్రాధాన్యతను గురించి తెలుసుకుంటారు.
- వ్యవసాయ రంగంలో వ్యవసాయ ఉత్పత్తిలో పాల్గొనే కారకాల గురించి వివరిస్తారు. వాటిని ఎలా సమకూర్చుకోవాలో అవగాహన పొందుతారు.
- వ్యవసాయేతర ఉత్పత్తిలో పాల్గొనే కారకాల గురించి తెలుసుకొని వాటి పాత్రను, అవి సమాకుర్చడంలో జ్ఞానం, వ్యాపార దక్షత యొక్క పాత్రను వివరిస్తారు.
- వ్యవసాయ మరియు వ్యవసాయేతర ఉత్పత్తుల మధ్య భేదాలను గుర్తిస్తారు.
- ఉత్పత్తి ప్రక్రియలో పాల్గొనే చిన్న రైతులు ఎదుర్కొనే సమస్యలు విశ్లేషిస్తారు.
- ఆర్థికాభివృద్ధిలో వ్యవసాయేతర ఉత్పత్తుల యొక్క ప్రాధాన్యతను వివరిస్తారు.
- ఆర్థికాభివృద్ధిలో రవాణా మరియు సమాచార రంగాల ప్రాధాన్యతను గుర్తిస్తారు.

**III. పిల్లల పూర్వజ్ఞానం/ అనుభవాలు :**

పిల్లలు (విద్యార్థులు) తమ తమ గ్రామాలలో జరిగే వ్యవసాయ మరియు వ్యవసాయేతర ఉత్పత్తి ప్రక్రియల గురించిన పరిజ్ఞానం కలిగి ఉంటారు. కాని ఏవి వ్యవసాయ ఉత్పత్తులు, ఏవి వ్యవసాయేతర ఉత్పత్తులు మరియు ఏవి ఉత్పత్తి కారకాలు అనే విషయంలో స్పష్టత పొందుతారు.



SCERT TELANGANA

## IV. ఉపాధ్యాయుల బోధనా వ్యూహాల ప్రణాళిక :


1. బడి బయటి అనుభవాలను కృత్యం ద్వారా తరగతి గదికి అన్వయించడం. (కృత్యం : తమ గ్రామంలో లభించే వివిధరకాల ఉత్పత్తుల జాబితాను తయారు చేసి తరగతిగదిలో ప్రదర్శించడం).
2. చదువుట-ప్రతిస్పందించుట: విద్యార్థులు చదివిన అంశం ఎంత వరకు అవగాహన కలిగిందో ప్రశ్నల ద్వారా తెలుసుకోవడం, విద్యార్థుల సందేహాలను ఉపాధ్యాయులు నివృత్తిపరచడం.

విద్యార్థులు సేకరించిన సమాచారం ఆధారంగా చర్చను నిర్వహించి మైండ్ మ్యాపింగ్ ద్వారా విద్యార్థులకు విషయంపై అవగాహన కల్పించడం.

## V. విద్యార్థుల అభ్యసన అనుభవాలు :

మొదట పిల్లలను మీ గ్రామంలో లభించే వివిధ రకాల ఉత్పత్తులు ఏవి చెప్పమని అడగగా పిల్లలు బియ్యం, కారం, ఉప్పు, పప్పు, బిస్కట్లు, కూరగాయలు, టీ, ఇడ్లి, పుస్తకాలు, బట్టలు, పెన్నులు, పెన్సిళ్ళు, గిన్నేలు, గ్లాసులు, పండ్లు ఇలా పెద్ద జాబితాను చెబుతారు. ఉపాధ్యాయుడు వాటన్నింటిని నల్లబల్లపై వ్రాస్తాడు.

తర్వాత పిల్లల్ని ఈ వస్తువుల తయారీ (ఉత్పత్తి) గురించి మీకేమి తెలుసు అనగా ఒక విద్యార్థి బియ్యం ఉత్పత్తి అనగా వ్యవసాయం చేయడం ద్వారా ఇవి పండుతాయని చెపుతాడు. అపుడు ఉపాధ్యాయుడు అవి వ్యవసాయం ద్వారా ఉత్పత్తి అగుటకు ఏయే విషయాలు తోడ్పడుతాయో ఎవరైనా చెప్పగలరా? అప్పుడు మరికొందరు స్పందిస్తూ భూమిని దున్నడం, విత్తనాలను విత్తడం, పంట సంరక్షణ, పంటకోయడం, నూర్పిడి వంటి ప్రకియల ద్వారా పంట ఉత్పత్తి పూర్తవుతుంది అని చెపుతాడు. ఉపాధ్యాయుడు ఈ ప్రక్రియను మైండ్ మ్యాప్ రూపంలో వ్రాస్తాడు.




పై వాటిలో జరిగే ప్రక్రియను అంతా ఎవరు చేస్తారు/ నిర్వహిస్తారు అన్నపుడు రైతు అనే సమాధానం పిల్లల నుండి వస్తుంది. ఇక్కడ ఉత్పత్తికి కావలసిన అన్ని అంశాలను సమకూర్చుకోవడం రైతు చేస్తాడు. ఇందులో ముఖ్యంగా ఒక ఉత్పత్తి ఏదైనా జరగాలంటే (వరిపంట మాత్రమే కాదు, ఏదైనా సరే) ఉండాల్సిన ప్రాథమిక అంశాలు ఏవి అన్నపుడు పిల్లలు భూమి, రైతు, విత్తనాలు వంటివి చెపుతారు.

ఉపాధ్యాయుడు ప్రతి ఉత్పత్తికి ఉపయోగపడేవాటిని "ఉత్పత్తి కారకాలు" అంటారని అవి భూమి, శ్రమ, మూలధనం, జ్ఞానం/ కార్యసాధకుడు" ఈ నాలుగు లేకుండా ఏ రకమైన ఉత్పత్తి అయినా అసాధ్యమని ఉత్పత్తిలో వాటి ప్రాముఖ్యతను వివరిస్తాడు.

**చదవడం-ప్రతిస్పందించడం** అనే వ్యూహం ద్వారా పేజి నెం. 116లోని భూమి, ఇతర సహజ వనరులు, పేజి నెం. 119లోని ఉత్పత్తి నిర్వహణ 120వ పేజి వరకు పిల్లలు చదివి వారి ప్రతిస్పందనలను కోరడం జరుగుతుంది.

పై పాఠ్యాంశాన్ని చదివిన తదుపరి పిల్లలు పెట్టుబడి, వ్యాపార దక్షత మరియు జ్ఞానం గురించి వివరణ అడిగినారు. ఉపాధ్యాయుడు వాటి గురించి క్రింది విధంగా వివరిస్తాడు.

**పెట్టుబడి:** ఉదాహరణకు ఒకరైతు వ్యవసాయం చేయడానికి అవసరమయ్యే పరికరాల కొనుగోలు (నాగలి, ఎడ్లు, ట్రాక్టర్, మోటర్) కు వినియోగించే మొత్తాన్నే స్థిర లేదా భౌతిక పెట్టుబడి అంటారు.

ఉత్పత్తి ప్రక్రియలో విత్తనాల కొనుగోలు, ఎరువులు, పరికరాల మరమ్మత్తులు, పురుగుల మందులు మొ॥ వాటి కొరకు చేసే వ్యయాన్ని నిర్వహణ పెట్టుబడి అంటారు.

స్థిర లేదా భౌతిక పెట్టుబడి ఉన్నప్పటికీ నిర్వహణా పెట్టుబడి లేనట్లయితే ఉత్పత్తి ప్రక్రియ జరగదు.

ఉత్పత్తి కారకాలలో ఒకరైన "వ్యవస్థాపకుడు" తాను చేసే ఉత్పత్తికి సంబందించిన పూరిజ్ఞానము, వ్యాపారదక్షత కలిగి ఉండాలి. అంటే తాను ఉత్పత్తి చేసే వస్తువులు ఎలా మార్కెట్ చేయాలి? ఎంత ధర నిర్ణయించాలి? వాటిని అమ్మేవిషయంలో మంచి నేర్పుతో వ్యవహరించి లాభాలు ఆర్జించాలి. లేనిచో వ్యవస్థాపకుడు నష్టాలు పొందాల్సి ఉంటుంది.

విద్యార్థులు చదివిన పాఠ్యాంశంపై వారి అవగాహనను పరిశీలించుటకు ఉపాధ్యాయుడు క్రింది ప్రశ్నలు అడుగుతాడు.

- భూమిని ఉత్పత్తి కారకంగా ఎందుకు పరిగణిస్తాం?
- భూమిని ఉత్పత్తి కారంగా ఎందుకు పరిగణిస్తాం?.
- ఉత్పత్తి కారకమైన శ్రమకు ఉదాహరణలివ్వండి?
- వ్యవస్థాపకుడు/ రైతు మూలధనాన్ని ఎలా సమకూర్చుకుంటాడు?
- ఉత్పత్తి ప్రక్రియలో వ్యవస్థాపకుని యొక్క ప్రాముఖ్యతను వివరించండి?
- ఉత్పత్తి కారకాలు ఎన్ని? అవి ఏవి?

**VI. కృత్యాల నిర్వహణ - ప్రశ్నలు అడగడం:**

**కృత్యం-1:** మీ ప్రాంతంలో పండించే పంటల అధారంగా పట్టికను రూపొందించండి.

SCERT TELANGANA

| పంట పేరు | విత్తనాలు వేసే నెల | పంట కోసే నెల | సాగు నీటి వనరు వర్షం/బావులు/చెరువు/కాలువ |
|---|---|---|---|
| | | | |

**కృత్యం-2:** ఇప్పటి వరకు ఉత్పత్తి ప్రక్రియ, కారకాల గురించి తెలుసుకున్నారు. మీరు ఉపయోగించే వివిధ రకాల ఉత్పత్తులను జాబితా రూపంలో సేకరించి వాటిని వ్యవసాయ ఉత్పత్తులు, వ్యవసాయేతర ఉత్పత్తులుగా విభజించండి.


| వ్యవసాయ ఉత్పత్తులు | వ్యవసాయేతర ఉత్పత్తులు |
|---|---|
| | |

**ప్రశ్నలు:**

1) వ్యవసాయ ఉత్పత్తులకు వ్యవసాయేతర ఉత్పత్తులకు భేదాలు తెలుపండి.

2) రాంపురంలోని ఆర్థిక కార్యకలాపాలకు మీ గ్రామంలోని కార్యకలాపాలకు పోలికలు, భేదాలు రాయండి.

విద్యార్థులు చేసిన కృత్యం ఆధారంగా వ్యవసాయ, వ్యవసాయేతర ఉత్పత్తులు (రాంపురం & స్థానిక గ్రామం) ఫ్లో చార్టు తయారు చేసి ఉపాధ్యాయుడు వివరిస్తాడు.




**బట్టలు**

వ్యవసాయ మరియు వ్యవసాయేతర ఉత్పతుత్తల తయారీకి ఉత్పత్తి కారకాలు ఒకే విధంగా ఉన్నప్పటికీ ఉత్పత్తులు వేరు (భేదాలు) అనే విషయాన్ని ఉపాధ్యాయుడు వివరిస్తారు.

SCERT TELANGANA

## VII. మూల్యాంకనం :

1) ఉత్పత్తి కారకాలు అనగానేమి?

2) ఉత్పత్తి కారకాలు ఎన్ని రకాలు?

3) ఉత్పత్తి ప్రక్రియలో చిన్న రైతులు ఎదుర్కొనే ప్రధాన సమస్యలు ఏవి?

4) వ్యవసాయ ఉత్పత్తులు మరియు వ్యవసాయేతర ఉత్పత్తుల మధ్య భేదాలను రాయండి.

5) భౌతిక పెట్టుబడి, నిర్వాహణ పెట్టుబడుల మధ్య తేడాలను రాయండి.

6) 'బహుళ పంటల' సాగు అనగానేమి?

7) పేజి నెం. 117లోని పట్టిక ఆధారంగా దాని ప్రక్కనే ఉన్న గ్రాఫ్‌ను విశ్లేషించండి.

8) మీ గ్రామంలోని వ్యవసాయేతర కార్యకలాపాలను పేర్కొనండి.

**బహుళైచ్ఛిక ప్రశ్నలు:**

**1) క్రింది వాటిని జతపరచండి.** ( )

| | |
|---|---|
| ఎ. భూమి | 1. వేతనం/ జీతం/ కూలి |
| బి. శ్రమ | 2. వడ్డీ/ మిత్తి |
| సి. మూలధనం/ పెట్టుబడి | 3. లాభం/ నష్టం |
| డి. వ్యవస్థాపకుడు | 4. బాటకం/ అద్దె |

| | | | | |
|---|---|---|---|---|
| A | A-2, | B-3, | C-1, | D-1 |
| B | A-1, | B-2, | C-3, | D-2 |
| C | A-4, | B-1, | C-2, | D-3 |
| D | A-3, | B-4, | C-4, | D-4 |

**2) స్థిర పెట్టుబడి (fixed capital)లో కలిసి ఉండేది.** ( )

1. ముడి పదార్థాలు

2. శ్రమ, భూమి విలువ

3. యంత్రాలు, భవనాలు

4. బ్యాంకుల్లో చేసే పొదుపు



SCERT TELANGANA

## ఉపాధ్యాయుని వ్యూహం

I. శిక్షకుల పూర్వజ్ఞాన పరిశీలన

II. మైండ్ మ్యాపింగ్

III. బోధనాంశం ప్రకటన

IV. ఉత్పత్తి – ఉత్పత్తి కారకాలపై మైండ్ మ్యాపింగ్ భౌతిక పెట్టుబడి – నిర్వహణ పెట్టుబడి – భేదం – చర్చ – అవగాహన.

V. వ్యవసాయ ఉత్పత్తులు వ్యవసాయేతర ఉత్పతుత్తలు శిక్షకుల చేత చెప్పిస్తూ నల్లబల్లపై ఫ్లో చార్టుగా వ్రాయడం.

VI. వ్యవసాయ ఉత్పత్తి ప్రక్రియలో చిన్న రైతులు – పెద్ద రైతులు – చర్చ, చిన్న రైతులు ఎదుర్కొనే సమస్యలు – పరిష్కార మార్గాలు చర్చ.

VII. బహుళ పంటలు భావన – అవగాహన

VIII. వ్యవసాయ, వ్యవసాయేతర ఉత్పత్తుల మధ్య తేదాలను గురించి – చర్చ – అవగాహన

IX. మొత్తం సెషన్‌లో చర్చించిన కాన్సెప్ట్‌పై అవగాహన పరిశీలనకు క్రింది ప్రశ్నలు అడగడం.

**ప్రశలు:-** ఉత్పత్తి కారకాలు ఏవి? భౌతిక పెట్టుబడికి – నిర్వహణ పెట్టుబడి మధ్య తేడాలు, చిన్న రైతులు ఎదుర్కొనే సమస్యలు, బహుళ పంటలు అనగానేమి?

---



SCERT TELANGANA

## (జ) పునరుజ్జీవన కాలంలో సంస్కృతిలో వచ్చిన మార్పులు

**I. ఉపోద్ఘాతము:**

యూరప్ ఖండంలో 13వ శతాబ్దం నుండి 18వ శతాబ్దం మధ్య కాలంలో సంస్కృతిలో ఎటువంటి మార్పులు వచ్చాయో తెలుసుకుంటారు. ఆ కాలంలో వచ్చిన మార్పులైన మానవతావాదం, కళలు, వాస్తుశిల్పం, అచ్చుయంత్రం, మహిళల ఆకాంక్షలు, క్రైస్తవ మతంలో వచ్చిన సంస్కరణలు, ఆధునిక విజ్ఞానశాస్త్ర ఆరంభం, సముద్ర మార్గాల అన్వేషణ మొదలగునవి.

పై అంశాల పట్ల అవగాహన కల్పించుటకు విద్యార్థులతో కృత్యాలు నిర్వహించడం, చర్చ, పటాల అధ్యయనం మొదలగు ప్రక్రియలను ఉపయోగించాలి. అనాటి భాష, మతం, వేషధారణ, సాహిత్యం, కళలు మొదలగు అంశాలలో వచ్చిన భారీ మార్పులను విద్యార్థులు ఊహించగలగుతారు. విద్యార్థులకు పాఠ్యాంశాల పట్ల ఆసక్తి కలిగించుటకు, ఆ కాలంలోని వ్యక్తుల కృషిని నూతన ఆవిష్కరణలను వాటి ఉపయోగాలను తెలుపుతూ వివిధ కృత్యాలు నిర్వహిస్తారు.

**II. ఆశించిన అభ్యసన ఫలితాలు:**

1. పునరుజ్జీవన కాలంలో సంభవించిన సాంస్కృతిక మార్పులను విశ్లేషించగలరు.
2. ఆ కాలంలో వివిధ రంగాలలో విశేష కృషి చేసిన వ్యక్తులు, వారు చేసిన అభివృద్ధిని విమర్శనాత్మకంగా వివరిస్తారు.
3. మానవతావాదం, పుస్తకాలు, చిత్రకళలు, మహిళల ఆకాంక్షలు మొదలగు అంశాల పట్ల అవగాహన కలిగించుకొని వాటిని వివరిస్తారు.
4. యూరప్ పటంలో పునరుజ్జీవన కాలంతో సంబంధం గల దేశాలను, ప్రాంతాలను గుర్తిస్తారు.
5. "మానవతా వాదం" అనే అంశం పట్ల విద్యార్థులు అవగాహన చేసుకుంటారు.

**III. విద్యార్థుల పూర్వ జ్ఞానం/ అనుభవాలు:**

సంస్కృతిలో భాగమైన భాష మతాలు, పండుగల గురించి విద్యార్థులకు కొంత అవగాహన ఉంటుంది. పురాతన కట్టడాలు, కొలంబస్, వాస్కోడిగామాల సముద్రమార్గాలకు చెందిన అంశాలను జ్ఞప్తికి తెచ్చుకోగలరు. వివిధ మతాల ప్రార్థనా స్థలాలను గుర్తుకు తెచ్చుకోగలరు.


**IV. ఉపాధ్యాయుల బోధనా వ్యూహాల ప్రణాళిక:**

- చర్చ
- జట్టు పని
- చదవుట ప్రతిస్పందించుట
- పటాల అధ్యయనం – వివిధ ప్రాంతాలను గుర్తింపజేయడం
- మైండ్ మ్యాపింగ్

SCERT TELANGANA

### V. విద్యార్థుల అభ్యసన అనుభవాలు :

మొదటగా సంస్కృతిలో మార్పులు అనే అంశంపై మైండ్ మ్యాప్‌ను బోర్డుపై రాయాలి. విద్యార్థులు సూచించిన ఉప అంశాలను దాని చుట్టూ రాయాలి. సాధారణంగా భాష, మతం, పండుగలు, దుస్తులు అని విద్యార్థులు చెబుతారు. తదుపరి పాఠ్యాంశంలో ప్రధాన భావనలైన మానవతావాదం, కళాకారులు, వాస్తవికతావాదం, వాస్తు శిల్పం, అచ్చు యంత్రం, మహిళలు ఆకాంక్షలు, క్రైస్తవ మత సంస్కరణలు, విజ్ఞానశాస్త్రంలో వచ్చిన మార్పులు, సముద్ర మార్గాల అన్వేషణలను ఉప అంశాలుగా మైండ్ మ్యాప్‌ను పూర్తి చేయాలి.




సంస్కృతి అందులోని అంశాలను మరొకసారి విద్యార్థులకు అవగాహన కల్పించుటకు ఒక కృత్యాన్ని నిర్వహించాలి. వారు, వారి తల్లిదండ్రులు, తాతలు మొదలగువారు ధరించే దుస్తులలోని తేడాలను, విద్యార్థుల వీదిలో గల ఇండ్లలో గల తేడాలను, విద్యార్థులు జరుపుకునే వివిధ రకాల సండుగలలో గల తేడాలను, పోలికలను గుర్తింపచేసే కృత్యాన్ని నిర్వహించాలి. కాలనుగుణంగా కుటుంబంలోని వ్యక్తులు ధరించే దుస్తులలో, వారి కట్టడాలలో, పండుగలు జరుపుకునే విధానంలో వచ్చిన మార్పులను వారితో చర్చింపజేయాలి. ఆ తర్వాత 13 నుండి 18వ శతాబ్దంలో యూరప్ యందు వచ్చిన మార్పులను పరిచయం చేయాలి.

ఎ) 'తొలి అధునిక యుగారంభం' అనే పేరును విద్యార్థులచే చదివించాలి. ఇటలీలో పట్టణాల అభివృద్ధిలో వాణిజ్యం ఎలా దోహదం అందనిచో, పండితులు, కళకారులు ఆయా పట్టణాలకు ఎందుకు వలస వచ్చారో తెలియజేయుటకు విద్యార్థులచే చర్చింపజేయాలి. వారి ప్రతిస్పందనలను క్రోడీకరించి యూరప్‌లో ఆధునిక యుగారంభానికి గల కారణాలను వివరిస్తాను.

1. సంస్కృతిలోని కొన్ని అంశాలను పేర్కొనండి?
2. ఆధునిక యుగారంభానికి గల కారణాలను పేర్కొనండి?

పునరుజ్జీవన కాలంలో వివిధ రంగాలలో కృషిచేసిన వ్యక్తులకు సంబంధించిన మరింత సమాచారాన్ని సేకరించుటకు విద్యార్థులను జట్లుగా విభజించాలి. వారు సేకరించిన అంశాలపై చర్చను ఏర్పాటు చేసి, వారి పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించాలి.

SCERT TELANGANA

పునరుజ్జీవనంతో సంబంధంగల వివిధ పటాలను చదివించి విద్యార్థులకు అవగాహన కల్పిస్తాను. ఇటలీ, గ్రీకు, టర్కీ మొదలగు దేశాలకు విద్యార్థులచే రంగులు వేయించాలి. యూరప్ పటంలో రోమ్, జెనీవా, ఫ్లారెన్స్, పారిస్, లండన్ ప్రాంతాలను గుర్తింపజేయాలి.

**బి)** విద్యార్థులు "మానవతావాదం" అనే భావనను చదివి, దానిపై ప్రతిస్పందిస్తారు. అపుడు విద్యార్థులచే తెలుగు, ఇంగ్లీష్, హింది భాషలలో ఉన్న ఏదైనా పాఠ్యాంశాన్ని చదివించి దానిపై వారితో వ్యాఖ్యానింపజేయాలి. విద్యార్థులు తెలుగులో తేలికగా చదివి వ్యాఖ్యానిస్తారు. మిగతా భాషలకు చెందిన అంశాన్ని అంత తేలికగా చదివి, వ్యాఖ్యానించలేరు. ఈ కృత్యంపై వివరణ ఇస్తూ మధ్య యుగంలో వాడుక భాషలకు ఇచ్చిన ప్రాధ్యాన్యతను తెలియజేస్తాను.

**పునరుజ్జీవన కాలంలో ఏయే భాషలలో సాహిత్యం అభివృద్ధి చెందిందో విద్యార్థులు విశ్లేషిస్తారు.**

**సి)** కృత్యం: పట్టికను పూరించుట

| మానవతావాది పేరు | దేశం | సంబంధించిన రంగం | అతను చేసిన కృషి |
|---|---|---|---|
| పెట్రార్చ్ | | | |
| వెల్ల | | | |
| ఎరాస్మస్ | | | |
| మాకియవెల్లి | | | |

## VI. మూల్యాంకనం ::

1. పండితులు పుస్తకాలతో సహా ఇటలీకి ఎందుకు వెళ్లారు?
2. పునరుజ్జీవన కాలంనాటి భాషలు, అవి మాట్లాడే దేశాలను తెలిపే పట్టికను తయారుచేయండి.

| భాష | దేశాలు |
|---|---|
| | |



SCERT TELANGANA

3. అంతకు ముందు కాలాల అధ్యయనాలకు, మానవతావాద అధ్యయనాలకు గల తేడా ఏమిటి? విశ్లేషించండి.

4. ప్రపంచ పటంలో ఇటలీ, నెదర్లాండ్, గ్రీక్ దేశాలను రంగులతో నింపండి.

**బహుళైచ్ఛిక ప్రశ్నలు:**

**1. నీతి నైతికత వంటి వాటి గురించి పట్టించుకోకుండా నిరంకుశ అధికారాన్ని ఎలా సాధించాలో పాలకులకు సలహా ఇచ్చిన గ్రంథం** (1)

1. యువరాజు  2. యుటోపియా
3. రాజ్యం  3. ఫ్రయిజ్ ఆఫ్ ఫలీ

**2. మానవతావాద అధ్యయాల్లో ముఖ్యమైన అంశం** (3)

1. సముద్ర మార్గాల అన్వేషణ  2. మతపరమైన చర్చలకు అవకాశం
3. పురాతన గ్రీకు పుస్తకాలు చదవడం  4. రాజకీయాలకు ప్రాధాన్యం

**3. తొలి మానవతావాది** (2)

1. ఎరాస్మస్  2. పెట్రార్చ్
3. కాన్స్టాంటిన్  4. మాకియవెల్లి

**4. ఈ క్రింది వాటిని జతపరచండి.**

| | | | |
|---|---|---|---|
| ఎ) | అరిస్టాటిల్ | 1. | అరేబియా |
| బి) | ఎరాస్మస్ | 2. | ఇటలీ |
| సి) | పెట్రార్చ్ | 3. | నెదర్లాండ్ |
| డి) | సుల్తాన్ మహ్మద్ | 4. | గ్రీకు |
| | | 5. | టర్కీ |

| | | | | |
|---|---|---|---|---|
| 1. | ఎ–4, | బి–2, | సి–3, | డి–1 |
| 2. | ఎ–2, | బి–3, | సి–5, | డి–1, |
| 3. | ఎ–4, | బి–2, | సి–3, | డి–1 |
| 4. | ఎ–4, | బి–3 | సి–2, | డి–5 |

SCERT TELANGANA

## ఉపాధ్యాయుని వ్యూహాలు

I. పాఠ్యాంశ ప్రకటన

II. మైండ్ మ్యాపింగ్

III. పిల్లల పూర్వజ్ఞానం /అనుభవాను తెలుసుకోవడం

IV. 'సంస్కృతి' పట్ల అవగాహన కల్పించుటకు కన్వర్ సెషన్ (చర్చ)

V. "మానవతావాదం" అనే భావన పట్ల అవగాహన కల్పించుటకు తెలుగు, హిందీ, ఇంగ్లీషు భాషలలో పాఠ్యాంశాలను చదివిస్తాను, వాఖ్యానింపజేస్తాను.

VI. "మానవతావాదం" పేరాను చదివించి దానిపై చెర్చింపజేస్తాను. పట్టికను పూరింపజేస్తాను.

VII. పటంలో పునరుజ్జీవన కాలం నాటి దేశాలను, ప్రాంతాలను యూరప్ పటంలో చదివిస్తాను.

IX. కృత్యాల ఆధారంగా ప్రశ్నలు అడుగుతాను. మూల్యాంకనంలోని ప్రశ్నలకు ఎలా జవాబులు రాయలో అవగాహన కల్పిస్తాను.

---

SCERT TELANGANA

## (హెచ్) "వనరుల ఆధారంగ ప్రాచీన, మధ్యయుగ మరియు ఆధునిక యుగాల మధ్య భేదాలు"

### I. ఉపోద్ఘాతము:

ప్రాచీన, మధ్యయుగ మరియు ఆధునిక యుగాలలో అనేకమైన చారిత్రక మార్పులు చోటుచేసుకొన్నవి. ముఖ్యంగ ఐరోపా ఖండంలో రాజకీయ, ఆర్థిక రంగాలలో వచ్చిన మార్పులతోపాటు శిల్పకళ, చిత్రకళ, వాస్తు మొదలగు కళారంగాలలో వచ్చిన మార్పులను అవగాహన చేసుకొనుటకు మరియు ప్రస్తుత సమాజంపై ఆయా మార్పుల ప్రభావాన్ని విద్యార్థులు సులభంగా అవగాహన చేసుకొనుటకు ఈ బోధనావ్యూహాలు ఎంతో ఉపయోగకరమైనవి మరియు చారిత్రక కాల విభజనకు గల కారణాలను విద్యార్థులు సులభంగా అవగాహన చేసుకొనుటకు కూడా వ్యూహాలు దోహదపడతాయి.

### II. ఆశించిన అభ్యసన ఫలితాలు:

1. పురాతన యుగం యొక్క లక్షణాలను వివరిస్తారు.
2. మధ్యయుగంనాటి భూస్వామ్య విధానాన్ని విశ్లేషిస్తారు.
3. మధ్యయుగానికి మరియు ఆధునిక యుగానికి మధ్య కుల, మత, రాజకీయ భేదాలను తెలుపుతారు.
4. ఆధునికి కాలం నాటి కళాకారుల ఆలోచనా సరళిని అభినందిస్తారు.
5. ప్రపంచ పటంలో వివిధ ఐరోపా దేశాలను గుర్తించగలుగుతారు.

### III. విద్యార్థుల పూర్వ జ్ఞానం/ అనుభవాలు:

విద్యార్థులు చారిత్రక కట్టడాలు, పురాతన ఆలయాలను సందర్శించి ఉండడం వలన ప్రాచీన చిత్రకళ, శిల్పకళ, భవన నిర్మాణం గురించి తెలుసుకొని ఉంటారు. మతపరమైన కొన్ని సాంప్రదాయాలు మరియు విజ్ఞానశాస్త్రంలోని కొన్ని ఆవిష్కరణలు తెలిసి ఉంటాయి. క్రింది తరగతులలో ఐరోపాలోని భూస్వామ్య వ్యవస్థ గురించి కొంత తెలుసుకొని ఉంటారు. ప్రస్తుత జీవన శైలిలో వచ్చిన మార్పులను గమనిస్తూ ఉంటారు.

### IV. ఉపాధ్యాయుల బోధనా వ్యూహాల ప్రణాళిక:

1. మధ్యయుగ మరియు ఆధునిక యుగానికి సంబంధించిన ఐరోపాలోని కొన్ని భవన నిర్మాణాలను, శిల్పకళ, చిత్రకళలకు సంబంధించిన కొన్ని వీడియో క్లిప్పింగ్‌లను చూపించడం.
2. చదువుట-ప్రతిస్పందించుట ద్వారా విద్యార్థులు తెలుసుకున్న విషయాలను మైండ్ మ్యాపింగ్ ద్వారా రాబట్టడం.
3. విద్యార్థులచే వివిధ పాత్రలను అనుకరింపజేయడం (రోల్ ప్లే).
4. ప్రపంచ పటంలో యూరప్‌లోని దేశాలను గుర్తింపజేయడం.



SCERT TELANGANA

## VI. విద్యార్థుల అభ్యసన అనుభవాలు :

1. ఐరోపాకు సంబంధించి మధ్యయుగ, ఆధునిక యుగాల శిల్పకళ, చిత్రకళల వీడియో క్లిప్పింగ్‌లు చూసిన విద్యార్థులు ఉపాధ్యాయుని ప్రశ్నలకు సమాధానలు ఇస్తారు.

ఉదా: మధ్యయుగ ఆధునిక యుగాల చిత్రకళలోని బేధాలను తెల్పండి అని ఉపాధ్యాయుడు అడిగిన ప్రశ్నకు ఒక విద్యార్థి మధ్యయుగంలో చిత్రకళలో మతపర అంశాలుగలవని ఆధునిక యుగ చిత్రకళలో వ్యక్తి ఆలోచనలు, సమాజానికి సంబంధించిన అంశాలు గలవని చెప్తాడు. ఇతర విద్యార్థులు వారు గమనించిన ఇతర విషయాలు చెప్తారు.

2. విద్యార్థులు పాఠ్యాంశాన్ని చదివిన తర్వాత 5 జట్లుగా విభజించబడుతారు. వారిని భూస్వామ్య వ్యవస్థ లక్షణాలను చర్చించి రాయమని చెప్పగా ఒక గ్రూపువారు భూస్వాములు భూమి అంతటిపై ఆధిపత్యం కలిగి ఉండేవారని, భూమిని రైతులకు కౌలుకు ఇచ్చేవారని రాస్తారు. మరో గ్రూపువారు భూస్వాములకు పాలనాధికారాలు ఉండేవని వారికి సొంత సైన్యం ఉండేదని, వారు "యుద్ధ ప్రభువులు"గా కూడా పిలువబడేవారని రాస్తారు. ఆవిధంగా అన్ని గ్రూపులవారు రాసిన అంశాలను విద్యార్థులు తరగతిగదిలో ప్రదర్శిస్తారు.

3. విద్యార్థులు పోప్, బిషప్‌ల పాత్రలను అనుకరించడం ద్వారా వారి గురించి ఉపాధ్యాయుడు అడిగే ప్రశ్నలకు విద్యార్థులు సమాధానాలిస్తారు.

ఉదా: సమాజంపై పోప్ ప్రభావం ఎలా ఉండేది? అని అడిగినపుడు మధ్యయుగంలో పోప్, ప్రజలు సొంత ఆలోచనలు కలిగి ఉండరాదని, క్రైస్తవ మతం సూచించినట్లుగానే ఆలోచించాలని చెప్తారు. విద్యార్థులు వివిధ రకాల సమాధానాలను ఇస్తారు.

4. విద్యార్థులను జట్లుగా విభజించి ఒక్కో జట్టుకు ఐరోపాలోని కొన్ని దేశాలను కేటాయించి అట్లాస్‌లో చూసి తెలుసుకోమనడం జరుగుతుంది. తర్వాత విద్యార్థులు వివిధ దేశాలను ఔట్‌లైన్ పటంలో గుర్తిస్తారు.

## V. విద్యార్థుల అభ్యసన అనుభవాలు :

1. క్రింది పట్టికను పరిశీలించి సమాధానాలు రాయండి.

| అంశం | పురాతనయుగం | మధ్యయుగం | ఆధునికయుగం |
|---|---|---|---|
| కాలం | క్రీ॥శ. 400 వరకు | క్రీ॥శ. 400-1300 | క్రీ॥శ. 1300 నుండి నేటి వరకు |
| కళలు | చుట్టూ ఉన్న మనుషులకు, సమాజానికి ప్రాధాన్యం | మత విశ్వాసాలకు, మతపర అంశాలకు ప్రాధాన్యం | వ్యక్తి ఆలోచనలకు, భావాలకు, ప్రకృతికి ప్రాధ్యాన్యం |
| పాలకులు | రోమన్ సామ్రాజ్యం | భూస్వాములు | ఆధునిక రాజ్యాలు |

SCERT TELANGANA

అ) ఫ్యూడలిజం ప్రబలిన కాలం ఏది?

ఆ) కళారంగంలో మధ్యయుగానికి, ఆధునిక యుగానికి తేడా ఏమి?

**VII. మూల్యాంకనం :**

1. రాజకీయ, మత విషయాలలో ఆధునిక యుగంలో వచ్చిన మార్పులు వివరించండి.

2. భూస్వామ్య వ్యవస్థ లక్షణాలను విశ్లేషించండి.

3. ఆధునికయుగ ఐరోపా కళాకారుల ఆలోచనా సరళిని అభినందించండి.

4. ఐరోపాలో కళారంగంలో ఏర్పడిన నూతన శైలి నేటి ఆధునిక ఆలోచనా విధానానికి ఎలా దోహదం చేసింది?

5. ప్రపంచ పటంలో ఇటలీ, నెదర్లాండ్, ఇంగ్లాండ్, స్పెయిన్ దేశాలను గుర్తించండి.

6. మధ్యయుగంలో ఐరోపాలో రాజకీయ అధికారం వీరి చేతిలో ఉండేది. ( )

ఎ. రాజులు బి. చక్రవర్తులు

సి. భూస్వాములు డి. సైన్యం

7. క్రింది వాటిలో మధ్యయుగం లక్షణం కానిది. ( )

ఎ. వాణిజ్యం బి. పెద్ద సామ్రాజ్యాలు లేకపోవడం

సి. నగరాలు క్షీణించడం డి. భూస్వామ్య వ్యవస్థ

---

SCERT TELANGANA

## I. Identifies the different social evils prevailng in the society, its reasons, effects, Prohibition acts and solutions for its removal.

Students of the present day classroom, are the future citizens of the society. Keeping this point of view in mind, we as a teacher has a very important role to play as it is our duty to make our students the good citizens of the society. To make this possible we have to bring awareness among the students about the social evils that are prevailing in our society. These evils are not good for the healthy growth of the society. Our Role as a teacher is very important here as we are not only going to bring the awareness about the issues,but we are also going to make our students capable enough to generalise the reasons, its effects and the solutions for solving these problems. So it is important for the teachers to move away from the traditional methods of teaching to some innovative methods. Making the students involve in the issues related to the society will encourage the higher order and critical thinking among the students.

Here is the exemplar that created to help you to make your students have an understanding of the social evils and achieve the below mention learning outcome through various activities along with assessment. This exemplar develops critical thinking among the students which will help in accomplishing this particular learning outcome but other learning outcomes as well.

**Introduction:**

The teacher will try to stimulate the critical thinking skills by discussing with the students about the social evils and based on their responses the teacher gets an idea about the pupils knowledge on the social evils.

The teacher writes the word Social Evils on the blackboard and ask the students to list out the various social evils prevailing in the society.

The teacher encourages the child to share their experiences related to the various social evils that they have come across in their surroundings. The students will actively narrate the incidents that they have viewed.

The teachers will use some handouts showing the pictures of the different social evils. The teacher should also encourage the students to collect some articles related

to their topic from newspapers, magazines, etc.

The teacher encourages the students to do the survey and collect the data of the particular social evil and discusses the same in the classroom.



SCERT TELANGANA

## II. Expected outcomes:

i) Child gets the knowledge about the social evils prevailing in the society.

ii) The child gives the reasons for the chid marriages

iii) The child gets the awareness about the effects of the child marriages.

iv) The child sensitizes about the helpline centre to be approached in the times of need.

v) The child appreciates the help of the government in the eradication of the social evils.

vi) The child collects the data related to the child marriages in their locality.

Vii) The child gathers the information about the states in India having the more number of child marriages and the reasons for it.

Viii) The child gets awareness about the ill effects of the child marriages both on the girl and the boy.

## III. Prior Knowledge:

The teacher encourages the child to share their experiences related to the various social evils that they have come across in their surroundings. The students will actively narrate the incidents that they have viewed. The teacher encourages the students to find out the health conditions of such victims. The problems faced by them due to the early marriage. The reasons for the early marriage. The victims life in the present times. They enquire about the victim's willingness during the time of her marriage. The teacher tries to check the students knowledge related to the laws and acts prepared by the governement for the prohibition of the various social evils.

## IV. Prior Planning by the teacher:

Based on the prior knowledge of the students the teacher plans the strategies to be followed to make the concept more effective, fruitful and result oriented in the class room. The following are some of the strategies planned for the topic related to the child marriage here.

i) Discussion

ii) Narration

iii) Data Collection / survey

iv) Reading and reflections

v) Dramatisation.

vi) linking the topic to be taught in the classroom with their real life situations.

## V. Learning Experience of the students:

The teacher asks the students about the social evils in their locality. The students answers as per their knowledge.

SCERT TELANGANA

The teacher asks the students the meaning of the social evil. The student tries to answer as per their knowledge.

The teacher explains anything/ activity that harms the society are called social evils.

The teacher lists out some of the social evils with the help of the students as follows.

i) dowry

ii) domestic violence

iii) restricting the girls education

iv) early marriages

v) superstitions

vi) problems of widow

The teacher asks the students to share their experiences related to social evils in their locality and pupils will share their experiences.

Than the teacher declares that we are going to discuss about the “child marriages”.

The teacher asks what is a child marriage?

The children replies as per their level of knowledge.

The teacher than explains that If the marriage is held between any two people of which either one or both the parties is a child/ underage is treated as a child marriage.

The teacher asks the students to draw the mind maps in their books about the child marriages.

The teacher then draws the mind map on the board based on the reflections of the students.

The teacher discusses the reasons for the child marriages and the pupil tries to share their experiences.

Student named Rama shares her experience that a girl in her neighbourhood got married at the age of 13 as her parents didn’t want her to study.

Student 2 named Sujatha shares that one of her relative got married at the early age as her parents said that the boy was well settled and they may not get such a good match in the future.

Student 3 named Sirisha narrated an incident where in the girl in her locality got married at an early age as the parents worried about her security.

Likewise many students gets involved and shares their experiences thus involving all the students in the discussion.

Than the teacher asks the students whether the person can get married at an early ages thus provoking their thought process.

SCERT TELANGANA

The students answers that it is not correct to get married at an early age as it effects the health of the girl.

The teacher chalks out the following effects of the child marriages.

i) underage pregnancy

ii) increased abortions

iii) weakness among the girls

iv) premature births

v) death of mothers while delivering or the post delivery.

Here again the students narrates the incident that has taken place in their locality. One student narrates that the girl in her relation who got married at an early age became mother at an early age but child born was very weak and even the mother was weak resulting in hospitilisation of both the mother and the child.

Another student narrates that the girl in her neighbourhood had an abortion due to weakness.

Than teacher asks the students to share their views about the ideal age for marriage.

The student answers that an ideal age for boys to get married is 21 and 18 for girls.

Teacher appreciates the students as they answered correct and asks them about the sources of this correct information.

The students had an idea about the ideal age through television and papers.

Teacher asks what if some one gets married before the prescribed age.

The students tells that person will be punished.

Teacher asks why should the person be punished.

The student answers that as it is against the laws.

The teacher asks who made the laws and why have they made the laws?

The student answers that the laws are made by the government for the betterment of the boys and girls.

The teacher introduces the Prohibition of Child Marriage Act, 2006.

According to this act if a male, has not completed 21 years of age, and if a female, has not completed 18 years of age cannot be forced to get married.

Teacher asks students what should the child do if they themselves or anyone is facing that problem.

The child replies that he should inform the parents/ sarpanch/ elders/ teachers/ policeman, etc.

The teacher then asks about the punishment for such acts.

The students reply that they will put in jail.

SCERT TELANGANA

The teacher than explains that if a male of 21 years of age marries an underage girl, he shall be punished for two years imprisonment and / or a fine which may extend upto Rs. 1 lakh.

The same punishment is given to the person who performs, conducts or directs a child marriage under the Prohibition of the child marriages act, 2006.

If the marriage is voided, the girl should be paid maintenance by the male upto the age of her 18 years or upto the times she gets married. If the male is minor, the maintenance to be paid by his parents.

The government will take care of the children whose marriage is cancelled.

The dowry and gifts are to be returned after the cancellation of the marriage.

The teacher also give their students the awareness about the helplines they can approach in the times of need and makes them to put it on the noticeboard of their classroom, school and even in their locality to bring awareness among the community.

The following are the helpline centres

i) the child help line number – 1098

ii) Bhumika help line number – 1800 425 2908.

The teacher asks the students to work with a partner to brainstorm examples of child marriages, its reasons, effects, Acts, helpline numbers and any other information.

A final effort is made by the teacher to relate the topic to the students lives by asking them to tell about the reasons, effects, acts and helpline for the Prohibition of the child marriages.

**VI. Planning for the Activity:**

The children will try to collect the data to know whether the child marriages are increasing or decreasing.

**VII. Assessment:**

1. Prepare a pamphlete about the prohibition of child marriages.
2. What are the steps taken by the government for the prohibition of child marriages?
3. Write the consequences of the child marriages.
4. what are reason for the child marriages?

---

SCERT TELANGANA

# 4

# శిక్షణా కార్యక్రమం అనంతరం పాఠశాల సాంఘికశాస్త్ర తరగతి గదిలో జరగాల్సిన కార్యక్రమాలు

1 ప్రతి ఉపాధ్యాయుడు బోధించ బోయే పాఠ్యాంశం ద్వారా పిల్లల్లో ఆశించే “అభ్యసన ఫలితాల”ను రాసుకోవాలి (గుర్తించాలి).

2. గుర్తించిన అభ్యసన ఫలితాలను విద్యార్థులలో సాధించుట కొరకు ఉపాధ్యాయుడు వ్యూహాలను రూపొందించుకోవాలి.

3. రూపొందించుకున్న వ్యూహాలను తరగతిగదిలో అమలుపరచుట ద్వారా విద్యార్థులలో అభ్యసనా ఫలితాలను పెంపొందించుకోవాలి.

4. అభ్యసనా ఫలితాలు పిల్లల్లో పెంపొందాయో లేదో తెలుసుకొనుటకు ప్రభావవంతమైన మూల్యాంకనం చేయాలి.

5. ఇప్పటికే వ్రాసియున్నటువంటి పాఠ్యప్రణాళికలు (Lesson plan)లో విద్యార్థుల అభ్యసనానుభవాలను, ఉపాధ్యాయుని ప్రతిస్పందనలను నమోదు చేయాలి.

6. తరగతి గదిలో పిల్లలు కృత్యాలు చూస్తూ కనిపించాలి.

7. అందులో అనుగుణంగా బోధనా వ్యూహాలను ఉపాధ్యాయులు రూపొందించుకొని తరగతిగదిలో అమలుపరచాలి.

8. పాఠ్యపుస్తకంలోని గ్రాఫ్‌లు, పట్టికలను విశ్లేషించి నివేదికలు రాయాలి.

9. పాఠ్యపుస్తకంలోని blank tables పూరించబడి ఉండాలి.

10. తరచుగా మానిటరింగ్ జరుగుతుండాలి. దీనివల్ల మంచి ఉపాధ్యాయులు గుర్తింపబడతారు. దీని ద్వారా మిగిలినవారు ప్రేరణ పొందుతారు.

SCERT TELANGANA

# రాష్ట్ర విద్యా పరిశోధన, శిక్షణా సంస్థ, హైదరాబాదు

## పాఠశాల విద్యాశాఖ, తెలంగాణ రాష్ట్రం

### - తప్పనిసరి బోధనాంశంగా తెలుగు అమలు -

తెలంగాణ సుందరమైన ప్రదేశం. భౌగోళికంగా సుసంపన్నమైన ప్రాంతం. నదులు, కొండలు, అడవులు, చెరువులు, వాగులు, నల్ల, ఎర్ర రేగడి భూములు, గనులు, ఖనిజాలతో విలసిల్లుతున్న ప్రాంతం. ఉత్తరాన గోదావరీ నది, దక్షిణాన కృష్ణానది, సహజ సరిహద్దులుగా నెలకొని ఉన్న ప్రాంతం. గోదావరినానుకొని దండకారణ్యం, కృష్ణనానుకొని నల్లమల్ల అడవులు సహజ సంపద నిలయాలుగా ఉన్నవి. భౌగోళికంగా ఎన్నో అనుకూలతలు, వనరులు ఉన్న ప్రదేశం కావటంవల్ల ఇక్కడ ఎన్నో జాతుల వాళ్ళు వేల సంవత్సరాలుగా నివసిస్తున్నారు. వీరిలో గోండులు ఒకరు. తాము మూలపురుషులుగా భావించి పూజించే వారిలోని 'తెలింగం'ను తెలుగు జాతి మూలపురుషుడని ఆరుద్ర భావించాడు. స్థానికంగా ప్రాచీనకాలం నుంచి 'తలైంగ్' జాతివారు నివసించారని, 'తలైంగ్'లు నివసించినందువల్లనే 'తిలింగ, తెలుంగు' పదాలు వచ్చాయని, వారు మాట్లాడే భాష 'తెలుగు' అని, ఆ జాతి 'తెలుగు' అని ఖండవల్లి సోదరులు భావించారు. మార్కండేయ, వాయు పురాణాల్లో 'తిలింగ' ప్రస్తావన ఉన్నది. గ్రీకు శాస్త్రజ్ఞుడు 'టాలెమి' తన యాత్రా చరిత్రలో 'టిలింగాన్' పదాన్ని పేర్కొన్నాడు. ఈ 'తిలింగ' శబ్దమే 'తెలుగు' శబ్దానికి మూలం. 'తెలుంగు', 'గణం' కలిసి తెలంగాణగా మారినట్లు భావించవచ్చు. మెదక్ జిల్లాలోని తెల్లాపూర్‌లో బయటపడిన క్రీ॥శ॥1417 నాటి శాసనంలో 'తెలంగాణ' పదం ప్రయోగించబడింది. అనంతర కాలంలో, వ్యవహారాల్లో 'తెలంగాణ' పదం విస్తృత ప్రచారంలోకి వచ్చింది. ఇక్కడి ప్రజల భాష తెలుగు. తెలుగు మాట్లాడే వారుండే ప్రాంతం కాబట్టే ఇది 'తెలంగాణ' అని అంటున్నారు.

భాష కేవలం భావ వినిమయ సాధనం అనేది ప్రాథమిక భావన. భాష పరిధి చాలా విస్తృతమైంది. మన భౌతిక వాతావరణం, చరిత్ర, ఆర్థిక, రాజకీయ, సామాజిక ప్రత్యేకతలు, సంస్కృతి, సంప్రదాయాలు, వారసత్వం, ఉజ్జ్వల స్మృతులు భాషలో నిక్షిప్తమై ఉంటాయి. ఒక్క మాటలో చెప్పాలంటే ఒక జాతి ఆత్మ ఆ జాతి భాషలో ప్రతిబింబిస్తుంది.

తెలంగాణ ప్రజలు వ్యవహరించే తెలుగు విశేషమైంది. ఎన్నో ప్రత్యేకతలు కలిగి ఉన్నది. లయబద్ధంగా ఉండడంవల్ల, దృతాత్మకంగా ఉచ్చరించడంవల్ల వినసొంపుగా ఉంటుంది. జీవితానుభవాలలో వికసించిన సామెతలు, జాతీయాలు, పలుకుబడులు సహజంగానే ఇమిడి ఉండడంవల్ల అర్థవంతమై అలరిస్తున్నది. సహజత్వం, సరళత్వంతోపాటు సృజనాత్మకంగా సాగిపోతున్నది. భావాలను ప్రసన్నంగా వ్యక్తంచేసే పద్ధతివల్ల 'జాను తెనుగు' గా ప్రశంసలందుకున్నది. కమ్మని ధ్వనులకు, కమనీయ అలంకారాలకు నెలవైన భాష. జానపద గీతాలకైనా, పద్యకావ్యాలకైనా, అలవోకగా ఒదిగిపోయే అందమైన భాష. సంస్కృత, ఉర్దూ, పారశీ, అరబ్బీ, ఆంగ్ల, హిందీ పదాలను కలుపుకొని పదవిస్తృతి సాధించి విశాలతత్వంతో కొత్త సొబగులను అద్దుకొని పురోగమిస్తున్న భాష.

ఎన్నో సాహితీ ప్రక్రియలకు పురుడుపోసుకున్న ప్రాంతం తెలంగాణ. తొలికందం, ద్విపద, సీసం, శతకం, దేశీపురాణం, అచ్చతెనుగు కావ్యం, యక్షగానం, పాట-గేయం వంటి సాహితీ ప్రక్రియలు తెలంగాణ కవుల కలాల నుండి జాలువారినవే! వేల సంవత్సరాల చరిత్ర కలిగి ఉన్నది కాబట్టే 'తెలుగు'కు ప్రాచీన హోదా గూడా లభించింది. భారతదేశంలో అత్యధికులు మాట్లాడే భాషల్లో తెలుగు 4వ స్థానంలో ఉన్నది.

తెలుగు ఇక్కడి వారికి మాతృభాష. ఇతరులకు తమ అవసరాలను తీర్చే ప్రాంతీయ భాష. తెలుగును అభ్యసించడం వ్యక్తిగత, సామాజిక అవసరం. ఎవరైనా తమ మాతృభాషలోనే ఆలోచిస్తారు. అతి సున్నిత భావాలనైన మాతృభాషలో వ్యక్తంచేసినంత ప్రభావవంతంగా ఇంకే భాషలోనూ చేయలేరు. ఏ మాధ్యమంలో చదువుతున్నప్పటికీ మాతృభాషలో అర్థం చేసుకొని, అవసరమైన సందర్భాలలో ఇతర భాషలోకి అనువదించుకొని వ్యక్తం చేస్తారు. తెలుగు మాతృభాషకానివారు తెలంగాణ రాష్ట్రంలో తెలుగు నేర్చుకోవడంవల్ల తమ దైనందిన వ్యవహారాలను సమర్థంగా నిర్వహించుకోగలుగుతారు. ఇక్కడి ప్రజలతో మమేకం కావడంలో, మానవ సంబంధాలు ఏర్పరచుకోవడంలో, తెలంగాణ ప్రజల సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలను అర్థం చేసుకోవడం తెలుగేతరులకు ఒక సామాజిక అవసరం. అందుకే తమ మాతృభాషతో పాటు తెలుగును నేర్చుకోవడం వారికి అత్యవసరంగా మారింది. అట్లాగే ఒకటి కంటే ఎక్కువ భాషలు నేర్చుకొనే సత్తా కూడా పిల్లలకుందని, ఎన్ని ఎక్కువ భాషలు నేర్చుకొంటే, అది వారి విజ్ఞాన పరిధిని అంత విస్తృతపరుస్తుందని, ఆయా భాషలపట్ల సున్నితత్త్వము, గౌరవభావం, సహనం, విశ్లేషణ, సృజనాత్మక వంటివి వ్యక్తుల్లో వృద్ధిచెందుతాయని భాషావేత్తలు పేర్కొన్నారు.

దురదృష్టవశాత్తు ఈ మధ్యకాలంలో తెలుగు మాట్లాడేవారి సంఖ్య తగ్గుతున్నందని UNESCO, ప్రసారమాధ్యమాలు పేర్కొనడం గమనార్హం. ఆంగ్ల మాధ్యమాల మోజులో తెలుగు అభ్యసనం నిర్లక్ష్యానికి, న్యూనతకు లోనౌతున్నది. దీనివల్ల మన భాష, సాహిత్యం, చరిత్ర, సంస్కృతి. సంప్రదాయాలకు దూరమయ్యే ప్రమాదం వాటిల్లుతున్నది. ఈ పరిస్థితిని అధిగమించి 'తెలుగు'ను ప్రతి ఒక్కరూ అభ్యసించేలా చేయడం తక్షణావసరంగా మారింది.

ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవనీయులు శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారు తెలంగాణ రాష్ట్రంలోని విద్యార్థులందరూ తప్పనిసరిగా తెలుగును ఒక సబ్జక్టుగా చదువాలని, దీనికి చట్టాన్ని రూపొందిస్తామని 2017 డిసెంబర్‌లో నిర్వహించిన ప్రపంచ తెలుగు మహాసభల ప్రారంభ, ముగింపు సమావేశాల్లో ప్రకటించి తన భాషాభిమానాన్ని చాటారు. ఇందుకోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 213, తేది : 31-10-17 ద్వారా ఒక కమిటీని నియమించింది. కమిటీ సభ్యులు పంజాబ్, ఢిల్లీ, తమిళనాడు, కర్నాటక వంటి రాష్ట్రాలతోపాటు, సి.బి.యస్..ఇ., ఐ.సి.ఎస్.ఇ., కేంద్రీయ విద్యాలయాలు వంటి సంస్థలను సందర్శించి భాషా వినియోగం, వివిధ భాషల అభ్యసనం, అమలుతీరు తెన్నులను క్షుణ్ణంగా అధ్యయనం చేసి ప్రభుత్వానికి నివేదిక సమర్పించారు.

గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ నివేదికను పరిశీలించి, చర్చించి ఒకటవ తరగతి నుండి 10వ తరగతి వరకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని యాజమాన్యాలు, అన్ని మాధ్యమాలకు చెందిన పాఠశాలల్లో 'తెలుగు'ను తప్పనిసరి బోధనాంశంగా 2018-19 విద్యా సంవత్సరం నుండి అమలు చేయడానికి చట్టాన్ని రూపొందించాలని నిర్ణయం తీసుకొన్నారు. ఇందుకనుగుణంగా 2018 మార్చ్ మాసంలో జరిగిన శాసన సభ, శాసన మండలి సమావేశాల్లో బిల్లును ప్రవేశపెట్టారు. తేది : 30-03-2018 రోజునాడు "Act No.10 of 2018" గా తెలంగాణ రాష్ట్రంలో తెలుగును బోధించడం, నేర్చుకోవడం తప్పనిసరి (Teaching and Learning Telugu Language At Compulsory in the State of Telangana) అనే పేరుతో చట్టం రూపొందింది.

చట్టంలోని అంశాలను అమలుపర్చుటకు అవసరమైన వివరణలు, విధివిధానాలు, వివిధ అంశాలతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ప్రభుత్వ ఉత్తర్వు 15ను తేది : 01-06-2018 రోజునాడు విడుదల చేసింది. ఇందుకనుగుణంగా తెలంగాణ రాష్ట్రంలోని అన్ని యాజమాన్యాలు, అన్ని మాధ్యమాలకు చెందిన పాఠశాలల్లో 2018-19 విద్యా సంవత్సరం నుండి తెలుగును విధిగా నేర్పాలని, విద్యార్థులు నేర్చుకోవాలని తెలుపుతూ పాఠశాల విద్యాశాఖ, తేది : 29-06-2018 రోజున ఉత్తర్వులను జారీ చేసింది.

SCERT TELANGANA

పాఠశాలలో తప్పనిసరి బోధనాంశంగా తెలుగును బోధించడం, నేర్చుకోవడం గురించి రూపొందించిన చట్టం 10, తేది : 30-03-2018, ప్రభుత్వ ఉత్తర్వు 15, తేది : 01-06-2018లోని ముఖ్యాంశాలు.

- తెలంగాణ రాష్ట్రంలోని అన్ని యాజమాన్యాలు అనగా రాష్ట్ర ప్రభుత్వ అధీనంలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్, మండల పరిషత్ పాఠశాలలు, రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపుపొందిన ప్రైవేటు పాఠశాలలు, ఎయిడెడ్ పాఠశాలలు, సి.బి.యస్.ఇ., ఐ.సి.ఎస్.ఇ., ఐ.బి. సంస్థలకు అనుబంధంగా నడిచే అన్ని రకాల పాఠశాలల్లో 2018-19 విద్యా సంవత్సరం నుండి తెలుగును తప్పనిసరి బోధనాంశంగా అమలుపరుస్తారు.
- మన రాష్ట్రంలోని రాష్ట్ర ప్రభుత్వ అధీనంలోని తెలుగు, ఆంగ్ల మాధ్యమ పాఠశాలల్లో తెలుగు ఇప్పటికే అమలులో ఉన్నది. ఐతే ఇతర మాధ్యమ పాఠశాలల్లో అనగా ఉర్దూ, హింది, కన్నడ, తమిళం, బెంగాలి, మరాఠీ మాధ్యమ పాఠశాలల్లో, సి.బి.యస్.ఇ., ఐ.సి.ఎస్.ఇ., ఐ.బి.పాఠశాలల్లో కూడా తెలుగును నేర్పడాన్ని దశల వారీగా అమలుపరుస్తారు. అనగా ఇప్పటివరకు తెలుగును అమలుచేయని పాఠశాలల్లో 2018-19 విద్యా సంవత్సరంలో ఒకటవ తరగతితో ప్రాథమిక స్థాయిలో ప్రారంభించి సంవత్సరానికి ఒక తరగతి చొప్పున విస్తరిస్తారు. అట్లాగే ఉన్నత పాఠశాలల్లో 2018-19 విద్యా సంవత్సరంలో 6వ తరగతితో ప్రారంభించి ఒక్కో సంవత్సరానికి ఒక తరగతి చొప్పున విస్తరిస్తారు.

| అమలు సం॥ | ప్రాథమిక స్థాయి | ఉన్నత స్థాయి |
|---|---|---|
| 2018-19 | 1వ తరగతి | 6వ తరగతి |
| 2019-20 | 1, 2వ తరగతి | 6, 7వ తరగతి |
| 2020-21 | 1, 2, 3వ తరగతి | 6, 7, 8వ తరగతి |
| 2021-22 | 1, 2, 3, 4వ తరగతి | 6, 7, 8, 9వ తరగతి |
| 2022-23 | 1, 2, 3, 4, 5వ తరగతి | 6, 7, 8, 9, 10వ తరగతి |

- ఇతర మాధ్యమ పాఠశాలల్లో తెలుగు బోధించడానికి ఉపాధ్యాయులను లేదా విద్యావాలంటీర్లను ప్రభుత్వం నియమిస్తుంది.
- ఏ పాఠశాలలోనైనా రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ రూపొందించిన తెలుగు వాచకాలనే వినియోగించాలి. ఇందుకోసం 2018-19 విద్యా సంవత్సరంలో ఇతర మాధ్యమ పాఠశాలల విద్యార్థులు తెలుగు నేర్చుకోవడానికి 6వ తరగతి తెలుగు పాఠ్యపుస్తకాలు రూపొందించారు.
- ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 17, తేది : 14-05-2014 ప్రకారం నిరంతర సమగ్ర మూల్యాంకనాన్ని తెలుగు భాష కోసం నిర్వహించాలి. 10వ తరగతిలో ప్రభుత్వం నిర్దేశించిన కనీస ఉత్తీర్ణత మార్కులను పొందాల్సి ఉంటుంది.
- తెలుగు, ఆంగ్ల మాధ్యమ ప్రాథమిక పాఠశాలల్లో తెలుగుతోపాటు ఆంగ్లాన్ని అభ్యసిస్తారు నేర్చుకొంటారు. ఇది గతంలోవలె కొనసాగుతుంది. ఐతే ఇతర మాధ్యమాలు అనగా ఉర్దూ, హిందీ, బెంగాలి, తమిళం కన్నడ, మరాఠి మాధ్యమ పాఠశాలల్లో ఇప్పటి వరకు వారి మాతృభాష, ఆంగ్లాన్ని మాత్రమే నేర్చుకొంటున్నారు. 2018-19 విద్యా సంవత్సరం నుండి తెలుగును కూడా తప్పనిసరిగా బోధించాలి. విద్యార్థులు నేర్చుకోవాలి.
- అట్లాగే ఉన్నత పాఠశాలల్లో ఇప్పటికే తెలుగు, ఆంగ్ల మాధ్యమ పాఠశాలల్లో తెలుగును నేర్చుకొంటున్నారు. ఇది ఇలాగే కొనసాగుతుంది. ఐతే ఇతర మాధ్యమ పాఠశాలల్లో 2018-19 విద్యా సంవత్సరం నుండి తెలుగు, ఆంగ్లం భాషలతోపాటు తృతీయ భాషగా హిందీ / ఉర్దూ / సంస్కృతం / వారి మాతృభాషలలో ఏదైనా ఒక దానిని కూడా నేర్చుకోవచ్చు.

SCERT TELANGANA

- సి.బి.ఎస్.ఇ., ఐ.సి.ఎస్.ఇ., ఐ.బి. పాఠశాలలో ప్రాథమిక స్థాయిలో రెండు భాషలనే నేర్చుకొంటారు. దీంట్లో ఆంగ్లం తప్పనిసరి. ఐతే ద్వితీయ భాషగా తెలుగు నేర్చుకొనే అవకాశమున్నది. కాని తప్పని సరికాదు. కాబట్టి చట్టం వల్ల తప్పనిసరిగా తెలుగును నేర్చుకోవాల్సి ఉంటుంది. వారి మాతృభాషను తృతీయ భాషగా నేర్చుకోవచ్చు.

- ఐదవ తరగతి వరకు తెలుగు చదువకుండా 6వ తరగతిలో ప్రవేశించిన విద్యార్థుల కోసం సరళమైన తెలుగు వాచకాలను చదువడం, రాయడం, చేయగలిగేలా రూపొందించారు. 5వ తరగతి వరకు తెలుగు చదివిన వారికి 6వ తరగతిలో సాధారణ తెలుగు వాచకం 'నవ వసంతం'ను వినియోగించాలి. 1వ తరగతిలో కూడా తెలుగు, ఆంగ్ల మాధ్యమ పాఠశాలల్లో సాధారణ తెలుగువాచకం జాబిలి-1 ని, ఇతర మాధ్యమాలలో 'తేనెపలుకులు'-1 సరళమైన తెలుగు వాచకాన్ని వినియోగించాలి.

- ఎవరైనా పిల్లలు 7వ తరగతి వరకు తెలుగు చదువకుండా '8' వ తరగతిలో లేదా ఆపై తరగతుల్లో మన రాష్ట్రంలో విద్యను అభ్యసించడానికి పాఠశాలల్లో ప్రవేశం పొందితే వారు 'తెలుగు' నేర్చుకోవడాన్ని మినహాయింపునిస్తారు. అయితే దీనికి సంబంధిత జిల్లా విద్యాధికారి ద్వారా సంచాలకులు, పాఠశాల విద్యాశాఖ గారికి దరఖాస్తు సమర్పించి మినహాయింపు పొందాల్సి ఉంటుంది.

## చట్ట ఉల్లంఘన - చేపట్టే చర్యలు

- "తెలుగు తప్పనిసరి చట్టాన్ని" ఉల్లంఘించడం అంటే...
  - ఎ) తెలుగును తప్పనిసరి సబ్జక్టుగా బోధించకపోవడం.
  - బి) తెలుగు భాషోపాధ్యాయుడిని / బోధకుడిని తెలుగును బోధించడానికి కేటాయించకపోవడం.
  - సి) రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ప్రభుత్వ తెలుగు పాఠ్యపుస్తకాలను వినియోగించకపోవడం.
  - డి) చట్టంలో పేర్కొన్న ఇతర నియమాలను పాటించకపోవడం. (Act No.10 off 2018 జి.వో.నెం.15, తేది : 01-06-2018)

- పైన తెల్పిన విధంగా ఏదైనా ప్రైవేటు యాజమాన్యానికి చెందిన పాఠశాలలు తెలుగును తప్పనిసరి బోధనాంశంగా అమలుచేయడంలో విఫలమైతే చట్టాన్ని ఉల్లంఘించినట్లుగా భావిస్తారు. ఈ సందర్భంలో కింది చర్యలు చేపడతారు. అవి :
  - ఏదైనా పాఠశాలలో తెలుగు అమలుతీరు చట్టాన్ని ఉల్లంఘించినట్లు దృష్టికివస్తే జిల్లా విద్యాధికారి నోటీసు జారీ చేస్తాడు. దీనికి సంబంధిత యాజమాన్యం 15 రోజులలోగా జవాబివ్వాలి.
  - జవాబిచ్చిన తర్వాత మళ్ళీ పరిశీలిస్తారు. అయినప్పటికీ చట్ట ఉల్లంఘన కొనసాగితే జిల్లా విద్యాధికారి జిల్లా కలెక్టరు దృష్టికి తీసుకెళతాడు. జిల్లా కలెక్టరు మొదటి తప్పుగా భావించి 50,000/- (యాభైవేల రూపాయలను) అపరాధ రుసుంను విధిస్తాడు. సదరు పాఠశాల యాజమాన్యం దీని గురించి పాఠశాల విద్యా సంచాలకులకు అప్పీలు చేసుకోవచ్చు.
  - అయినప్పటికీ ఇదే విధంగా రెండవసారి కూడా ఉల్లంఘించినట్లైతే జిల్లా కలెక్టరు గారు సదరు పాఠశాలలకు ఒక లక్ష రూపాయల అపరాధ రుసుమును విధించవచ్చు.
  - అట్లాగే మూడవ సారి కూడా జరిగితే, ఆ పాఠశాల గుర్తింపును రద్దుచేస్తారు. ఇలా గుర్తింపు రద్దైన పాఠశాలల్లో చదివే విద్యార్థులకు 10వ తరగతి పరీక్షను రాష్ట్రంలోని ఎస్.ఎస్.సి. బోర్డు లేదా సి.బి.ఎస్.ఇ. లేదా ఐ.సి.ఎస్.ఇ. వంటి ఏ బోర్డు కూడా పరీక్షలు నిర్వహించడానికి అవకాశముండదు.



SCERT TELANGANA

## రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి కమిటీలు :

- రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో తెలుగును తప్పనిసరిగా బోధించడాన్ని పరిశీలించి చర్యలు చేపట్టడానికి రాష్ట్ర స్థాయిలో ఒక కమిటీని, అట్లాగే జిల్లా కలెక్టరు నేతృత్వంలో జిల్లా స్థాయి కమిటీని ప్రభుత్వం ఏర్పాటుచేస్తుంది. ఈ కమిటీలు మొదటి సంవత్సరంలో ప్రతి మూడు మాసాలకు ఒకసారి, రెండవ సంవత్సరం నుండి ఆరు మాసాలకొకసారి సమావేశమై సమీక్షించి తగు చర్యలు చేపట్టడానికి ప్రభుత్వానికి నివేదికను సమర్పిస్తుంది.

## వృత్యంతర శిక్షణలు :

- రాష్ట్రంలోని అధికారులు మానిటరింగ్ సభ్యులు, ఉపాధ్యాయులు మొదలగువారందరికీ రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ ప్రతి సంవత్సరం శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తుంది.
- రాష్ట్ర, జిల్లాస్థాయి అధికారులు, మండల విద్యాధికారులు, ఉపాధ్యాయ విద్యా కళాశాలల ప్రిన్సిపాళ్ళు, ఉపవిద్యాధికారులకు రాష్ట్ర స్థాయిలో శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తారు.
- అట్లాగే ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, మండల విద్యాధికారులు మొదలగు వారికి జిల్లా విద్యాధికారి నేతృత్వంలో జిల్లాస్థాయిలో శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తారు.

## వనరులను సమకూర్చడం

- అన్ని పాఠశాలల్లో తెలుగును సమర్థవంతంగా బోధించడానికి, విద్యార్థులు నేర్చుకోడానికి వీలుగా పాఠశాలల్లో, గ్రంథాలయాలను ఏర్పాటుచేయాలి.
- బోధనాభ్యసన సామగ్రిని సమకూర్చాలి.
- సాంకేతికతను వినియోగించాలి. డిజిటల్ పాఠాల బోధనను చేపట్టాలి.
- పాఠశాలల్లో బాలసాహిత్యం పిల్లలకు అందుబాటులో ఉంచడం ద్వారా తెలుగును నేర్చుకొనే వాతావరణాన్ని కల్పించాలి.

## ముగింపు

తెలంగాణ రాష్ట్రంలో తెలుగును తప్పనిసరి సబ్జక్టుగా అన్ని పాఠశాలల్లో బోధించి పిల్లలు నేర్చుకొనేలా చేయాలి. తద్వారా తెలంగాణ సంస్కృతి, చరిత్ర, సంప్రదాయాలు వంటివి పిల్లలు అర్థం చేసుకొని, వాటి గొప్పదనాన్ని గుర్తించి గౌరవించాలి. తెలుగేతరులు తెలుగును నేర్చుకోవడం ద్వారా తెలంగాణ సమాజంతో మమేకమై, ఉన్నతమైన మానవ సంబంధాలను నెలకొల్పాలి. వారి దైనందిన అవసరాలను తీర్చుకోగలగాలి. ఈ సదుద్దేశంతో రూపొందించిన చట్టాన్ని అమలుపరచడంలో మనం అందరం భాగస్వాములం కావాలి.

SCERT TELANGANA

# బాలలపై లైంగిక వేధింపులు – ప్రశ్నోత్తరాల ద్వారా అవగాహనకల్పన

## బాలల సంరక్షణ – పాఠశాలల పాత్ర

**1.1.** పాఠశాలల్లో బాలల సంరక్షణ ప్రణాళిక ఎందుకు ఉండాలి?

బాలల హక్కులు, బాలల పరిరక్షణ అంశాలు అభ్యుదయ రీతిలో, సమగ్రంగా, బాలలే కేంద్రంగా రూపు దిద్దుకుంటున్నాయి. అందువల్ల పిల్లలతో ప్రమేయం కలిగి ఉండే ప్రతి ఒక్కరూ పిల్లల రక్షణ చర్యలకు సంబంధించి అవగాహన కలిగి ఉండాలి.

> ***ఇల్లు తరువాత పాఠశాలలే బాలలకు సురక్షితమైనవి సంతోషాన్ని అందించేవి. కాబట్టి పాఠశాలల్లో శిశు సంరక్షణా పథకం అవసరం.***

**1.2.** రాజ్యాంగంలోని అధికరణ 21 గౌరవంతో జీవించే హక్కును తెలుపుతుంది. అలాగే 14 సంవత్సరాల లోపు పిల్లలందరికీ విద్యా హక్కును కూడా ఈ అధికరణమే వివరిస్తుంది.

**విద్యాహక్కు చట్టం ప్రకారం :** పిల్లలను శారీరకంగా శిక్షించడం (ఉపాధ్యాయులు కొట్టడం వంటివి) వారిపై దాడిగానే పరిగణిస్తారు. ఇది వారి స్వేచ్ఛ, గౌరవాలకు భంగకరం. శారీరక శిక్షలకు భయపడి పిల్లలు బడికి వెళ్లటానికి నిరాకరిస్తారు లేదా శాశ్వతంగా బడికి వెళ్లటం మానేస్తారు. ఈ విధంగా శారీరక శిక్షలు పిల్లల విద్యా హక్కుకు భంగం కలిగిస్తున్నాయి.

**1.3. బాలల హక్కులు, సంరక్షణ, సంస్థాపరమైన బాధ్యతలు:**

UNCRC (యునైటెడ్ నేషన్స్ కన్వెన్షన్ ఆన్ ద రైట్స్ ఆఫ్ ద చైల్డ్) నిబంధన 19 ప్రకారం ఈ ఒప్పందంలోని భాగస్వామ్య దేశాలన్నీ పిల్లల తల్లిదండ్రులు, చట్టబద్ధ సంరక్షకులు లేదా బాగోగులు చూసుకునే మరెవరి సంరక్షణలోనైనా ఉన్నప్పుడు లైంగిక వేదింపు, శారీరక లేదా మానసిక హింస, గాయం లేదా వేదింపు, నిర్లక్ష్యం, నిరక్ష్య వైఖరి, తిండిపెట్టక పోవడం లేదా దోపిడీలకు గురి కాకుండా చట్ట, పాలనాపర, సామాజిక, విద్యాపరమైన చర్యలను తీసుకోవాలి. అన్ని రకాల వేదింపులు, నిర్లక్ష్యాల నుంచి రక్షణ పొందే హక్కు బాలలకు ఉందని UNCRC స్పష్టం చేస్తోంది.

> *బాలల విద్యార్థి దశలో వారందరికీ రక్షణ కలిగించడమనేది విద్యార్థి దశలో క్లిష్టమైనది. బాలలు 12 సంవత్సరాల పాటు పాఠశాలలలో గడుపుతారు కాబట్టి పాఠశాల యాజమాన్యం, పిల్లల కుటుంబాలు వారి సంరక్షణకై ప్రధాన భూమికను నిర్వహించాలి.*

## 1.4. విద్యాహక్కు చట్టం 2009 - బాలల హక్కులపై అధ్యయనబాధ్యతలు :

విద్యా హక్కు చట్టం సెక్షన్ 29 ఏమి చెబుతుందంటే చట్టంలోని సబ్ సెక్షన్ (ఉప నిబంధన) (1) కింద పాఠ్య ప్రణాళిక రూపొందించేటప్పుడు పాఠశాల లేదా విద్యాధికారులు కింది అంశాలను తప్పక పరిగణనలోకి తీసుకోవాలి:

- ♦ పాఠ్యాంశాలు రాజ్యాంగ విలువలకు అనుగుణంగా ఉండాలి.
- ♦ బాలుడు/బాలిక బహుముఖాభివృద్ధి లక్ష్యం కావాలి.
- ♦ బాలల జ్ఞానం, సమర్థత, ప్రజ్ఞలను అభివృద్ధి చేయాలి.
- ♦ పిల్లల శారీరక, మానసిక సామర్థ్యాలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయాలి.
- ♦ పిల్లలే కేంద్రంగా స్నేహ పూరిత వాతావరణంలో స్వయంగా వారే కనుగొనడం, వెలికి తీయడం వంటి వివిధ కార్యక్రమాల ద్వారా నేర్చుకునేటట్లు చేయాలి.
- ♦ బోధన సాధ్యమైనంత వరకు వారి మాతృభాషలోనే సాగాలి.
- ♦ పిల్లలు ఎటువంటి భయం, బాధ, ఆందోళన లేకుండా స్వేచ్ఛగా వారి భావాలను వ్యక్తం చేసే వాతావరణం సృష్టించాలి.
- ♦ బాలుడు/బాలిక యొక్క జ్ఞాన అవగాహన స్థాయిని, దానిని వారు అనువర్తించే సామర్థ్యాన్ని ఎప్పటికప్పుడు, సమగ్రంగా మూల్యాంకనం చేయాలి.

*ఈ నిబంధనలన్నీ శిశువుకు భయరహిత వాతావరణాన్ని కల్పించడం, పాఠశాలలో ఎలాంటి దాడికి అవకాశం లేకుండా వారి సంరక్షణా యోగక్షేమాలకు ఆస్కారం కల్పించడం ముఖ్యం.*

## 2. POCSO చట్టం, 2012 ప్రకారం బాలలపై లైంగిక దుశ్చర్య అంటే ఏమిటి?

కింది సందర్భాల్లో బాలుడు/బాలిక ఏదైనా లైంగిక కార్యక్రమంలో పాల్గొనడం లేదా ప్రమేయం కలిగి ఉండడాన్ని బాలుడు/బాలిక పై లైంగిక దుశ్చర్యగా చెప్పవచ్చు.

**ఆ సందర్భాలు ఏమిటంటే-**

- ♦ బాలుడు/బాలికకు జరుగుతున్నది అర్థం కాకపోవడం.
- ♦ బాలుడు/బాలిక తన అసమ్మతిని తెలియచేయలేని అశక్తత.
- ♦ బాలుడు/బాలికకు తమ సమ్మతిని తెలియజేసే పరిపక్వత లేనప్పుడు.
- ♦ చట్టాన్ని ఉల్లంఘించినప్పుడు లేదా సామాజిక కట్టుబాట్లను అతిక్రమించినపుడు.

ఒక బాలుడు లేదా బాలికను లైంగికానందం కోసం వయోజనుడు లేదా పెద్ద వాడు లేదా జ్ఞానం ఉన్న బాలుడు/బాలిక ఉపయోగించుకుంటే, ఆ చర్య లైంగిక దుశ్చర్య అవుతుంది. ఈ దాడి శారీరకమైనది, మాటలు లేదా ఉద్వేగాలతో కూడుకున్నది కావచ్చు.

**అవి ఏమిటంటే-**

- ♦ వస్త్రాన్ని తొలగించి కాని లేదా వస్త్రం పై నుంచి కాని శరీరంలోని ఏ భాగాన్నయినా లైంగికంగా తాకడం.
- ♦ చొప్పించే లైంగిక దాడి (నోటి ద్వారా చొప్పించడం కూడా వస్తుంది).
- ♦ లైంగిక చర్యకు బాలుడు/బాలికను ప్రేరేపించడం (హస్త ప్రయోగం కూడా ఇందులోకి వస్తుంది).
- ♦ బాలుడు/బాలిక ముందు ఉద్దేశపూర్వకంగా లైంగిక చర్యకు పాల్పడడం.
- ♦ పిల్లలకు అశ్లీల సాహిత్యాన్ని, చిత్రాలను చూపడం లేదా అశ్లీల చిత్రాల తయారీకి పిల్లను ఉపయోగించుకోవడం.
- ♦ ఒక వయోజన వ్యక్తి అతని/ ఆమె రహస్యాంగాలు లేదా మర్మాంగాలను పిల్లలకు చూపడం (ఎగ్జిబిషనిజం).
- ♦ పిల్లలను వ్యభిచారం లేదా పడుపు వృత్తిలోకి ప్రోత్సహించడం.
- ♦ పిల్లలతో అశ్లీల సంభాషణలు చేయడం.


SCERT TELANGANA

**3. ఉపాధ్యాయుడు ఇలా ఆలోచించాలి...**

**ఎ) బాలలపై లైంగిక దాడి మా పాఠశాలలో ఒక సమస్య కాదు.**

**బీ) నా బాధ్యత విద్యా బోధన, పిల్లల రక్షణ కాదు.**

**జ) బాలలపై లైంగిక వేధింపుల నిరోధం పట్ల చట్టాలు, నియమాలు నేనెందుకు తెలుసుకోవాలి?**

**విద్యావేత్తలు / ఉపాధ్యాయులు తమవంతు బాధ్యతగా అనుమానాస్పద లైంగిక దాడి లేక అవమానకరమైన పరిస్థితులను తరగతి గదుల్లో భయరహిత వాతావరణం నెలకొల్పడంలో వారి ఫిర్యాదు ముఖ్యం.**

ఆకలి లేదా అనారోగ్యాలవలే ఇతరులు కీడు చేస్తారోమేనన్న భయం, వాటికి సంబంధించిన అనుభవాలు కూడా పిల్లల అభ్యసనను దెబ్బతీస్తాయి. అందువల్ల ఇటువంటి ప్రమాదాలను ముందుగానే పసిగట్టి, తగిన నివారణ చర్యలను తీసుకోవడం పాఠశాల సిబ్బందికే సాధ్యమవుతుంది. అందువల్ల వారి నిరంతర పర్యవేక్షణ ఎంతో కీలకం.

పిల్లల రక్షణ, సంక్షేమాలను పెంపొదించడానికి, వారిని అపాయకర పరిస్థితుల నుంచి తప్పించడానికి పాఠశాలలు, వాటి సిబ్బంది సామాజిక కార్యక్రమాలు; పోలీస్, చట్టం, ఆరోగ్య సేవల్లో పాల్గొని తమ వంతు పాత్రను పోషించాలి.

పాఠశాల సిబ్బంది తమ పిల్లలు (విద్యార్థులు) లైంగిక దాడికి లేదా నిర్లక్ష్యానికి గురవుతున్నారని తెలిసినా లేదా లైంగికదాడికి, నిర్లక్ష్యానికి గురైనా లేదా ప్రస్తుతం అటువంటి పరిస్థితుల్లో ఉన్నా వెంటనే వారు ఎటువంటి అలస్యం చేయకుండా సమాచారాన్ని నిర్దేశిత అధికారులకు ఫిర్యాదు చేయాలి.

*POCSO చట్టం – 2012లోని సెక్షన్ 21(1)* ననుసరించి బాలలపై లైంగిక దాడుల గురించి ఫిర్యాదుచేయడంలో న్యాయశాఖ తగు చర్యలు గైకొనడం, తల్లిదండ్రులు, వైద్యులు, పాఠశాల సిబ్బందికి బాధ్యత కల్పించారు. ఇందులో విఫలమైతే ఫిర్యాదుపై అనుమానం వస్తే అది నేరంగా పరిగణించబడుతుంది. ఈ చట్టం ఫిర్యాదు చేయడంలో సమాచారం అందించడంలో ఆటంకాలు ఉంటే అవి వృత్తిపరమైన విధుల్లో లోపంగాను, విషయ గుప్తతను పాటించడంలో బాధ్యతను గుర్తు చేస్తుంది.

**4. సమస్యను ఫిర్యాదు చేస్తే ఇక నేను ఆ క్లిష్టమైన విధానాలు, ఇబ్బందుల్లో ఇరుక్కుంటానని చింతపడుతున్నాను. నిజమేనా?**

ఫిర్యాదు చేసినంత మాత్రాన మొత్తం అన్నీ మీరు ఒక్కరే చూసుకోవాల్సిన పని లేదు. పాఠశాల ఉపాధ్యాయుడు/

ఉపాధ్యాయురాలిగా ఒక బాలుడు / బాలిక పై లైంగిక దాడి జరిగిందని తెలిసినా లేదా జరిగే ప్రమాదం ఉందని అనుమానం ఏర్పడినా కేవలం ఆ విషయాన్ని సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయడంతో మీ బాధ్యత ముగుస్తుంది.

అయితే, మీరు పాఠశాలలో ఏర్పాటు చేసిన ఫిర్యాదు నిబంధలను పాటించాలి. అవి:

- బాలుడు/బాలిక చెప్పింది వినాలి. జరిగిన విషయాన్ని వెల్లడించి మంచి పని చేశారని వారికి మద్దతు ఇచ్చి ధైర్యం చెప్పాలి. ఇక భద్రంగా ఉంటామన్న భావన పిల్లల్లో కలిగించాలి.
- విషయాలను గోప్యంగా ఉంచుతామన్న హామీ ఇవ్వొద్దు. భద్రత కోసమే వివరాలను అవసరమైన వారికి వెల్లడించడం జరుగుతుందని వారికి అర్థమయ్యేలా వివరించాలి.
- నిర్దేశిత అధికారికి లేదా పాఠశాల ప్రధానోపాధ్యాయుడికి లేదా హెల్ప్‌లైన్‌కు లేదా పోలీసులకు ఫిర్యాదు చేయాలి.
- అన్ని సంభాషణలు, తీసుకున్న చర్యల వివరాలను భద్రపరచాలి. ఆలస్యం చేయవద్దు.
- విచారణ మీ బాధ్యత కాదు. పిల్లల రక్షణ కోసం విధుల నిర్వహించే నిపుణులకు ఫిర్యాదు ఇవ్వడంతో మీ పాత్ర ముగుస్తుంది.



SCERT TELANGANA

**5. పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా నా పాఠశాలలో భద్రతా వాతావరణాన్ని ఎలా సృష్టించగలను?**

**5.1. కనీస అవసరాలు:**

- స్పష్టమైన ఫిర్యాదు మరియు స్పందన వ్యవస్థ కలిగిన ఒక బాలల రక్షణ ప్రణాళిక లేదా విధానాన్ని రూపొందించుకోవాలి.
- స్కూలు సిబ్బందిలో ఒకరిని ఈ బాలల రక్షణ ప్రణాళికకు ఇన్‌చార్జ్‌గా నియమించాలి. అవసరం అయినపుడు సహకారం అందించడానికి డిప్యూటీ ఇన్‌చార్జ్‌ని కూడా ఏర్పాటు చేయాలి.
- బాలల సంరక్షణ చట్టాలు వాటికి సంబంధించిన మార్గదర్శకాలు, రిఫరల్ ఏజెన్సీల గురించి అవగాహన కలిగి ఉండాలి.
- భద్రతా నియమాలు, పాఠశాల విధానాల గురించి విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు అవగాహన కలిగించాలి. పాఠశాల యాజమాన్య సంఘ సభ్యులకు కూడా వీటి పట్ల అవగాహన ఉండాలి.
- పిల్లలు తాము భద్రమైన, మర్యాదకరమైన, తమను పట్టించుకునే వాతావరణంలో ఉన్నామన్న భావన కలిగించేలా పాఠశాల సంస్కృతి ఉండాలి. అటువంటి వాతావరణాన్ని అభివృద్ధి చేయాలి. వ్యక్తిగత, ఉద్వేగ అభ్యసన, ప్రవర్తనపై కార్యక్రమాలు, వేధింపు నివారణ పట్ల అవగాహన, కార్యక్రమాలలో పాల్గొనడం, విద్యార్థి వేదికలు వంటివి బాలల్లో ఆత్మ విశ్వాసం, తట్టుకునే శక్తి, నమ్మకం వంటి రక్షణాత్మక లక్షణాలు వారి వ్యక్తిత్వంలో రూపుదిద్దుకునేలా చేస్తాయి.
- విద్యార్థులందరికీ వ్యక్తిగత భద్రత గురించి ఎప్పటికప్పుడు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలి. లైంగిక దాడి జరిగాక ఫిర్యాదు చేయడం కంటే అటువంటి పరిస్థితులను పసిగట్టి ముందుగానే ఫిర్యాదు చేసి నివారించడం మంచిది.
- భద్రమైన మౌలిక సదుపాయాలు, మధ్యాహ్న భోజన ప్రాంతాలు, తరగతి గదులు, టాయ్‌లెట్లు (మరుగుదొడ్లు), ఆట స్థలాలు శుభ్రంగా, ఆరోగ్య కరంగా ఉండడం కూడా పాఠశాల భద్రతలో భాగమేనని గుర్తించాలి.

**5.2. బాలలపై లైంగిక వేధింపుల గురించి ఫిర్యాదుచేయడం ఎలా?**

ఫిర్యాదుచేసే విధానంలో బాలల యొక్క స్టేట్‌మెంటును POCSO చట్టం ప్రకారం రికార్డు చేయాలి.

రికార్డు చేసేది ఎవరు?

లైంగిక నేరానికి సంబంధించిన బాధ్యతలుగాని, సామాజిక మాధ్యమాల వ్యక్తులు, హాస్టళ్ళు, నివాస గృహాలు, వైద్యశాలలు, క్లబ్బులు, స్టూడియోలు లేదా ఫోటోగ్రఫీ సౌకర్యాలు ఉన్నవారు ఇలాంటి సందర్భం తమ దృష్టికి వచ్చినప్పుడు లైంగిక వేధింపులకు గురైన బాలల గురించి ఫిర్యాదు చేయవచ్చు.

అలాంటి ఫిర్యాదు చేయడంలో వైఫల్యాలున్నట్లైతే వారు శిక్షార్హులే కాకుండా ఆరు మాసాల జైలు శిక్ష లేదా జరిమానా లేదా రెండూనూ, ఈ జరిమానా శిశువులకు వర్తించదు.

**5.3. ఈ కేసును ఎవరికి రిపోర్టు చేయాలి?**

కేసు గురించి స్పెషల్ జువనైల్ పోలీస్ యూనిట్ (SJPU) లేదా స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయాలి. కేసు రాగానే పోలీసులు లేదా SJP యూనిట్ ఫిర్యాదును రాత పూర్వకంగా తీసుకుని దానికి ఒక నమోదు సంఖ్యను కేటాయిస్తారు. తర్వాత సదరు ఫిర్యాదును ధ్రువీకరణ కోసం ఫిర్యాదుదారుకు చదివి వినిపిస్తారు. తర్వాత దానిని ఒక పుస్తకంలోకి ఎక్కిస్తారు. నమోదు చేసిన ప్రథమ సమాచార నివేదిక(FIR) ప్రతిని ఒక దానిని ఫిర్యాదుదారు లేదా సమాచారం ఇచ్చిన వ్యక్తికి ఎటువంటి రుసుము వసూలు చేయకుండా ఇస్తారు.

### 5.4. ఫిర్యాదు భాష :

ఒక వేళ కేసును బాలుడు/బాలిక ఫిర్యాదు చేస్తే మాట్లాడినది మాట్లాడినట్టుగా సరళమైన భాషలో నమోదు చేయాలి. ఇలా చేయడం వల్ల బాలుడు/బాలిక ఫిర్యాదులో ఏమి నమోదు చేశారో అర్థం చేసుకోగలుగుతారు. ఒక వేళ వారికి అర్థం కాని భాషలో ఫిర్యాదును నమోదు చేస్తే ఒక అర్హత కలిగిన అనువాదకుడి ద్వారా తర్జుమా చేసి వినిపించాలి.

## 6. *POCSO చట్టం - నిబంధనలు 2018లో తీసుకొనిరాబడిన మార్పులు - చేర్పులు ఏవి?*

***POCSO చట్టం - నిబంధనలు 2018లో తీసుకొనిరాబడిన మార్పులు - చేర్పులు :***

- ఇండియన్ పీనల్ కోడ్ - సెక్షన్ 376 ప్రకారం బాలికలపై అత్యాచారం జరిపిన వారికి 7 నుండి 10 సంవత్సరాలు కనీస శిక్షగా నిర్ధారించడం.
- పై సెక్షన్ 376(3) ప్రకారం 16 సంవత్సరాలలోపు బాలికలపై జరిగే అత్యాచారాలకు కనీస జైలు శిక్ష 20 సంవత్సరాలు / ఆజీవాంతం వరకు పొడిగించబడింది.
- పై సెక్షన్ 376 - A, B ప్రకారం 12 సంవత్సరాలలోపు బాలికలపై అత్యాచారాలకు కఠిన జైలు శిక్ష మరియు జరిమానా కూడా విధించడం.
- పై ఆర్డినెన్సు ప్రకారం 16 సంవత్సరాలలోపు బాలికలపై సామూహిక అత్యాచారాలకు జీవిత ఖైదు మరియు జరిమానా కూడా విధించడం.
- ఈ ఆర్డినెన్సు ప్రకారం 12 సంవత్సరాలలోపు బాలికలపై సామూహిక అత్యాచారాలకు కూడా కఠిన జీవిత ఖైదు మరియు జరిమానా విధించడం.

*ప్రతి క్షణం విలువైనదే! ప్రతి శిశువు కూడా! ఆ విషయానికొస్తే బాల్య దశ ఎంతో విలువైనది.*

*- కైలాష్ సత్యార్థి*

## 7. శరీరం, వ్యక్తిగత భద్రత

### 7.1. ఉపాధ్యాయుల పాత్ర

- తల్లిదండ్రులు పిల్లలకు శరీర భద్రత గురించి 3 నుంచి 5 సంవత్సరాల వయసు మధ్య కాలం నుంచి బోధించడం ప్రారంభించాలి. ఈ విషయం గురించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలి.
- పిల్లలకు శరీరాంగాలైన జననేంద్రియాలు, శిశ్నం (లింగం), యోని వంటి రహస్యాంగాలతో పాటు శరీరంలోని అన్ని అంగాలను వివరించి వాటి సరైన పేర్లు చెప్పాలి.
- నిపుణుడు లేదా తల్లిదండ్రులు భాష లేదా పదాల పట్ల ఇబ్బందిగా భావిస్తే చిన్న పిల్లలకు అర్థమయ్యే విధంగా వాడుక పదాలను ఉపయోగించాలి. పిల్లలు కొంచం పెద్దయ్యాక వారికి సరైన పదాలను తెలియ చెప్పాలి. జననాంగాల గురించి చెప్పేటపుడు వాడుక (వ్యవహారిక) పదాలు స్పష్టంగా అర్థమయ్యేలా ఉండాలి. అసహ్యం, అవమాన భావనలు కలిగేలా వాటిని పువ్వు, చిలక, సిగ్గు-సిగ్గు, ఛీ-ఛీ వంటి పదాలతో వివరించరాదు. ఈ విషయాన్ని విద్యా బోధకులు, తల్లిదండ్రులు గుర్తు పెట్టుకోవాలి.
- చిన్న వయసు నుంచే పిల్లలను సొంతంగా మల విసర్జన, స్నానం, దుస్తులు ధరించడం నేర్పాలి.
- పిల్లలకు గోప్యత, నమ్రత, వ్యక్తిగత ప్రవర్తనలు, హద్దులు చాల ముఖ్యమని నేర్పాలి.
- పిల్లలకు తమ ఏకాంతాన్ని లేదా గోప్యతను భగ్న పరచేవారిని లేదా హద్దులు దాటి ప్రవర్తించేవారిని అనుమతించకూడదని, అది తప్పు అని తెలియచెప్పాలి. అలాగే ఇతరులు వారి రహస్యాంగాల వైపు చూడడం లేదా తాకడం వంటివి కూడా భావ్యం కాదని చెప్పాలి. ఎందుకంటే పూర్తిగా అవి వారి వ్యక్తిగత అవయవాలని వాటిని గోప్యంగా ఉంచుకోవాలని వివరించాలి.



SCERT TELANGANA

- ఇతరులు చేసే ఇటువంటి పనులకు 'వద్దు' అని చెప్పడం సరైన పద్ధతి అని పిల్లలకు తల్లిదండ్రులు చెప్పాలి.
- పిల్లలకు ఇష్టంలేని వ్యక్తులను ముద్దులు పెట్టుకోమని, కౌగిలించుకోమని తల్లిదండ్రులు బలవంతం చేయరాదు. ముద్దు లేదా కౌగిలింత తనకు ఇష్టం లేదని ఎవరికైనా చెప్పడానికి పిల్లలకు హక్కు ఉంది. వారికి ఉన్న ఆ హక్కును పెద్దలు గౌరవించాలి.
- ఎవరైనా రహస్యాంగాల వంక చూడడం, వాటిని తాకడానికి ప్రయత్నించడం జరిగితే అ విషయాన్ని వెంటనే తల్లిదండ్రులకు తెలియచేయాలన్న విషయాన్ని పిల్లలకు తెలియ చెప్పాలి. పిల్లలు చెప్పేది విని సరిగా అర్థం చేసుకుంటారని, నమ్ముతారని, తగిన భద్రత కల్పిస్తారన్న విశ్వాసాన్ని పిల్లలకు తల్లిదండ్రులు కలిగించాలి.
- సహజంగా తాకడం, తగలడం తప్పు లేదని, అయితే ముట్టుకోవడంలో తేడా అనిపించినా లేదా తాకే విధానం భయం కలిగించినా వెంటనే 'నో' చెప్పాలని ఆ విషయాన్ని తల్లిదండ్రులకు తెలియచేయాలని పిల్లలకు చెప్పాలి.

**7.2. పిల్లలకు మూడు శరీర భద్రత నియమాలు బోధించండి:**

**నేను వ్యక్తిగత శరీర భద్రత నియమాలను పాటిస్తాను**

**నియమం 1** : వస్త్రానికి సంబంధించిన **నియమాలు:** ఇతరుల ముందు నా రహస్యాంగాలను కప్పి ఉంచుకుంటాను.

**నియమం 2** : **తాకడానికి సంబంధించిన నియమాలు:** ఇతరుల ముందు నా రహస్యాంగాలను తాకను.

**నియమం 3** : సంభాషణ నియమాలు: నేను రహస్యాంగాల గురించి నమ్మదగిన పెద్దవారితోనే మాట్లడతాను. ఈ భాగాల గురించి నా సందేహాలు, భయాలను వారితో చర్చించి నివృత్తి చేసుకుంటాను.

వ్యక్తిగత శరీర భద్రత నియమాలను తాను పాటిస్తూ ఇతరుల పట్ల కూడా అలానే ప్రవర్తించే వారిని నమ్మదగిన వ్యక్తి (సేఫ్ పర్సన్) అంటారు.

**ఎవరైనా నా పట్ల వ్యక్తిగత శరీర నియమాలను ఉల్లంఘిస్తే నేను...**

- **'వద్దు' (నో)** అని స్పష్టంగా ఆ వ్యక్తికి చెబుతాను.
- **'వెళ్ళు' (గో)** ఆ వ్యక్తి నుంచి **దూరంగా వెళ్లి పోతాను.**

**'చెబుతాను' (టెల్)** ఆ వ్యక్తి గురించి నేను **విశ్వసించే వ్యక్తి (సేఫ్ పర్సన్)తో చెబుతాను.**

*నా భద్రతకు సంబంధించి నష్టం గాని, సమస్య గాని ఎదురైతే నేను సహాయం కోసం '1098' కి కాల్ చేస్తాను.*




**7.3. లైంగిక దాడికి గురైన బాలల ప్రవర్తన సంకేతాలు:**

లైంగిక దాడికి గురైన బాలుడు/బాలికను అనేక ఇతర లక్షణాల ద్వారా గుర్తించవచ్చు. ముఖ్యంగా ప్రవర్తనా పరంగా వారు–

- దుడుకుగా, తిరస్కార భావంతో ఉంటారు.
- పిరికిగా ఉంటారు లేదా పెద్ద వాళ్లను చూసి భయపడిపోతారు.

- దౌర్జన్యం లేదా విధ్వంసక ప్రవర్తన కలిగి ఉంటారు.
- ఇతరులకు లేదా స్వయం వినాశకారులుగా ఉంటారు.
- స్కూలుకు చాలా త్వరగా వస్తారు లేదా స్కూలు విడిచి వెళ్లడానికి ఇష్టపడరు. అలాగే ఇంటిని విడిచి వెళ్లడానికి ఇష్టపడరు.
- నిర్భయత్వాన్ని లేదా తీవ్రమైన తెగింపును ప్రదర్శిస్తారు.
- సాధన శక్తి తక్కువై పోతుంది (సామన్యంగా పిల్లలు తమలోని దూకుడు శక్తిని అభ్యసనగా మార్చుకుంటారు. సంఘర్షణలో చిక్కుకున్న పిల్లలు ఈ పని చేయలేరు).
- సహచరుల (సహ విద్యార్థులు)తో స్నేహ సంబంధాలు ఏర్పరుచుకోలేరు.
- వాతావరణం వేడిగా ఉన్న కాలంలో కూడా ఒంటి నిండా దళసరి దుస్తులు కప్పుకుని వస్తారు (అయితే ఇది సంస్కృతికి సంబంధించిన అంశమని కూడా గుర్తించాలి).
- ప్రతి దానికి వెనుకాడతారు లేదా తక్కువ అపరిపక్వత ప్రదర్శిస్తారు.
- భౌతికంగా కలవడానికి ఇష్టపడరు లేదా ముడుచుకుపోతారు.
- ఎక్కువగా ఏడుస్తారు.
- ఎక్కువగా చిరాకు పడతారు.
- ప్రత్యేకించి ఒక వ్యక్తి లేదా ఒక వస్తువు అంటే భయపడతారు.
- అమర్యాదకర ప్రవర్తన కలిగి ఉంటారు
- ఇతరుల పట్ల దౌర్జన్యపూరితంగా ప్రవర్తిస్తారు.
- బడి కార్యక్రమాల్లో వెనుకబడి ఉంటారు
- పక్క తడపడం (నిద్రలో మూత్ర విసర్జన) లేదా బట్టల్లోనే మల విసర్జన చేస్తారు.
- ప్రవర్తనలో అనూహ్య మార్పు కనబరుస్తారు. (అంటే అన్నిటా ఉత్సాహం ప్రదర్శించే పిల్లలు నిరాసక్తత వ్యక్తం చేస్తారు)
- ఆ వయసు కంటే ఎక్కువగా లైంగిక ప్రవర్తన గురించి తెలుసుకుని ఉంటారు.
- బాలుడు/బాలిక తన జననాంగాలను ద్వేషిస్తారు లేదా తీవ్రమైన రీతిలో అత్యంత గోప్యతను పాటిస్తారు.
- పిల్లలు వారి సొంత జెండర్‌ను ఇష్ట పడరు. అంటే బాలిక స్త్రీత్వాన్ని, బాలుడు పురుషత్వాన్ని ఇష్టపడరు.
- బాలలు తమ సొంత పదజాలాన్ని తగని భాషలో నిరంతరం ఉపయోగిస్తారు లేదా సమాజం ఆమోదించని యాసలో మాట్లాడతారు.

**శారీరక సంకేతాలు**

- నోరు, జననాంగం లేదా గుద ప్రాంతంలో వివరించలేని నొప్పి, వాపు, రక్త స్రావం లేదా ప్రకోపం
- లైంగిక సాంక్రమిక వ్యాధులు (పుండు, స్రావం, జననాంగాల్లో నిరంతరం దురద)
- నడకలో చెప్పశక్యంగాని కష్టం
- తల నొప్పి లేదా కడుపు నొప్పులు పెరగడం

**8. జాగో! బదలో!! బోలో!!!**

పోలీసు, పాఠశాల విద్య, వైద్య - ఆరోగ్య, మహిళా శిశు సంరక్షణ శాఖలు వారి స్వచ్ఛంద సంస్థలతో కలిసి ఈ సంవత్సరం కోసం ఓ నినాదాన్ని **జాగో! బదలో!! బోలో!!!** రూపొందించి అక్టోబర్, 2017లో ప్రారంభించారు.

శిశు భద్రతా రక్షణ అనేది మా బాధ్యత.

పాఠశాలలన్నీ అభ్యసనా కేంద్రాలుగా రూపుదిద్దుకొని బాలలకు సంతోషకరమైన, సురక్షితమైన బాల్య దశను అందించాలి.

ఈ ప్రపంచం బాలలతో నిండి ఉంది. దీనికి మించిన పవిత్ర విశ్వాసం మరొకటి లేదు. బాలల హక్కులను గౌరవించడానికి మించిన మరొక ప్రధాన బాధ్యత అంటూ లేదు. వారి భద్రతను సంరక్షించాల్సి ఉంది. భయ రహిత ప్రశాంత వాతావరణంలో వారు పురోగమించాలి.

–కోఫీ అన్నన్

# Abbreviations

| | |
|---|---|
| CCIs | Child Care Institutions |
| CEDAW | The Convention on the Elimination of all forms of Discrimination Against Women |
| CPCR | Commission for Protection of Child Rights |
| Cr. PC | Criminal Procedure Code |
| CRIN | Child Rights Information Network |
| CWC | Child Welfare Committee |
| DCPU | District Child Protection Unit |
| DHR | Department of Health Research |
| FIR | First Information Report |
| ICDS | Integrated Child Development Services Scheme |
| ICPS | Integrated Child Protection Scheme |
| IO | Investigation Officer |
| IPC | Indian Penal Code |
| JJ Act | Juvenile Justice (Care and Protection of Children) Act |
| MLC | Medical Legal Care |
| NCPCR | National Commission for Protection of Child Rights |
| NFHS | National Family Health Survey |
| NGO | Non Government Organisation |
| OP3CRC | Third Optional Protocol to the Convention on the Rights of the Child on a communications procedure |
| OPs | Optional Protocols |
| POCSO | Protection of Children from Sexual Offences Act |
| PTSD | Post Traumatic Stress Disorder |
| SCPCR | State Commission for Protection of Child Rights |
| SJPU | Special Juvenile Police Unit |
| UNCRC | United Nations Convention on the Rights of the Child |
| UNICEF | United Nations International Children's Fund |




**1992లో UNCRC బాలల హక్కులను ప్రకటించింది. అవి :**

**జీవించే హక్కు:** పిల్లలకు ఉండే ఈ జీవించే హక్కు కిందకు కనీస అవసరాలైన పోషణ, తలదాచుకోవడానికి గూడు, కనీస జీవన స్థాయి, వైద్య సేవల అందుబాటు వంటి అంశాలు వస్తాయి.

**అభివృద్ధి హక్కు:** ఈ హక్కు కింద పిల్లలు విద్య, ఆటలు, విరామం, సాంస్కృతిక కార్యక్రమాలు, సమాచారం తెలుసుకునే హక్కులు, స్వేచ్ఛగా ఆలోచించే హక్కు, అభీష్టానికి అనుగుణంగా నడుచుకునే హక్కు, మత స్వేచ్ఛ కలిగి ఉంటారు.

**రక్షణ హక్కు:** ఈ హక్కు పిల్లలను అన్ని రకాల రకాల దుర్వినియోగాలు, నిర్లక్ష్యం, దోపిడిల నుంచి రక్షణ కల్పిస్తుంది. ఈ హక్కు కిందకు శరణార్థులగా వచ్చిన పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ, నేర విచారణ వ్యవస్థలో పిల్లలకు రక్షణ, ఉద్యోగాల్లో పిల్లలకు భద్రత, దోపిడి, వేధింపులకు గరైన బాలలకు రక్షణ, పునరావాస కల్పన వస్తాయి.

**పాల్గొనే హక్కు:** పిల్లలు తమ సొంత జీవితాలను ప్రభావితం చేసే అంశాలపై భావాలను, ఉద్దేశాలను వ్యక్తీకరించే స్వేచ్ఛను ఈ హక్కు ఇస్తుంది. సంఘాలలో చేరడానికి, శాంతియుతంగా సమావేశం కావడానికి ఈ హక్కు వీలు కల్పిస్తుంది. వారి సామర్థ్యాలు పెరిగే కొద్దీ సమాజంలో జరిగే వివిధ కార్యక్రమాలలో పాల్గొనే అవకాశాలు పెరుగుతాయి. దీని ద్వారా వారు బాల్య దశ నుంచి వయోజన దశకు మారతారు.

SCERT TELANGANA

# అంత్య పరీక్ష

**1. సాధారణంగా బుద్ధుడు లేక బౌద్ధ బిక్షువు అవశేషాలు వాటి మధ్యలో అమర్చుతారు.** ( )

ఎ. స్థూపాలు బి. విహారాలు

సి. చైత్యాలు డి. దేవాలయాలు

**2. శివుడు, విష్ణువులకు చెందిన కథలు** ( )

ఎ. వేదాలు బి. ఉపనిషత్తులు

సి. పురాణాలు డి. జాతక కథలు

**3. 'బూడిద దిబ్బలు' ఎక్కువగా ఇక్కడ కనుగొనబడ్డాయి.** ( )

ఎ. గంగా మైదానం? బి. దక్కను పీఠభూమి

సి. హరప్పా నగరాలు డి. బ్రహ్మపుత్ర మైదానాలు

**4. కింది వాటిలో సరికానిది.** ( )

ఎ. పట్లా గ్రామస్థులను సమైక్యంగా ఉంచుతాడు

బి. పట్లా గ్రామానికి సంబంధించిన సామాజిక కార్యక్రమాలలో సమన్వయ కర్తగా వ్యవహరిస్తాడు

సి. గ్రామానికి వచ్చే అతిథులకు అతిథ్యమిస్తాడు.

డి. పంచ్ పట్లాను తొలగించలేడు.

**5. శక సంవత్సరం** ( )

ఎ. సాధారణ సంవత్సరం కన్న 78సం॥ ముందు

బి. సాధారణ సంవత్సరం కన్న 78సం॥ వెనుక

సి. సాధారణ సంవత్సరం కన్న 100సం॥ వెనుక

డి. సాధారణ సంవత్సరం కన్న 50 సం॥ ముందు

**6. భద్రాచలం ప్రాంతంలో భూగర్భజలం అధికంగా ఉండుటకు కారణం.** ( )

ఎ. అది గోదావరినదికి చాలా దగ్గరగా ఉండటం

బి. పచ్చదనం అధికంగా ఉండటం

సి. ఇది అత్యధిక వర్షపాతాన్ని పొందటం

డి. ఎత్తైన ప్రాంతాలను కలిగిఉండటం.

SCERT TELANGANA

**7. ఈ కాలంలో పని కేంద్రాలైన కర్మాగారాలను ఏర్పాటు చేశారు.** ( )

ఎ. సాంకేతిక యుగం బి. పూర్వ పారిశ్రామికాభివృద్ధి దశ

సి. యంత్రాల యుగం డి. సాంస్కృతిక యుగం

**8. కాగితం యొక్క వెడల్పు, పొడవు, మందం కావలసిన విధంగా చేసే దశ** ( )

ఎ. ముక్కలు చేయడం బి. గుజ్జును పరచడం

సి. ఒత్తడం, ఆరబెట్టడం, చుట్టడం డి. కటింగ్

**9. చోళుల కాలంలో పళ్ళిచ్ఛందం అనే రకపు భూమి దేనికి సంబంధించినది.** ( )

ఎ. బ్రహ్మణేతర రైతులకు చెందిన భూమి

బి. పాఠశాల నిర్వహణకు ఉపయోగించే భూమి

సి. దేవాలయాలకు బహుకరించిన భూమి

డి. జైన సంస్థలకు విరాళమిచ్చిన భూమి

10. **సాలార్‌జంగ్ సంస్కరణలలో లేనిది.** ( )

ఎ. రెవెన్యూ సాగుధనాన్ని రద్దుచేసి, ప్రత్యామ్నాయంగా జిల్లా అధికారులచే రైతుల నుండి ప్రత్యక్షంగా పన్నులు వసూలు చేయడం.

బి. సివిల్, క్రిమినల్ కోర్టులను వేర్వేరుగా ఏర్పాటు చేయడం

సి. ఆంగ్ల విద్యను ప్రవేశపెట్టడం

డి. రైలు, రోడ్డు మార్గాలను అభివృద్ధి చేయడం.

**11. డచ్, ఫ్రెంచ్ మాట్లాడే ప్రజలకు అభిరుచులకు అనువైన పరిస్థితులు కల్పించిన దేశం**

ఎ. నెదర్లాండ్స్ బి. ఫ్రాన్స్ ( )

సి. వియత్నాం డి. బెల్జియం

**12. గృహ నిర్బంధంలో ఉండగా నోబెల్ శాంతి బహుమతిని పొందిన నాయకురాలు** ( )

ఎ. మలాలా యూసఫ్ జాయ్ బి. వంగారి మతాయి

సి. అంగ్ సాన్ సూకీ డి. మేరి క్యూరీ

**13. ఒక కాల మండలానికి మరొక కాల మండలానికి గల తేదా** ( )

ఎ. 10 డిగ్రీల రేఖాంశాలు బి. 15 డిగ్రీల రేఖాంశాలు

సి. 20 డిగ్రీల రేఖాంశాలు డి. 25 డిగ్రీల రేఖాంశాలు

SCERT TELANGANA

**14. ఈ శక్తిలో తేడా కారణంగా భూమిధ్యరేఖా ప్రాంతం నుంచి మహా సముద్రాల నీళ్ళు ధృవాలవైపు ప్రవహిస్తాయి.** ( )

ఎ. భూమధ్యరేఖ వద్ద గల అపకేంద్రబలం

బి. భూమధ్యరేఖ వద్ద గల అభికేంద్రబలం

సి. ధృవాల వద్ద గల అపకేంద్రబలం

డి. ధృవాల వద్ద గల అభికేంద్రబలం

**15. ఉత్తర ఆస్ట్రేలియా ప్రాంతంలో గల అడవులు** ( )

ఎ. ఉష్ణమండల సతత హరితారణ్యాలు

బి. ఉష్ణమండల ఆకురాల్చే అడవులు

సి. సమశీతోష్ణ ఆకురాల్చే అడవులు

డి. సమశీతోష్ణ సతత హరిత అడవులు

**16. భారతదేశం సరళీకృత ఆర్థిక విధానాన్ని అవలంభించేలా చేసింది.** ( )

ఎ. ప్రపంచ బ్యాంకు బి. సార్క్

సి. ప్రపంచ వాణిజ్య సంస్థ డి. బ్రిక్స్

**17. చైనాలో వచ్చిన సన్-యట్-సేన్ గణతంత్ర విప్లవం ద్వారా ప్రేరణపొందిన ప్రజలు** ( )

ఎ. వియత్నామీలు బి. జపనీయులు

సి. కొరియన్లు డి. ఫ్రెంచివారు

**18. కింది వాటిలో సమశీతోష్ణ మండలలో వున్న నగరం** ( )

ఎ. గాంధీనగర్ బి. భోపాల్

సి. అలహాబాద్ డి. నాగపూర్

**19. ఒక ప్రాంతం జనాభా మార్పును సూచించేది.** ( )

ఎ. జననాల సంఖ్య + ప్రాంతంలోకి వలస వచ్చినవాళ్ళ సంఖ్య – మరణాల సంఖ్య + ప్రాంతం నుండి బయటకు వలస వెళ్ళిన వాళ్ళ సంఖ్య

బి. జననాల సంఖ్య + ప్రాంతంలోకి వలస వచ్చినవాళ్ళ సంఖ్య + మరణాల సంఖ్య + ప్రాంతం నుండి బయటకు వలస వెళ్ళిన వాళ్ళ సంఖ్య

సి. జననాల సంఖ్య – ప్రాంతంలోకి వలస వచ్చినవాళ్ళ సంఖ్య – మరణాల సంఖ్య + ప్రాంతం నుండి బయటకు వలస వెళ్ళిన వాళ్ళ సంఖ్య

డి. జననాల సంఖ్య + ప్రాంతంలోకి వలస వచ్చినవాళ్ళ సంఖ్య + మరణాల సంఖ్య – ప్రాంతం నుండి బయటకు వలస వెళ్ళిన వాళ్ళ సంఖ్య

SCERT TELANGANA

**20. కింది వాటిని జతపరచండి.** ( )

| | | | |
|---|---|---|---|
| i. | ఖాసీ కొండలు | A) | కొంకణ తీరం |
| ii. | మైకాల్ శ్రేణి | B) | దక్కన పీఠభూమి |
| iii. | పశ్చిమ కనుమలు | C) | పూర్వాచల్ |
| iv. | కర్ణటక | D) | కెనరా తీరం |
| | | E) | పళని |

A) i-B, ii-C, iii-E iv-A
B) i-E; ii-C, iii-B, iv-D
C) i-C; ii-B, iii-E iv-D
D) i-D ii-C, iii-B, iv-A

**21. ఒక అసహజమైన / కల్పితమైన పరిస్థితులలో వాస్తవమైన / ఖచ్చితమైన పాత్రను చేయడాన్ని ఈ విధంగా అంటారు.** ( )

ఎ. సిమ్యులేషన్ బి. పాత్రపోషణ
సి. నాటకీకరణ డి. కథాపద్ధతి

**22. కాకతీయ రాజుల / రాణుల వంశక్రమాన్ని వివరించడానికి అనుగుణమైన చార్టు** ( )

ఎ. కాలరీతి చార్టు బి. వృక్షచార్టు
సి. ప్రవాహ చర్టు డి. వంశావళి చార్టు

**23. నల్లబల్లను ఉపయోగించడంలో తీసుకోవలసిన జాగ్రత్తలలో లేనిది** ( )

ఎ. నల్లబల్లపై రాస్తూ పాఠాన్ని కొనసాగించరాదు
బి. విద్యార్థులు నల్లబల్లకు 6–20 అడుగుల దూరం మధ్యలో ఉండాలి.
సి. విద్యార్థులకు నల్లబల్లపై రాయడానికి/బొమ్మలు గీయడానికి ఉపాధ్యాయుడు దగ్గరుండి అవకాశం కల్పించాలి.
డి. నల్లబల్లపై రాసేటప్పుడు కుడివైపు నుండి ఎడమవైపుకు రాయాలి.

**24. పాఠ్యపథక రచన ఆవశ్యకతలో లేనిది** ( )

ఎ. అధికారులకు ప్రదర్శించడానికి
బి. ఉపాధ్యాయుడు ఆత్మ విశ్వాసంతో బోధించగలుగుతాడు.
సి. మూల్యాంకనం చేయడానికి వీలు కలుగుతుంది
డి. సమయం ఆదా అవుతుంది.

SCERT TELANGANA

25. కాంటూర్ లైన్స్‌ను విద్యార్థులకు సులభంగా అర్థం చేయించదానికి ఉపయోగ పడే పద్ధతి. (      )

ఎ. క్షేత్ర పర్యటన    బి. నాటకీకరణ

సి. ప్రాజెక్టు పద్ధతి    డి. ఉపన్యాస పద్ధతి

26. గత అయిదు దశాబ్దాల్లో భారతదేశంలోని అక్షరాస్యత రేటు చూయించదానికి ఏ గ్రాఫ్ అనువైనది. (      )

ఎ. రేఖా గ్రాఫ్    బి. వలయ గ్రాఫ్

సి. స్థూపరేఖ గ్రాఫ్    డి. సచిత్ర గ్రాఫ్

27. వివిధ రకాల పటాలు, చార్టుల తయారీకి సంబందించిన శాస్త్రం. (      )

ఎ. కార్టోగ్రఫీ    బి. ఫోటోగ్రఫీ

సి. ట్రోపోగ్రఫీ    డి. బారోగ్రఫీ

28. 'భూమి ఆవరణాలు' అనే పాఠాన్ని బోధించదానికి తోడ్పడే ఉత్తమమైన బోదనోపకరణం. (      )

ఎ. నమూనా    బి. డెమోరమా

సి. భౌతికపటం    డి. రంగులపటం

29. ప్రాథమిక స్థాయిలో దిక్కులను బోధించుటకు అనువైన కృత్యము. (      )

ఎ. ఉపన్యాసం ద్వారా బోధించడం    బి. పరిసరాల ద్వారా బోధించడం

సి. మూలాధారాల ద్వారా బోధించడం    డి. ప్రశ్నోత్తర పద్ధతి ద్వారా బోధించడం

30. అభ్యసనలో విద్యార్థులు వెనకబడదానికి కారణం కానిది. (      )

ఎ. అభ్యసన పట్ల ఆసక్తి లేకపోవడం

బి. సరైన ప్రేరణ లేకపోవడం

సి. సరైన బోధనోపకారణాలు ఉపయోగించి బోధన చేయకపోవడం

డి. సంప్రదాయ పద్ధతులలోనే బోధించకపోవడం

31. ప్రశ్నల నిధిని తయారు చేయాలని సూచించిన కమీషన్ (      )

ఎ. కొఠారి కమీషన్    బి. యశ్‌పాల్‌కమిటి

సి. రాంరెడ్డి కమిషన్    డి. మొదలియార్ కమీషన్

32. జూన్‌లో కురిసిన వర్షపాతానికి సంబంధించిన వివరాలను విద్యార్థి ఒక దిన పత్రిక నుండి సేకరించి వాటిని సుదీర్ఘంగా పరిశీలించి యదార్థాలను చెప్పగలగడం అనేది ఏ రకమైన దృక్పథం (      )

ఎ. ఆగమనాత్మక దృక్పథం    బి. నిగమనాత్మక దృక్పథం

సి. సంశ్లేషణాత్మక దృక్పథం    డి. విశ్లేషణాత్మక దృక్పథం

SCERT TELANGANA

**33. లోక్ అదాలత్‌లు - న్యాయ పరిష్కారాలు అనే అంశంపై అవగాహనకోసం ఏ యుక్తి ఉపయోగించడం ఉత్తమమైంది.** ( )

ఎ. వర్క్‌షాప్ బి. సందర్శన

సి. స్వయం అధ్యయనం డి. సెమినార్

**34. కోబిన్ ప్రకారం అభ్యసనం ఏ ఇంద్రియం ద్వారా ఎక్కువగా జరుగును.** ( )

ఎ. కన్ను బి. చెవి

సి. చర్మం డి. ముక్కు

**35. బాలికలు ఉన్నత విద్య వరకు ఉచితంగా పొందే చట్టం తేవడానికి కృషి చేసినది** ( )

ఎ. టి.ఎస్.సదాలక్ష్మి బి. రమాబాయి సరస్వతి

సి. ఈశ్వరీబాయి డి. సరోజనిదేవి నాయుడు

**36. లైంగిక వేధింపుల బాధితులకు సహాయం చేయుటకు ఏర్పాటు చేసిన హెల్ప్‌లైన్ నెంబర్** ( )

ఎ. 1098 బి. 101

సి. 104 డి. 108

**37. ఇండియన్ యూనియన్‌లో హైదరాబాద్ కలిసిన తర్వాత కూడా కొనసాగినది** ( )

ఎ. ఉప్పు సత్యాగ్రహం బి. రజాకార్లు

సి. సంస్థానాలు డి. తెలంగాణ సాయుధ పోరాటం

**38. విషయాన్ని అవగాహన చేసుకొనిన విద్యార్థులు ఆ విషయానికి సంబంధించి చేయలేనిది** ( )

ఎ. వివరిస్తారు బి. జ్ఞప్తికి తెచ్చుకుంటారు

సి. వర్గీకరిస్తారు డి. ఉదాహరణలిస్తారు.

**39. 86వ రాజ్యాంగ సవరణ** ( )

ఎ. పట్టణ ప్రాంతాలలో స్థానిక సంస్థల ఏర్పాటు

బి. విద్యను ప్రాథమిక హక్కుగా (ప్రకటించడం) చేయడం

సి. పీఠికకు లౌకికవాదం అనే పదాన్ని చేర్చుట

డి. గ్రామీణ ప్రాంతాలలో స్థానిక సంస్థల ఏర్పాటు

**40. ప్రస్తుత భారత ప్రధాన ఎన్నికల అధికారి** ( )

ఎ. ఓం ప్రకాశ్ రావత్ బి. సునీల్ అరోరా

సి. ఎస్.హెచ్. రావత్ డి. కె.కె. వేణుగోపాల్

SCERT TELANGANA

# ప్రారంభ పరీక్ష

**1. కింది వాటిలో సరికానిది** ( )

ఎ. హరప్పా ప్రజలు ఆభరణాలు తయారు చేయుటకు గవ్వలను (ఆలుచిప్పలను) ఉపయోగించారు.

బి. హరప్ప ప్రజలు అతిపెద్ద పట్టణాలను నిర్మించారు.

సి. హరప్ప నగరాలలో ఓడ రేవులు లేవు

డి. హరప్పా ప్రజలు వెండి, కంచులను ఉపయోగించారు.

**2. చరక సంహత, శుశ్రుత సంహిత దీనికి నాంది పలికాయి.** ( )

ఎ. యునాని    బి. సంగం సాహిత్యం

సి. అయుర్వేద    డి. సంస్కృత సాహిత్యం

**3. కట్టెలతో పొడిచి విత్తనాలను విత్తే విధానం ఇక్కడ ఉంది.** ( )

ఎ. డోకొరు    బి. పెనుగోలు

సి. పెనుమకూరు    డి. ఎలికట్ట

**4. "గణ" ను పరిపాలించేది.** ( )

ఎ. ఒకే ఒక వ్యక్తి    బి. ఇద్దరు వ్యక్తులు

సి. ఒక బృందం    డి. గృహపతి

**5. పరివ్రాజకారులు ఎవరు?** ( )

ఎ. సత్యాన్ని అన్వేషించేవాడు    బి. హరప్పా కాలంలోని పట్టణాలు

సి. వైదిక వాఙ్మయం    డి. నాయనార్లు మరియు అళ్వార్లు

**6. కాంటూరు రేఖలు దూర దూరంగా ఉండటం దీనిని సూచిస్తుంది.** ( )

ఎ. భూమి వాలు ఎత్తుగా ఉండటం    బి. భూమి వాలు తక్కువగా ఉండటం

సి. పర్వత ప్రాంతం    డి. భూమి వాలు ఎక్కువగా ఉండటం

**7. భూమి ఉపరితలంపై మంచినీటి విస్తరణ.** ( )

ఎ. చెరువులు 80, చిత్తడి నేల 10, నదులు 10

బి. చెరువులు 11, చిత్తడినేల 87, నదులు 2

సి. నదులు 3, చెరువులు 87, చిత్తడినేల 10

డి. చెరువులు 87, చిత్తడినేల 11, నదులు 2

SCERT TELANGANA

**8. ఫ్యాక్టరీ విధానం ప్రకారం సరికానిది.** ( )

ఎ. యంత్రాలు వాడడం

బి. నైపుణ్యం లేని కార్మికులు

సి. శ్రామికులు జాతర కోసంపనిచేయడం

డి. పనివారు నడిపే కార్మాగారాలు నెలకొల్పడం

**9. నెమ్మదిగా ప్రవహించే సముద్రపు నీటిని ఈ విధంగా పిలుస్తారు** ( )

ఎ. స్ట్రీమ్ బి. అల

సి. తరంగం డి. డ్రిఫ్ట్ః

**10. గణపతిదేవుడు వేయించిన అభయశాసనం దీనికి సంబంధించినది.** ( )

ఎ. ఖండాంతర వాణిజ్యం చేసే వర్తకుల రక్షణకు

బి. నాయంకరులను ప్రోత్సహించుటకు

సి. దేవాలయాల నిర్మాణాన్ని ప్రోత్సహించుటకు

డి. చెరువుల నిర్మాణాన్ని ప్రొత్సహించుటకు.

11. **ఈ ప్రాంతంలో సూర్యుడు ముందుగా ఉదయిస్తాడు.** ( )

ఎ. ఐజ్వాల్ బి. షిల్లాంగ్

సి. డిస్పూర్ డి. కోల్‌కతా

12. **మార్చి 21న పగలు, రాత్రులు సమానంగా ఉండే ప్రాంతం.** ( )

ఎ. ఇండియా బి. బంగ్లాదేశ్

సి. చైనా డి. ఇండోనేషయా

13. **"స్లెడ్జ్" ను ఎక్కడ ఉపయోగిస్తారు.** ( )

ఎ. ఆస్ట్రేలియా బి. అలస్కా

సి. పాకిస్తాన్ డి. ఇరాన్

**14. సమగ్ర వాటర్‌షెడ్ యాజమాన్య పథకం ప్రధాన ఉద్దేశ్యం** ( )

ఎ. ప్రకృతి వనరులను సరిగ్గా ఉపయోగించుకునేల చేయడం.

బి. భూగర్భ జల వాడకాన్ని ఆపివేయడం.

సి. కరువు సమయంలో పొలాలకు నీటిని అందించడం.

డి. కరువు సమయంలో ప్రజలకు త్రాగు నీటిని అందించడం.

SCERT TELANGANA

15. నృత్య రత్నావళిలో జాయపసేనాని వర్ణించిన నాట్యం ( )

ఎ. కురవంజి బి. గుస్సాడి

సి. భరతనాట్యం డి. పేరిణి నృత్యం

16. 'భూమిక' హెల్ప్‌లైన్ క్రింద బాధితులకు సంబంధించినది ( )

ఎ. ప్రకృతి వైపరీత్యాలు బి. అగ్ని ప్రమాదాలు

సి. గృహహింస డి. రోడ్డు ప్రమాదాలు

17. ప్రాథమిక హక్కులు ఉల్లంఘింపబడినప్పుడు తనకు తానుగా "సుమోటో" విచారణ చేపట్టి, ఆదేశాలు జారీచేయునది ( )

ఎ. లోక్ సభ బి. రాజ్యసభ

సి. కేంద్రమంత్రుల వర్గం డి. సుప్రీంకోర్ట్

18. స్వామి వివేకానంద క్రింద దానివల్ల ఎంతగానో ప్రభావితమయ్యాడు ( )

ఎ. సామ్యవాదం బి. పెట్టుబడిదారీ విధానం

సి. సామ్రాజ్యవాదం డి. మర్క్సిజం

19. భారతదేశంలో అత్యంత ఎతైన జలపాతం గల నది ( )

ఎ. సింధు బి. శరావతి

సి. నర్మద డి. గంగ

20. భారతదేశంలో ఆగ్నేయ వ్యాపార పవనాలు, నైరుతి ఋతుపవనాలుగా మారుటకు గల కారణం ( )

ఎ. స్థానిక పవనాలు బి. ప్రపంచ పవనాలు

సి. కొరియాలిస్ ప్రభావం డి. ద్రవీభవనం

21. ప్రస్తుత ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ( )

ఎ. క్రిస్టిన్ లగార్డె బి. అంటానియో గుటెరెస్

సి. మహ్మద్ అహ్మద్ నెజాద్ డి. రాబర్టో అజ్వెడో

22. 1967 ఎన్నికలలో కాంగ్రెస్ ఏకపార్టీ అధిపత్యం అంతం కావడానికి దారితీసినది ( )

ఎ. ఎన్నికల సంస్కరణలు బి. హిందీ వ్యతిరేక ఉద్యమం

సి. బహుళపార్టీ విధానం అభివృద్ధి చెందడం డి. భాషా ప్రాతిపదికన రాష్ట్రాల ఏర్పాటు

SCERT TELANGANA

**23.** రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత జరిగినది ( )

ఎ. మిత్ర రాజ్యాలు జర్మనీ పై కఠినంగా వ్యవహరించలేదు.

బి. మిత్ర రాజ్యాలు జర్మనీ పై జరిమానాలు విధించాయి.

సి. కేంద్ర రాజ్యాలు జర్మనీకి ఆర్థిక సహాయం చేసాయి.

డి. మిత్రరాజ్యాలు జర్మనీ కేంద్ర రాజ్యాలకు నిధులు ఇవ్వాలని బలవంతం చేశాయి.

**24.** లోతైన 'వి' ఆకారపు లోయలను ఏర్పరచునది. ( )

ఎ. గోదావరి బి. కృష్ణ

సి. మహానది డి. సింధు

**25.** క్రింది వానిలో నాటో సభ్యదేశం ( )

ఎ. టర్కీ బి. పోలాండ్

సి. హంగరీ డి. చెకొస్లోవేకియా

**26.** సాంఘిక శాస్త్ర అధ్యయనం పాఠశాల స్థాయిలో ఒక నిర్భంధ పాఠ్యవిషయంగా బోధించాలని సూచించిన కమీషన్ ( )

ఎ. యూనివర్సిటి గ్రాంట్స్ కమీషన్ బి. సెకండరీ విద్యా కమీషన్

సి. హంటర్ కమీషన్ డి. భారతీయ విద్యా కమీషన్

**27.** ప్రపంచంలో భౌతిక, సాంస్కృతిక అంశాలు ఏ విధంగా విస్తరించి ఉన్నాయో తెలిపే శాస్త్రం.

ఎ. భూగోళశాస్త్రం బి. చరిత్ర

సి. పౌరశాస్త్రం డి. ఆర్థికశాస్త్రం

**28.** గోల్కొండ కోట చరిత్రకు మూలాధారం ఏ రకానికి చెందినది. ( )

ఎ. శాసన సంబంధమైనది బి. వాఙ్మయ సంబంధమైనది

సి. సాంప్రదాయ సంబందమైనది డి. పురావస్తు సంబందమైనది

**29.** పటాలు గీసేటప్పుడు 1000-2000 మీ ఎత్తు ఉన్న ప్రదేశాలను ఏ రంగుతో సూచించాలి ( )

ఎ. లేత ఎరుపు బి. పసుపు రంగు

సి. లేత ఆకుపచ్చ డి. ముదురు ఆకుపచ్చ

**30.** హక్కులు బాధ్యతలు ఏ రకమైన సంబందాన్ని కలిగి ఉంటాయి? ( )

ఎ. నిరపేక్ష బి. అనులోమ

సి. విలోమ డి. సాపేక్ష

SCERT TELANGANA

**31. బ్లూమ్స్ విద్యాలక్ష్యాలలోని భావావేశ రంగంలో చివరిది** ( )

ఎ. గ్రహించడం బి. శీలస్థాపన

సి. విలువకట్టడం డి. ప్రతిస్పందించడం

**32. ప్రశ్నల యొక్క ఉద్దేశ్యం కానిది** ( )

ఎ. విద్యార్థుల పూర్వజ్ఞానాన్ని పరిశీలించడానికి

బి. విద్యార్థులను తార్కికంగా ఆలోచింపజేయడానికి

సి. విద్యార్థులను నియంత్రించడానికి

డి. విద్యార్థులు పాఠాన్ని అనుసరిస్తున్నారో లేదో తెలుసుకోవడానికి

**33. 1 సెం.మీ =500 మీ.లు. స్కేలు ఉన్న ఒక గ్రామ పటంలో 2వ సెం.మీ. వద్ద గ్రామ పంచాయితీ, 6వ సేం. మీ. దగ్గర పాఠశాల ఉన్నాయి. అయితే గ్రామంలోని పంచాయితీ పాఠశాల మధ్య దూరం ఎంత?** ( )

ఎ. $2^1/2$ కి.మీ. బి. $1^1/2$ కి.మీ.

సి. 3 కి.మీ. డి. 2 కి.మీ.

**34. రాజ్‌ఘాట్ ఏ పరకమైన ఆధారం** ( )

ఎ. తృతీయ బి. ద్వితీయ

సి. ప్రాథమిక డి. చతుర్థ

**35. సాంఘిక శాస్త్ర బోధన ముఖ్య లక్ష్యం** ( )

ఎ. సామాజిక విషయాలపై అవగాహన కల్పించడం.

బి. ఉత్తమ పౌరులను తయారుచేయడం.

సి. క్రమశిక్షణను పెంపొందించడం.

డి. విషయ నిపుణులను తయారు చేయడం.

**36. శాసన నిర్మాణ ప్రక్రియపై అవగాహన కల్పించడానికి** ( )

ఎ. నమూనా ఎన్నికల నిర్వహణ

బి. నమూనా పార్లమెంట్ నిర్వహణ

సి. సాంఘికశాస్త్ర క్లబ్బు

డి. క్షేత్ర పర్యటనలు

**37. నిర్మాణాత్మక మూల్యాంకనంలో విద్యార్థుల రాత అంశాలకు కేటాయించవలసిన గరిష్ట మార్కులు** ( )

ఎ. 5 బి. 20

సి. 10 డి. 4

SCERT TELANGANA

**38.** **పాఠశాల విద్యలో విద్యార్థులను నిష్క్రియాత్మకంగా చేసే బోధనా పద్ధతి** ( )

ఎ. మూలాధార పద్ధతి బి. ప్రాజెక్ట్ పద్ధతి

సి. చర్చ పద్ధతి డి. ఉపన్యాస పద్ధతి

**39.** **ప్రస్తుత మూల్యాంకన విధానంలో అత్యధిక భారత్వం కలిగిన విద్యా ప్రమాణం** ( )

ఎ. సమకాలీన సామాజిక అంశాలు బి. పఠనైపుణ్యాలు

సి. విషయావగాహన డి. సమాచార నైపుణ్యాలు

**40.** **పాఠశాలలో విద్యార్థుల అభ్యసనకు దారితీసే అన్ని అంశాలకు మూలం** ( )

ఎ. పాఠ్యప్రణాళిక బి. విద్యా ప్రణాళిక

సి. ప్రగతి నివేదికలు డి. సహపాఠ్యాంశాలు

SCERT TELANGANA